ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ శుక్రవారం, 24 మే 2024 సంపుటి: 17 సంచిక: 73 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:41 PM. దిన ఆనందాది యోగము : రాక్షస యోగము, ఫలితము: కార్య నాశనం మిత్ర కలహం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

సెన్సెక్స్ 74,253 పాయింట్లు..

నిఫ్టీ 22,950 పాయింట్లు
దేశీయ స్టాక్‌మార్కెట్లు కొత్త రికార్డులు
గరిష్టస్థాయికి చేరుకున్న సూచీలు



ముంబై,మే23: దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం కొత్త రికార్డులను నెలకొల్పాయి. ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సూచీలు ఆ తర్వాత దూసుకుపోయాయి. ఈ క్రమంలో సెన్సెక్స్, నిఫ్టీ జీవనకాల గరిష్ఠాలను తాకాయి. అదే సమయంలో సెన్సెక్స్ తొలిసారిగా మిగతా 2లో..

బుద్ధుని సందేశం ఎప్పటికీ అవసరం

బుద్ధపూర్ణిమ సందర్భంగా సిఎం రేవంత్ సందేశం

హైదరాబాద్,మే23: తెలంగాణలో బౌద్ధ బిక్షులకు తగిన గౌరవం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాజ్యం, అధికారం ఉండి వాటిని కాదని 29 ఏళ్ల వయసులో శాంతి కోసం బుద్ధుడు ఆలోచించారన్నారు. రెండున్నర వేల సంవత్సరాలుగా బౌద్ధ సిద్ధాంతం నిలబడి ఉందని ఉద్ఘాటించారు. సికింద్రాబాద్‌లోని మహా మిగతా 2లో..

దళితులు, గిరిజనలు రిజర్వేషన్లు యథాతథం

నా ప్రాణం ఉన్నంత వరకు వాటిని ఎవరూ లాగేసుకోలేరు

భారత్‌ను విభజించి రెండు ముస్లిం దేశాలుచేసిన కాంగ్రెస్

ముస్లిం ఓటు బ్యాంక్‌కోసం ఇండియా కూటమి తహతహ

హర్యానా ప్రచరాంలో ప్రధాని మోడీ ఉద్వేగ ప్రసంగం

చండీఘడ్,మే23: భారత్‌ను విభజించి రెండు ముస్లిం దేశాలు చేసిన కాంగ్రెస్ పార్టీ అంటూ ప్రధాని మోడీ ఘాటు విమర్శలు చేశారు. ముస్లిం ఓటు బ్యాంక్ కోసం ఇండియా కూటమి తహతహ లాడుతోందన్నారు. అయితే దళితులు, గిరిజనలు రిజర్వేషన్లు యథాతథంగా ఉంటాయని, తన ప్రాణం ఉన్నంత వరకు వాటిని ఎవరూ లాగేసుకోలేరని అన్నారు. హర్యానా ప్రచరాంలో ప్రధాని మోడీ ఉద్వేగ ప్రసంగం చేశారు. తాను జీవించి ఉన్నంత వరకు దళితులు, గిరిజనుల రిజర్వేషన్లను ఎవరూ లాక్కోలేరని ప్రధాని మోడీ అన్నారు. రాజ్యాంగం కల్పించిన వారి హక్కులపై దుష్ప్రచారం చేయడం దారుణమని అన్నారు. హర్యానాలో మిగతా 12లో..

జూన్ 5 తరువాత భారాసా దుకాణం బంద్

కార్యకర్తలే పార్టీ నేతలపై తిరగబడతారు

రాష్ట్ర సంపదను దోచుకుని చిప్పచేతికి ఇచ్చారు

కవితపై 8వేల పేజీల చార్జిషీట్‌కు సమాధానం చెప్పండి

కేటీఆర్ నోరుఅదుపులో పెటుకోకుంటే ఖబర్దార్

మంత్రి కోమటిరెడ్డి ఘాటు విమర్శలు

హైదరాబాద్,మే23: ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే జూన్ 5 తర్వాత భారాస దుకాణం మూతపడుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల అనంతరం భారాస నేతలను ఆ పార్టీ కార్యకర్తలే వెంటపడి కొడతారన్నారు. గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర సంపదనంతా దోచుకున్నది చాలక కేసీఆర్ కుటుంబం దిల్లీకి వెళ్లింది. అవినీతి చేయకుండానే భారాస ఎమ్మెల్సీ కవితపై 8 వేల పేజీల ఛార్జిషీట్ దాఖలు చేశారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్పుల ఖజానా మాత్రమే ఇచ్చారని మండిపడ్డారు. ఇకపోతే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నోరు అదుపులో పెట్టుకోవాలంటూ కేటీఆర్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మరోసారి తమ ముఖ్యమంత్రి రేవంత్‌ని తిడితే పరిస్థితి తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. కేటీఆర్ బచ్చా అని.. తండ్రి పేరు చెప్పుకుని మంత్రి అయ్యారని ఎద్దేవా చేశారు. కానీ, రేవంత్ రెడ్డి ఇండిపెండెంట్‌గా గెలిచి లీడర్ అయ్యారని పేర్కొన్నారు. రేవంత్ వయసులో పోలిస్తే కేటీఆర్ చిన్న పిల్లాడు అని మిగతా 2లో..

మహిళా పారిశుద్ధ్య కార్మికురాలిపై అత్యాచారం

వీడియో తీసి పైశాచికానందం
సోషల్ మీడియాలో ప్రత్యక్షం
కామాంధుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
కీచక కిషన్ సస్పెన్షన్
విధుల్లో నుంచి తొలగించిన జిహెచ్ఎంసి
నివేదిక అందించాలని ఆదేశించిన మేయర్

హైదరాబాద్,మే23: కామంతో కళ్ళు మూసుకుపోయిన ఓ అధికారి బరితెగించాడు.. ఒళ్ళు మరిచి లైంగిక దాడికి పాల్పడ్డాడు. పైగా వీడియో రికార్డు చేసి, వేధింపులకు పాల్పడ్డాడు. ఈ అమానుష ఘటన బల్దియా పరిధిలోని గాజులరామారంలో వెలుగు చూసింది. సర్కిల్‌లో మున్సిపల్ శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కిషన్.. తన కింద పని చేసే ఓ మిగతా 12లో..

ఉత్తమ్‌పై ఆరోపణలు సత్యదూరం

వైట్‌పేపర్‌లాంటి వ్యక్తిపై ఇంక్ చల్లడం సరికాదు
బీజేఎల్పీ నేత మహేశ్వర రెడ్డిపై జగ్గారెడ్డి విమర్శలు

హైదరాబాద్,మే23: తెలంగాణ మంత్రులు అంతా కలసి కట్టుగా ఉన్నారని, నేతల్లో ఎలాంటి విభేదాలు లేవని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. మిగతా 12లో..

ఛత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్‌లో భారీ ఎన్‌కౌంటర్

ఏడుకు చేరిన మృతుల సంఖ్య
భారీగా ఆయుధాలు స్వాధీనం

హైదరాబాద్,మే23: ఛత్తీస్‌గఢ్ అడవులు మరోసారి కాల్పులతో దద్దరిల్లాయి. మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లా, నారాయణపూర్ జిల్లా సరిహద్ద ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు నక్సలైట్లు మరణించారు. భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఇంద్రావతి ఏరియా కమిటీ, నారాయణపూర్, మిగతా 12లో..

బీఆర్ఎస్ నేత శ్రీధర్‌రెడ్డి దారుణహత్య

కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే
శ్రీధర్ రెడ్డి ముమ్మాటికీ రాజకీయ హత్యే
మండిపడ్డ మాజీ ఐపిఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

వనపర్తి,మే23: వనపర్తి జిల్లాలో బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌రెడ్డి (45) దారుణహత్యకు గురయ్యారు. కొల్లాపూర్ నియోజకవర్గం చిన్నంబావి మండలం లక్ష్మీ పల్లిలో గత అర్ధరాత్రి మిగతా 2లో..

బాండ్‌పేపర్లు రాసిచ్చి ఇంత దగానా??

వడ్లకు బోనస్ అడిగితే మొరుగుతున్నారంటారా!

కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే హరీష్ రావు

జగిత్యాల జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల పరిశీలన

రైతులు హైదరాబాద్‌కు వచ్చి ధర్నాచేస్తారని హెచ్చరిక

వడ్లకు మద్దతు ధరలపై అబద్ధాలు

ఇచ్చిన హామీలు అమల్లో వెనుకంజ

కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ విమర్శలు

జగిత్యాల/భూపాలపల్లి,మే23: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నారని సిద్దిపేట భారాస ఎమ్మెల్యే మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ధాన్యం విక్రయం కోసం నెలరోజులుగా పడిగాపులు కాస్తున్నారని తెలిపారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో పర్యటించిన ఆయన.. పూడురులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. గత ప్రభుత్వం 67 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసింది. ప్రస్తుతం 37 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొన్నారు. రైతులంతా హైదరాబాద్‌కు వచ్చి ఉద్యమం చేస్తామంటున్నారని పేర్కొన్నారు. వడ్లకు బోనస్ ఏమైందని అడిగితే.. వ్యవసాయ మంత్రి కొందరు మొరుగుతున్నారంటూ రైతులను కుక్కలతో పోలుస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు బాండ్ పేపర్‌పై రాసిచ్చి.. వడ్లకు బోనస్ ఇస్తామని ఇవాళ సన్నాలకు మిగతా 2లో..

రాష్ట్ర వ్యాప్తంగా సజావుగా ధాన్యం కొనుగోళ్లు

చిన్నిచిన్న పొరపాట్లను పెద్దవిగా చూడరాదు

39.51లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

పౌరసరఫరాల కమిషనర్ డీఎస్ చౌహాన్

హైదరాబాద్,మే23: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరుగుతున్నాయని పౌరసరఫరాల కమిషనర్ డీఎస్ చౌహాన్ పేర్కొన్నారు. అయితే పెద్ద సంఖ్యలో కొనుగోళ్లు జరిగినప్పుడు చిన్న చిన్న లోపాలు మిగతా 2లో..

ఎన్నికలపై ఉన్న ధ్యాస. ధాన్యం కొనుగోళ్లపై ఏదీ?

ధాన్యం సేకరణ నత్తనడకన సాగడం దారుణం

బీబీనగర్‌లో ఐకెపి కేంద్రాలు పరిశీలించిన కిషన్‌రెడ్డి

భువనగిరి,మే23: సీఎం రేవంత్‌రెడ్డికి రైతులకంటే ఎన్నికలే ముఖ్యంగా మారాయని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. ఐకేపీ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు లేవని, 45 రోజులుగా ధాన్యం వస్తున్నా.. కొనుగోలు పక్రియ వేగంగా జరగడం లేదని ఆరోపించారు. భువనగిరి నియోజకవర్గం బీబీనగర్ మండలంలోని రాఘవపూర్, రుద్రవెల్లి గ్రామాల్లోని ఐకేపీ కొనుగోలు కేంద్రాలను కేంద్రమంత్రి గురువారం సందర్శించారు. కొనుగోళ్ల తీరుతోపాటు పీఏసీఎస్ కేంద్రంలో ధాన్యం కుప్పలను పరిశీలించారు. కొనుగోలు ఆలస్యం కావడానికి గల కారణాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ పక్రియ నత్తనడకన సాగుతుండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. గతంలో ఈ విషయంలో భారాస మోసం చేసింది. అదే దారిలో హస్తం పార్టీ నడుస్తోంది. రైతుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తోంది. గతంలో కేసీఆర్ 'వరి వేస్తే ఉరి' అన్నారు. దొడ్డు వడ్లు సాగు చేస్తే బోనస్ ఇవ్వబోమని ఇప్పుడు రేవంత్‌రెడ్డి చెబుతున్నారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం? అన్నదాతలకు రుణమాఫీ లేదు.. బోనస్ లేదు. కాంగ్రెస్ సర్కారు తీరుతో బ్యాంకర్లు రైతులకు రుణాలు ఇవ్వడం లేదు. దేవుడి మీద ఒట్టు పెడితే వ్యవసాయదారులకు న్యాయం జరగదు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రతి గింజ కొనడానికి సిద్ధంగా ఉంది' అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. రైతుల్లో వ్యతిరేకతను మూటగట్టుకునేందుకు భారాసకు పదేళ్లు పడితే... కాంగ్రెస్‌కు 5 నెలలే పట్టింది. దొడ్డు వడ్ల మిగతా 2లో..

డ్రగ్స్ టెస్ట్‌లో అడ్డంగా దొరికిన నటి హేమ

బ్లడ్‌శాంపిల్స్‌లో డ్రగ్స్ నమూనాల గుర్తింపు

నమూనాలా ఆధారంగా చర్యతీసుకునే ఛాన్స్

బెంగళూరు,మే23: బెంగుళూరు శివార్లలో జరిగిన రేవ్ పార్టీలో రోజు రోజుకీ కొన్ని సంచలన విషయాలు బయటపడుతున్నాయి. రేవ్ పార్టీలో పాల్గొన్న నటి హేమ బ్లడ్‌ఓ డ్రగ్స్ నమూనాలు ఉన్నట్లు గుర్తించారు. రేవ్ పార్టీలో పాల్గొన్నా వారందరి రక్త నమూనాలు సేకరించిన మిగతా 2లో..

సంపాదకీయం

రాజ్యాంగ వ్యవస్థల విధ్వంసంపై చర్చించాలి !

దేశంలో రాజ్యాంగ వ్యవస్థల విధ్వంసం అన్న అంశం ఇప్పుడు చర్చగా మారింది. పార్లమెంటు ఎన్నికల్లో ఇప్పుడు ఇవే ప్రధానంగా చర్చకు వచ్చాయి. ఎన్నికలు ముగింపు దశకు చేరుకుంటున్న వేళ పార్టీలకు అతీతంగా అంతా వీటిపై చర్చించాలి. ఎక్కల లోపాలు జరిగాయో గుర్తించాలి. అంతే తప్ప ఎవరికి వారు తాము సచ్చీలురమని చెప్పుకోవడానికి లేదు. అయితే దీనికి అంతా ప్రధాని మోడీ కారణమంటూ..ఆయన వైపే వేలెత్తి చూపుతున్నారు. ఎందుకంటే కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ నేతగా ఆయన ప్రధాని హోదాలో ఉన్నారు కనుక విమర్శలు చేయడంలో తప్పులేదు. నిజానికి రాజ్యాంగ వ్యవస్థలను విధ్వంసం చేయడంలో అందరూ ఆరితేరారు. కాంగ్రెస్ ఈ విషయంలో ముందుంటుంది. వారే రాజ్యాంగాన్ని తుంగలో తొక్కడం నేర్పారు. కమ్యూనిస్టులు తమ ఏలుబడిలో ఉన్న రాష్ట్రాల్లో అమలు చేశారు. ఇప్పుడు వీలుకాదు కనుక ఎదుటివారిపై ఏడుస్తున్నారు. ఇక రాజ్యాంగ వ్యవస్థలను తుంగలో తొక్కడంలో అందరూ అందరే. అందులో అందరూ ఆరితేరారు. కేంద్రంలో మోడీ ఎంతగా ముందున్నారో.. రాష్ట్రాల్లో వివిధ పార్టీల సిఎంలు కూడా అదే పనిలో ఉన్నారు. ఎవరూ ఎవరికీ తీసిపోవడం లేదు. ఈ విషయంలో నిజంగానే చర్చ జరగాలి. అధికారం అనుభవించడానికే అన్న తీరుగా పాలకులు పాలన సాగిస్తున్నారు. ఓట్లు వేయాలి కనక ప్రజలకు తాయిలాలతో సరిపుచ్చుతున్నారు. ఇప్పుడు తాజాగా మోడీపై రాజ్యాంగం రద్దు, మార్చడం వంటి విమర్శలు రావడానికి కారణం లేకపోలేదు. నిజానికి రాజ్యాంగాన్ని అవసరమైన మేరకు మార్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది. అయితే గత పదేళ్లుగా అధికారంలో ఉన్నది మోడీ కనుక ఆయన చర్యలను ఆక్షేపిస్తూ ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ చేస్తున్నారు. ఎన్నికల్లో ఇదే ప్రధాన అంశంగా చేసుకుని కాంగ్రెస్ తదితర పార్టీలు ప్రచారం చేపట్టాయి. నిజానికి అధికారంలో ఉన్నవారు తము చేస్తున్న పనులను సమర్థించుకోవడం అలవాటు చేసుకున్నారు. ఇకపోతే బిజెపిని విమర్శించే క్రమంలో ప్రతిదానీకి స్వాతంత్ర్య ఉద్యమం గురించి మాట్లాడడం విపక్షాలకు అలవాటు అయ్యింది. తామంతా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నామని చెప్పడం కాంగ్రెస్ అలవాటు చేసుకుంది. ఇప్పటికీ ఆనాటి ఉద్యమకారులు లేరు. అయినంత మాత్రాన మిగతావారిని మీరు ఉద్యమంలో పాల్గొన్నారా అన్న హేళన చేయడం కాంగ్రెస్, కమ్యూనిస్టులకు బాగా అలవాటు అయ్యింది. కేంద్రం తీసుకుంటున్న ప్రతి చర్యను భారత స్వాతంత్ర్య పోరాట యోధులను అవమానించి నట్టేనని చేస్తున్న విమర్శలకు అర్థం లేదు. నిజానికి ఒకరంటే ఒకరికి పడదు. అధికారంలో ఉన్నవారు తమకు అనుకూలంగా ఉండేలా ప్రారంభో త్సవాలు, శంకుస్థాపనలు చేస్తుంటారు. ఇందుకు కాంగ్రెస్, లెఫ్ట్ పాలిత రాష్ట్రాల సిఎంలు కావచ్చు.. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడున్న ప్రధానులు కూడా మినహాయింపు కాదు. అనేక విషయాల్లో రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నారు. ఇప్పుడు విమర్శలు చేస్తున్న వారు తాము అధికారంలో ఉన్నప్పుడు కూడా ఇలాగే వ్యవహరించారు. ఆనాడు వారు సచ్చీలురుగా ఉండివుంటే ఇలా జరిగేది కాదు. సంప్రదాయాలు కొనసాగేవి. ఇదిలావుంటే మోడీ అధికారం లోకి వచ్చిన తరవాత ఈ పదేదేళ్లలో ఇచ్చిన హామీలను అమలు చేసే సంకల్పం లోపించింది. అవినీతి మరక అంటకుండా మోడీ దేశాన్ని పాలించారన్న ప్రకటనలు తప్ప ప్రలకు పెద్దగా ఉపయోగ పడిందేమీ లేదు. అయితే కాంగ్రెస్ తరహా రాజకీయాలకు పెద్ద ఎత్తున తెరతీసారు. తన వ్యక్తిగత ప్రతిష్టను పెంచుకునేలా చేసుకుంటున్నారు. ప్రతిదీ భూతద్దంలో చూపి బ్రహ్మాండంగా చేశామని అంటున్నారు. అలా అయితే కర్నాటకలో ప్రజలు తిరస్కరించేవారుకాదు. ఎన్ని విధాలుగా చెప్పుకున్నా పాలనలో మాత్రం అంతగా దూసుకుని పోవడం లేదు. నోట్లరద్దు, జిఎస్టీతో ప్రజలకున్న ఆశలు అడియాశలయ్యాయి. ప్రధానంగా ధరల పెరగుదల విషయంలో పట్టింపు లేకుండా పోయాయి. ఆహార ధాన్యాలు ఉత్పత్తి అవుతున్నా వాటికి ధరలు దక్కడం లేదు. గోదాముల్లో ధాన్యం మగ్గుతున్నా బయటకు రావడం లేదు. అలాగే దిగుమతులు కూడా తగ్గడం లేదు. కాంగ్రెస్ తరహా రాజకీయాలు చేస్తున్నారే తప్ప ఆదర్శ రాజకీయాలకు పెట్టింది పేరయిన బిజెపి ఇప్పుడా ముసుగు నుంచి బయటపడింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్ఠ మసకబారినా, ప్రధానంగా బిజెపికి రాజకీయాలకు చెరగని మచ్చని తెచ్చి పెట్టాయి. పాలన ఎలా ఉన్నా అవినీతి రహితంగా సాగుతుందన్న పేరు ప్రచారం చేసుకోవడం మినహా ఇతర విషయాలను పెద్దగా పట్టించుకోవడం లేదు. అవినీతి లేకున్నా అక్రమ రాజకీయాలు సాగుతూనే ఉన్నాయి. అమిత్‌షా, మోడీ ద్వయం రాష్ట్రాల్లో చిచ్చు పెట్టి సఫలం అయ్యారు. కాంగ్రెస్ విముక్త భారత్ లక్ష్యంగా చేస్తున్న రాజకీయాలు ఒక్కోసారి వెగటుగా ఉంటున్నాయి. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఇవే విషయాలు ప్రధానంగా చర్చకు దారితీసాయి. పరస్పర విమర్శలు తప్ప చేసిన పనుల గురించి చెప్పుకునే ధైర్యం బిజెపి, కాంగ్రెస్ నేతలకు లేకుండా పోయింది. మిగతా పార్టీలకు, భారతీయ జనతా పార్టీకి చెందిన మోదీ, అమిత్ షాలకు కూడా తేడా లేదని ప్రజలు గుర్తించారు. ఈ క్రమంలోనే తప్పటడుగులు వేస్తున్నారు. దేశమంతటా అన్ని రాష్ట్రాలలో భారతీయ జనతాపార్టీ పతాకం రెపరెపలాడాలన్నది ఈ ఇరువురి నాయకుల కోరిక! ఈ కారణంగానే ఇప్పుడు దక్షిణాదిపై దృష్టిపెట్టారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు నీతి వాక్యాలు వల్లె వేస్తోంది గానీ దేశ రాజకీయాలు ఇవ్వాళ ఇంతలా భ్రష్టుపట్టిపోవడానికి ఆ పార్టీనే ప్రధాన కారణం. గతంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం కూడా అనేక అడ్డదారులు తొక్కింది. రాష్ట్రాలలో అధికారం నిలబెట్టుకోవడం కోసం లేదా అధికారంలో ఉన్న ఇతర పార్టీల ప్రభుత్వాలను కూల్చడం కోసం కాంగ్రెస్ పార్టీ చేయని అరాచకం లేదు. ఇవన్నీ కూడా రాజ్యాంగానికి వ్యతిరేకంగా చేసినవే. ఇప్పుడు కాంగ్రెస్ అడుగుజాడలలో అదే నరేంద్ర మోదీ, అవే ఏజెన్సీలను కాంగ్రెస్ నాయకుల మీదకు ప్రయోగి స్తున్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడంలో గానీ, ప్రభుత్వ ఏజెన్సీలను దుర్వినియోగం చేయడంలో గానీ కాంగ్రెస్ ఎప్పుడూ ముందుండేది. ఇప్పుడు అదే పంథాను బిజెపి అనుసరిస్తోంది. మొత్తంగా బిజెపి కాంగ్రెస్‌కన్నా భిన్నంగా ఉండలేకపోతోంది. దీనిని రాజ్యాంగ వ్యవస్థ దుర్వినయోగం అనవచ్చు..రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం అనవచ్చు..మొత్తంగా ప్రజల సంక్షేమానికి చేస్తున్న చర్యలయితే కాదు.

డ్రగ్స్ టెస్ట్‌లో అడ్డంగా దొరికిన నటి హేమ

మొదటిపేజీ తరువాయి..

బెంగుళూరు పోలీసులు పరీక్షకి పంపించిన విషయం తెలిసిందే. ఇప్పుడు అందులో టాలీవుడ్ నటి హేమ రక్త నమూనాల్లో డ్రగ్స్ ఉన్నట్లు నార్కొటిక్ టీమ్ పేర్కొంది. ఇప్పుడు ఈ విషయంతో రేవ్‌పార్టీతో తనకు ఎలాంటి సంబంధం లేదని హేమ చెప్పిన మాటలు అన్ని అబద్దాలే అని తేలిపోయింది. ఈ రేవ్ పార్టీ తరువాత హేమ తాను అక్కడ లేనట్టుగా చిత్రీకరించడానికి బిర్యానీ ఎలా చేస్తారు లాంటి మామూలు వీడియోలు విడుదల చేసి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి చాలా ప్రయత్నాలు చేసింది. కానీ ఇప్పుడు ఆమె రక్త నమూనాలో మాదకద్రవ్యాలు తీసుకున్నట్టుగా రూఢీ కావటంతో ఇక ఆమె ఎన్ని చెప్పినా, ఆమె ఆ పార్టీలో వుంది, మాదకద్రవ్యాలు సేవించింది అనే విషయం స్పష్టం అయింది. 'సన్ సెట్ టు సన్ రైజ్ విక్టరీ' పేరుతో బెంగళూరు ఎలక్ట్రానిక్ సిటీ జీఆర్ ఫామ్ హౌస్‌లో గత ఆదివారం రేవ్‌పార్టీ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ రేవ్‌పార్టీలో పాల్గొన్న 103 మంది రక్త నమూనాలను ఇటీవల బెంగళూరు నార్కొటిక్ టీమ్ సేకరించింది. 103 మందిలో మొత్తం 86 మంది డ్రగ్స్ తీసుకున్నట్లు తేలింది. 59 మంది పురుషుల, 27 మంది మహిళల రక్త నమూనాలు పాజిటివ్ అని తేలింది. నటి హేమ కూడా డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ అయింది. రక్త నమూనాలు పాజిటివ్‌గా తేలిన వారందరికీ సీసీబీ సమన్లు జారీ చేయనుంది. అదే రేవ్‌పార్టీ జరిగిన ఫామ్‌హౌస్‌లోనే నటి హేమ ఉందని, ఆమె వీడియో అక్కడే రికార్డ్ చేసిందని బెంగళూరు పోలీసులు ఓ ప్రకటన విడుదల చేశారు. తాను రేవ్‌పార్టీలో పాల్గొనలేదని, ఆ సమయంలో హైదరాబాద్‌లోనే ఉన్నానని హేమ అప్పట్లో ఓ వీడియో విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే రేవ్‌పార్టీకి తాను వెళ్లలేదంటూ రిలీజ్ చేసిన వీడియోలో ఆమె ఏ డ్రస్‌తో ఉన్నారో, బెంగళూరు పోలీసులు విడుదల చేసి ఫొటోలోనూ అదే డ్రస్‌లో ఉన్నారు. దాంతో హేమ చెప్పేది అబద్ధం అని అప్పుడే స్పష్టం అయింది. అయినా కూడా హేమ తాను హైదరాబాద్‌లోనే ఉన్నానంటూ మరో వీడియో వదిలారు. చివరకు బ్లడ్ శాంపిల్స్ పాజిటివ్‌గా రావడంతో ఆమె బండారం బయటపడింది.డ్రగ్స్ టెస్ట్‌లో హేమకి పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు తెలిపారు. హేమతో పాటు డ్రగ్స్ టెస్ట్‌లో మొత్తం 86 మందికి పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు ప్రకటించారు. హేమను బాధితురాలుగా పరిగణించే అవకాశముంది.

బీఆర్ఎస్ నేత శ్రీధర్‌రెడ్డి దారుణహత్య

మొదటిపేజీ తరువాయి..

ఈ ఘటన చోటుచేసుకుంది. రాత్రిపూట ఆరుబయట నిద్రిస్తున్న ఆయనను గుర్తుతెలియని వ్యక్తులు గొడ్డలితో తల నరికి చంపేశారు.బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీధర్ రెడ్డి (45) కుటుంబాన్ని కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పరామర్శించారు. తన అనుచరుడు బొడ్డు శ్రీధర్ రెడ్డి భౌతికకాయాన్ని చూసి హర్షవర్ధన్ రెడ్డి కంటతడి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయ కక్షతోనే శ్రీధర్‌రెడ్డిని హత్య చేశారని ఆయన ఆరోపించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయన్నారు. ఇటీవల బీఆర్ఎస్ మద్దతుదారులపై వరుసగా దాడులు జరుగుతున్నాయని హర్షవర్ధన్‌రెడ్డి చెప్పారు. దీనిపై డీజీపీకి ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. కాగా కొల్లాపూర్ నియోజకవర్గం చిన్నంబావి మండలం లక్ష్మీపల్లిలో గత అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. రాత్రిపూట ఆరుబయట నిద్రిస్తున్న ఆయనను గుర్తుతెలియని వ్యక్తులు గొడ్డలితో తలనరికి చంపేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం ఉదయం కొల్లాపూర్‌కు బయలుదేరారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీధర్ రెడ్డి హత్యకు గురైన నేపథ్యంలో వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం లక్ష్మీపల్లి గ్రామంలో శ్రీధర్ రెడ్డి కుటుంబ సభ్యులను కేటీఆర్ పరామర్శించనున్నారు. కేటీఆర్ వెంట శ్రీనివాస్ గౌడ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, గువ్వల బాలరాజు, మన్నె క్రిశాంక్, పలువురు నేతలు ఉన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు అండతో కాంగ్రెస్ నాయకులు రెచ్చిపోతున్నారని.. బీఆర్ఎస్ నేత, నాగర్‌కర్నూలు ఎంపి అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మెచ్చరించారు. దాడులకు బెదిరేది లేదని.. మాఫియాలను రాజ్యాంగబద్ధంగా కుప్పకూల్చే దాకా నిద్రపోనివ్వం ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. వనపర్తి జిల్లాకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌రెడ్డి గురువారం హత్యకు గురయ్యారు. హత్యాకాండపై ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మండిపడ్డారు. సీఎం, మంత్రి అండతో బీఆర్ఎస్ నాయకులపై పట్టపగలే దాడులు జరుగుతున్నాయని.. ప్రాణాలకు పెను ప్రమాదం పొంచి ఉందని డీజీపీకి ఫిర్యాదు చేసిన పది రోజుల్లోనే శ్రీధర్ రెడ్డి హత్యకు గురయ్యారని ఆయన అన్నారు. ఇది ముమ్మాటికి రాజకీయ హత్యేనని.. తెలంగాణలో ప్రతిపక్షమే ఉండకూడదని పక్కా ప్లాన్ ప్రకారమే కాంగ్రెస్ ప్రభుత్వం హత్యల సంస్కృతికి తెరలేపిందని మండిపడ్డారు. ఇది ప్రజా పాలన కాదని.. ప్రతీకార పాలన అంటూ మండిపడ్డారు. మంత్రి అండదండలతో యథేచ్ఛగా జరుగుతున్న దాడుల్లో అధికార పార్టీ నిందితులను వెంటనే అరెస్ట్ చేసి వారిని పీడీ యాక్ట్ లాంటి చట్టాలను ప్రయోగించి జైల్లో పెట్టకపోవడంతోనే ఇలాంటి వరుస హత్యలు జరుగుతున్నాయని ఆరోపించారు. నిందితులతో కుమ్మక్కైతున్న కొందరు స్థానిక పోలీసు అధికారులను, ఎంతటి వారైనా సరే, వారిపై డిపా÷-టం÷-మెంటల్ ఎంక్వైరీ చేసి తప్పకుండా శిక్షించడంతో పాటు బదిలీ చేయాలన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావును మంత్రి వర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని.. కొల్లాపూర్, నాగర్ కర్నూల్ , అచ్చంపేట నియోజవర్గాల్లోని సమస్యాత్మక గ్రామాల్లో వెంటనే కేంద్ర బలగాలు, స్పెషల్ పోలీసు బలగాలతో పికెట్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రాణాలకు ముప్పున్న బీఆర్ఎస్, ఇతర ప్రతిపక్ష పార్టీల ప్రజాప్రతినిధులకు వెంటనే రక్షణ కల్పించాలన్నారు. రాష్ట్రంలో అదుగంటిన శాంతిభద్రతలకు నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి, హోంమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

బాండ్‌పేపర్లు రాసిచ్చి ఇంత దగానా??

మొదటిపేజీ తరువాయి..

మాత్రమే ఇస్తామని ఇవాళ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని అన్నారు. ఆరోజు మీరు రాసిచ్చిన బాండ్ పేపర్‌పై సంతకాలు పెట్టారు కదా? మీరు సంతకాలు పెట్టి.. నమ్మబలికి బాండ్ పేపర్లు ఇచ్చి.. చేతుల్లో పట్టుకొని ఇవాళ వడ్లకు బోనస్ ఏమందంటే చేతులెత్తేస్తున్నారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇవాళ జగిత్యాల జిల్లాలో రైతులతో, వ్యవసాయశాఖ అధికారులతో మాట్లాడితే జిల్లా పరిధిలో 2.97లక్షల ఎకరాల్లో యాసంగిలో వడ్ల పండితే.. 2.80లక్షల ఎకరాల్లో దొడ్డు వడ్లే ఉన్నయ్. మిగితా 17వేల ఎకరాల్లో సన్నాలు సాగు చేశారు. అవి కూడా ఇంటిమందం సన్నాలు తిండిగింజల కోసం సాగు చేశారు. దానికి మీరు బోనస్ ఇచ్చేది ఏందీ? లక్ష్మారెడ్డి అనే రైతుతో మాట్లాడితే మా జగిత్యాలలో జైశ్రీరామ్ అనే సన్నవడ్లకు బయట రూ.2800-రూ.3వేలు కొనుగోలు చేస్తున్నరు. గవర్నమెంట్ ఇచ్చేది ఏందీ? ప్రైవేటులోనే కొనుగోలు చేస్తున్నారు. అందువల్ల రూ.500 కోసం ప్రభుత్వానికి అమ్మనే అమ్మరు. ఇదంతా మోసం ఉన్నది అని రైతు లక్ష్మారెడ్డి చెబుతూ వాపోతున్నరు. వాస్తవానికి దొడ్డు రకమైతే 25-30 క్వింటాళ్లు పండుతయ్. సన్న రకాలైతే 10-15 క్వింటాళ్లు పండుతయ్. దాదాపు పది క్వింటాళ్ల వరకు దిగుబడి తక్కువ. రోగాలు, పెట్టుబడి, నెలరోజుల కాలం ఎక్కువ. మన ప్రాంతంలో రైతులు పండించేది రూపాయికి 90 పైసలు దొడ్డు రకమే ఎక్కువ. మరి సన్నాలకు బోనస్ ఇస్తామంటే.. రైతులను మోసం చేయడం, దగా చేయడం.. రైతులను గుండెలపై తన్నడం తప్ప ఇంకోటి లేదు' అన్నారు. ఈ రైతులే చెబుతున్నరు ఈ కాంగ్రెస్ గవర్నమెంట్ మమ్మల్ని మోసం చేస్తున్నది. అంటే ఇవాళ రైతులను అవమానపరుస్తున్నారని అంటూ నిలదీశారు. రైతులందరూ ముక్తకంఠంతో చెబుతున్నరు. మేమందరం హైదరాబాద్‌కు వస్తాం. పోరాటానికి సిద్ధంగా ఉన్నాం. రూ.500 బోనస్ ఇవ్వాల్సిందేనని చెబుతున్నరు. దీనిపై స్పందించాలని అన్నారు. మొన్న లోక్‌సభ ఎన్నికల సమయంలో డబ్బాలో ఓటుపడేదాక ఏమీ మాట్లాడలేదు. ఇప్పుడు సన్నాలకే బోనస్ ఇస్తామని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. రైతులను మోసం చేస్తున్నరు. మంత్రులు మేల్కొనాలి. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇదిలావుంటే వనపర్తిలో భారాస నేత శ్రీధర్ హత్య ఘటనను హరీశ్‌రావు ఈ సందర్భంగా ఖండించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 5 నెలల్లోనే దాడులు పెరిగాయని ఆరోపించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోనే ఇద్దరు భారాస నేతలు హత్యకు గురయ్యారని మండిపడ్డారు. ప్రశ్నించే గొంతుకలను కాంగ్రెస్ ప్రభుత్వం భయపెట్టలేదని స్పష్టం చేశారు. భారాస శ్రేణులు ధైర్యం కోల్పోవద్దని, పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. సన్న బియ్యానికే మద్దతు ధర ఇస్తారట.. మన తెలంగాణాలో దొడ్డు బియ్యం ఎక్కువగా పండిస్తామని... పండించిన రైతుల పరిస్థితి ఎంటని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ప్రశ్నించారు. వడ్లకు బోనస్ అని చెప్పి బోగస్ చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ సీనియర్ నేత మాజీ మంత్రి హరీష్ రావుకాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. గురువారం భూపాలపల్లిలో పర్యటించిన ఆయన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి నుంచి గ్రాడ్యుయేట్ ఎన్నిక జరిగినప్పుడల్లా మనమే గెలిచామని, బిట్స్ పిలానిలో గోల్డ్ మెడలిస్ట్ ఆయన రాకేష్ రెడ్డిని గెలిపించుకోవాలని పిలుపిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్నీ తుస్సుమన్నాయని, కాంగ్రెస్ ప్రచారంలో 6 గ్యారంటీల్లో ఐదు అమలు చేసినట్లు ఆ పార్టీ నేతలు చెబుతున్నారని, జాబ్ క్యాలెండర్ పత్తా లేకుండా పోయిందని హరీష్ రావు విమర్శించారు. ఉపాధ్యాయుల మీద లాఠీ ఛార్జ్ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని ఇంతవరకు ఇవ్వలేదని ఆరోపించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగుల జీతాలు పెంచిందని, మహిళా గ్రాడ్యుయేట్‌లు కూడా బీఆర్ఎస్‌కు సపోర్ట్ చేస్తున్నారన్నారు. మహిళా పథకం కింద వారికి నెలకు రూ. 2,500 ఇస్తాం అని చెప్పి కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. నిన్న వరంగల్ ఎంజీఎంలో కరెంట్ పోయిందన్నారు. విద్యుత్ ఉద్యోగులను కూడా ఈ ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందని హరీష్ రావు పేర్కొన్నారు.

జూన్ 5 తరువాత భారాసా దుకాణం బంద్

మొదటిపేజీ తరువాయి..

వ్యాఖ్యానించారు. సిరిసిల్లలో కేకే మహేందర్ రెడ్డి పొట్ట కొట్టి కేటీఆర్ ఎమ్మెల్యే అయ్యాడని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల రిజల్ట్ తరువాత బీఆర్ఎస్ భూస్థాపితం అవడం ఖాయం అని అన్నారు. మేడిగడ్డ మాదిరిగానే బీఆర్ఎస్ పార్టీ కూలిపోవడం ఖాయం అన్నారు. కేసీఆర్ కూతురు కవిత చేసిన పనికి రాష్ట్రం పరువు పోతోందని వ్యాఖ్యానించారు. 5వ తేదీ నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలే కేటీఆర్, హరీష్ రావునితరిమి కొడుతారని అన్నారు. నందినగర్ నుండి కారులో న్యూట్రల్‌లో వెళ్లినా అసెంబ్లీకి చేరుకోవచ్చునని.. కట్టే పట్టుకొని అసెంబ్లీకి రాలేదు కానీ, బీజేపీ కోసం కెసిఆర్ బస్సులో తిరిగారని కేసీఆర్‌పై విమర్శలు గుప్పించారు. అసలు తెలంగాణ కోసం కొట్లాడింది తామేనని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి రెండు మూడు స్థానాల్లో డిపాజిట్ వస్తుందని.. అన్ని స్థానాల్లో ఓడిపోతుందని మంత్రి కోమటిరెడ్డి జోస్యం చెప్పారు. 12 రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ లేకుండా పోతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీకి లీడర్, క్యాడర్ లేకుండా పోతారని అన్నారు. 5వ తేది తర్వాత తెలంగాణ భవన్‌కి తాళం వేసుకోవాల్సి వస్తుందన్నారు. కవితకు బెయిల్ రావట్లేదని కేటీఆర్ పూర్తిగా ఫ్రస్టేషన్‌లోకి వెళ్లారని.. అందుకే ఇష్టారీతిన తమ ప్రభుత్వంపై కారుకూతలు కూస్తున్నారంటూ కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ఇస్తున్నందుకు మా రేవంత్‌ని తిడుతున్నావా? 500 రూపాయలకు సిలిండర్, ఉచిత విద్యుత్ ఇవ్వడమే మేం చేస్తున్న పాపమా? హాస్టల్స్, పేదవారికి ఇచ్చే ఉచిత బియ్యం పూర్తిగా సన్నబియ్యం ఇద్దామనుకోవడం తప్పా? మేం ఇచ్చిన నోటిఫికేషన్ కాంగ్రెస్ క్లెయిమ్ చేసుకుంటుంది అంటున్నావ్. మరి మీరే ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. మా ముందు చూపుతోనే హైదరాబాద్ అభివృద్ధి జరిగింది. కేసీఆర్ చేసిన పనికి మూడు డ్యాములు కొట్టుకొని పోయే ప్రమాదం ఉందని నిపుణులు చెప్తున్నారు. కాళేశ్వరం పేరుతో కోట్ల రూపాయలు వృధా చేశారు. వైన్ షాపుల పేరు మీద కేసీఆర్ నాన్ రిఫండబుల్ పైసలు గుంజిండు. ఏకకాలంలో రుణమాఫీ చేయబోతున్నాం. మల్లన్నపై కేసులు ఉన్నాయని అంటున్నావ్.. మీ చెల్లిపై 8000 పేజీల ఛార్జ్ షీట్ పై ఏమంటావ్ కేటీఆర్? మహేశ్వర్ రెడ్డి ఏం పైరవీ చేసుకొని పదవి తెచ్చుకున్నారు? ఆయన పేరు పలకాలంటే సిగ్గుగా ఉంది?' అని కేటీఆర్‌పై తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. తెలంగాణ బీజేఎల్పీ నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. ఈ డిపార్ట్‌మెంట్‌కి వెళ్లినా మహేశ్వర్ రెడ్డి ఆర్టీఐ అప్లికేషన్లే ఉంటున్నాయని అన్నారు. బ్లాక్ మెయిల్ చేసి పైసలు సంపాదించాలని మహేశ్వర్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి ఆరోపించారు. ఆర్టీఐలు కోరుతున్న మహేశ్వర్ రెడ్డి.. నిర్మల్ నియోజకవర్గానికి ఏం కావాలని ఒక్కసారైనా అడిగారా? అని మంత్రి ప్రశ్నించారు. ఇకపోతే జిల్లాల్లో మున్సిపాలిటీల అనుమతులు లేకుండానే భారాస కార్యాలయాలు నిర్మించారు. ప్రభుత్వ ఆస్పత్రుల భవనాలు 14 అంతస్తులు మించరాదని నిబంధనలు చెబుతున్నాయి. ఎల్బీనగర్ ఆస్పత్రి స్థలానికి ఎన్‌వోసీ లేకుండా నిర్మాణం చేపట్టారు. అందెశ్రీ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించాలని గత ప్రభుత్వాన్ని కోరాం. ఆడిటోరియానికి కాళోజీ పేరు పెట్టాలంటే పెట్టలేదు. నల్గొండ జిల్లాకు ఎస్ఎల్‌బీసీ సొరంగం మంజూరు చేయిస్తే.. భారాస ప్రభుత్వం నిలిపివేసిందని విమర్శలు చేశారు. ఇచ్చిన హామీలను ప్రాధాన్య క్రమంలో నెరవేర్చుకుంటూ వెళ్తున్నామని, వేసవిలో వడగళ్ల వాన కారణంగా పంటనష్టం జరిగితే రైతులకు రూ.1500 కోట్ల పరిహారం చెల్లించినట్లు వెల్లడించారు.

బిజెపి ఎంపి జయంత్ సిన్హాకు నోటీసులు

ఎన్నికల ప్రచారంలో పాల్గొనకపోవడంపై ఆక్షేపణ

రాంచీ,మే23: ఎన్నికల ప్రచారంలో ఎందుకు పాల్గొనలేదంటూ పార్టీ ఇచ్చిన షోక్ నోటీసుపై బీజేపీ సీనియర్ నేత, హజారీబాగ్ ఎంపీ జయంత్ సిన్హా స్పందించారు. షోకాజ్ నోటీసు చూసి ఆశ్చర్యపోయానన్నారు. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో ఎందుకు ఓటు వేయలేదని, ఎన్నికల ప్రచారంలో ఎందుకు పాల్గొనలేదో వివరణ అడుగుతూ బీజేపీ జార్ఖండ్ ప్రధాన కార్యదర్శి ఆదిత్య సాహు షోకాజ్ నోటీసు జారీ చేశారన్నారు. వ్యక్తిగత కారణాత రీత్యా తాను విదేశాల్లో ఉండటంతో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు ఉపయోగించుకున్నట్లు ఆయన తన సమాధానంలో పేర్కొన్నారు. షోకాజ్ నోటీసుపై రెండు పేజీల వివరణతో కూడిన లేఖను జయంత్ సిన్హా అందజేశారు. షోకాజ్ నోటీసు చూడగానే తాను షాకయ్యానని.. ఆ లేఖ మీడియాలో ప్రత్యక్షమవ్వడంతో మరింత ఆశ్చర్యానికి గురయ్యానని సిన్హా తెలిపారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేయబోనని తాను ఈ ఏడాది మార్చి2న ప్రకటించిన విషయాన్ని లేఖలో పొందుపర్చారు. బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాతో మాట్లాడిన తర్వాత ఈ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. హజారీబాగ్ అభ్యర్థిగా పార్టీ మనీష్ జైస్వాల్‌ను ప్రకటించిందని, మార్చి8న ఆయనకు

బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న జిఎం దంపతులు

మందమర్రి , మే 23(ప్రజాజ్యోతి) : మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ. మనోహర్, ఏరియా సేవ అధ్యక్షురాలు ఏ. సవిత మనోహర్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ వేంకటేశ్వర స్వామి

బ్రహ్మోత్సవాలలో 5వ రోజులో భాగంగా మహా పూర్ణాహుతి, చక్రతీర్థం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా దేవస్థానంలో కొత్తగా నిర్మించినటువంటి పుష్కరిణీ (కోనేరు) ని ప్రారంభించి చక్రస్నానం కార్యక్రమాన్ని స్థానిక ప్రజలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏజీఎం ఈ%డ%ఎం నాగరాజు, డీజీఎం సివిల్ శ్రీనివాసులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు

నిర్మల్, మే 23 (ప్రజా జ్యోతి):
గురువారం రోజు నిర్మల్ పట్టణంలోని సోఫినగర్ లో గల బుద్ధ విహార్ లో నిర్మల్ బుద్ధ విహార కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి మూర్తి. మానవతావాది. నిశ్శబ్ద విప్లవ మహనీయుడు తథాగత్ గౌతమ బుద్ధుడు బుద్ధ పూర్ణిమ (2568 వ బుద్ధ జయంతి) వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా గౌతమ బుద్ధుడు విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు సమర్పించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి

కార్యక్రమాన్ని ప్రారంభించారు. పంచశీల ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రపంచ శాంతి దూత గౌతమ బుద్ధుడు మార్గంలో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలను సిద్ధాంతాలను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ బుద్ధ విహార కమిటీ. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కుంటోల్ల వెంకటస్వామి, మధుకర్ మునేశ్వర్, ఉపాధ్యక్షులు రావుల గంగన్న, సంజీవ్ జాడే, గుండె రావు సాగర్, కోశాధికారి ఎలుగు రాజన్న. కార్యదర్శులు అరుణ రాణి, స్వరూప రాణి, రేఖ, కార్యవర్గ సభ్యులు, డాక్టర్ ఉత్తం, జితేందర్, బి పరమేశ్వర్, డి. జగన్ మోహన్, మారపాక నరేష్, రోహిత్ గావండీ, ప్రకాష్ గా వండే, మధుకర్ గాయకు వాడు, దమ్మ సేవకులు, అంబేద్కర్ వాదులు , తదితరులు పాల్గొన్నారు.

గ్లోబల్ ఐకాన్ అవార్డ్ గ్రహీతను సన్మానించిన డీసీసీ అధ్యక్షుడు కుచాడీ శ్రీహరి రావు

నిర్మల్, మే 23 (ప్రజాజ్యోతి):
నిర్మల్ పట్టణం లోని కురన్నపేట్ కి చెందిన డా.ఈసవేని మనోజ్ యాదవ్

గత దశాబ్దా కాలంగా ఎన్నో సామాజిక సేవలు చేసినందుకు గాను ఇటీవల గ్లోబల్ ఐకాన్ అవార్డ్ అందుకున్న సందర్భంగా గురువారం డీసీసీ అధ్యక్షులు కుచాడి శ్రీ హరి రావు డా.మనోజ్ యాదవ్ ని ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ హరి రావు మాట్లాడుతూ యువత డా.మనోజ్ యాదవ్ ని ఆదర్శంగా తీసుకొని సమాజ సేవ అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాద సుదర్శన్, పిండి శ్రీనివాస్ యాదవ్,అశోక్ యాదవ్,సిలరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఇది లంపి స్కిన్ వ్యాధా...? ఆందోళనలో పాడి రైతులు

నేరడిగొండ మే 23 (ప్రజా జ్యోతి) మండలంలో పశువులకు అనుమానిత లంపీ స్కిన్ వైరస్ (ముద్ద చర్మవ్యాధి, ఎల్ఎస్డీ) వ్యాప్తి చెందుతోందని పాడి పశువుల రైతులు అనుమానిస్తున్నారు, ఈ దద్దుర్లు దేనికి సంకేతమో మాకు అర్థం కావడం లేదని, మండలంలోని పశువైద్యాధికారులు నిర్ధారించాలని, రైతులకు నష్టం జరగకముందే అప్రమత్తం కావాలని రైతులు వేడుకుంటున్నారు, మండలంలోని పశువులకు ఈ వైరస్ సోకు తుండడంతో రైతులు ఆందోళనకు

గురవుతున్నారు. ఈ లంపీ స్కిన్ వైరస్ ఆవు, బర్రెజాతి పశువులకు సోకిన్నట్టు రైతులు అనుమానిస్తున్నారు.గ్రామాల్లో పశువులకు లంపీ వ్యాధిని గుర్తించడంతో అప్రమత్తము కావాలని పశుసంవర్ధక శాఖ అధికారులు వ్యాధి సోకిన పశువులకు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ వైరస్ వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పై వ్యాధిపై డాక్టర్ని చారవాణిలో సంప్రదించగా ఇంచార్జ్ డాక్టర్ సుశీల్ కుమార్ మాట్లాడుతూ ఈ వ్యాధి చాలా రోజుల నుండి ఉన్నది మళ్లీ ఇది రిపీట్ అయినట్టుంది దీనికి చికిత్స ఉంది సిబ్బందితో అప్రమత్తమై చికిత్సలు జరిపిస్తామని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర జిల్లాల రద్దు ఆలోచన సమంజసం కాదు!!

కోట్ల రూపాయలు ప్రజాధనంతో జిల్లాల ఏర్పాటు జరిగింది

బిఎస్పీ నిర్మల్ జిల్లా ఇన్చార్జ్, అడ్వకేట్ జగన్ మోహన్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 23(ప్రజాజ్యోతి):
నిర్మల్ జిల్లా కేంద్రంలో అడ్వకేట్ జగన్ మోహన్,బిఎస్పీ జిల్లా ఇంచార్జీ మీడియాతో మాట్లాడుతూ... పాలనా సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన జిల్లాలను రద్దు చేసే ఆలోచన,కమిటీ వేస్తా అనడం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి విరమించుకుకోవాలని అన్నారు,నిర్మల్ జిల్లా మరియు జిల్లాలు రద్దు చేస్తే ప్రజా ఉద్యమాలు చేపడతామని అన్నారు.గత ప్రభుత్వం హయంలో పరిపాలన సౌలభ్యం కోసం నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లాలను కేసీఆర్ మీద ఉన్న కోపంతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రద్దు చేస్తానని కమిటీ వేస్తానని ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నారు. ఇది సరైన విధానం కాదని అన్నారు.
కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని వెచ్చించి జిల్లా కార్యాలయాలు ఫర్నిచర్ ఏర్పాటు చేశారని జిల్లాల రద్దు చేస్తే కోట్లాది రూపాయలు వృధా అయిపోతాయని అన్నారు, ఎంతోమంది ప్రజలకు నష్టం జరుగుతుందని ఉద్యోగులకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న రాష్ట్రాల వల్ల చిన్న జిల్లాల వల్ల సుపరిపాలన జరిగి అభివృద్ధి తొందరగా చెందుతుందని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారని అన్నారు, ప్రభుత్వాలు మారొచ్చు కానీ ప్రజలకు మేలు చేసే విధంగా ఉండాలి కానీ నష్టం చేసే విధంగా ఉండకూడదని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మార్కు ఉండకూడదు అనుకుంటే,గత ప్రభుత్వం చేసిన తప్పు విధానాలు చేయకుండా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు. ఒకవేళ జిల్లాలు రద్దు చేస్తే సహించేది లేదని ప్రజల కొరకు ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమని అన్నారు.జిల్లా ప్రదాన కార్యదర్శి డాక్టర్ రాజేశ్వర్, జిల్లా మహిమకన్వీనర్ .లక్ష్మీ

నియేజక వర్గ నాయకులు కాంతం సాగర్,జె. రాదిక తో పాటు నాయకులు పాల్గొన్నారు.

నూతన విద్యా సంవత్సరంలో ప్రవేట్ ఫీజుల దోపిడిని అరికట్టాలి

అనుమతులు, గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి చందాపూర్ దిగంబర

నిర్మల్, మే 23 (ప్రజా జ్యోతి):
నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న వేళ ప్రవేట్ కార్పొరేట్ పాఠశాల కళాశాలలో ఫీజులో దోపిడీని అరికట్టాలని అదేవిధంగా

ఫీజులో నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని నిర్మల్ పట్టణ కేంద్రంలోని ప్రజా సంఘాల ఐక్యవేదిక కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దిగంబర మాట్లాడుతూ జిల్లాలో అనుమతులు లేకుండా కొన్ని బడా ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలలు ముందస్తు అడ్మిషన్లు చేస్తూ అడ్మిషన్లు చేయడమే కాకుండా రిజిస్ట్రేషన్ ఫీజులు సైతం భారీ మొత్తంలో వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అదేవిధంగా ఫీజులు హద్దు అదుపు లేకుండా మితిమీరి పోయి ఫీజులు పెంచుతున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి జలగలాగా పట్టిపీడిస్తున్నారని ,పేద విద్యార్థుల రక్తం తాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. అదేవిధంగా ఈ సంవత్సరం పూర్తి చేసిన పదో తరగతి విద్యార్థుల దగ్గర నుండి టిసి, స్టడీ సర్టిఫికెట్, బోనఫైడ్ రూపంలో పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాంతోపాటు జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కీంలో సీట్లు పెంచాలని డిమాండ్ చేశారు .. విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల విద్యార్థులకు 25% ఉ చితంగా విద్యను అందించాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సతీష్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో మరమ్మతు పను లు 31 లో గా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో మే 23, (ప్రజా జ్యోతి)
అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ లో భాగంగా చేపడుతున్న మ రమ్మత్తు పనులను మే 31లోగా పూర్తిచేయాలని జిల్లా పాలనా ధికారి రాజర్షి షా విధంగా చర్యలు తీ సుకోవాలన్నారు.ప్రతీమండలం లోని అమ్మా ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ఎక్కడెక్కడ రిపేర్స్, మేజర్ పనులు అవస రమో ఆ వివరాలు సమర్పించ డం జరిగిందని దానికనుగుణం గా పనులు

అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్ట రేట్ సమావేశం మందిరం లో ఏ ర్పాటు చేసిన అమ్మా ఆదర్శ పాఠశాల కమిటీ రివ్యూ మీటిం గ్ సంబంధిత అధికారులతో ని ర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ కి వ చ్చిన నిధులను సద్వినియో గం చేసుకొని పాఠశాలల రూ పు రేఖలు మార్చాలని అన్నా రు. ప్రభుత్వ పాఠశాల, ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్స్ లలో టాయిలెట్స్ మరమ్మత్తులు, పెయింటిం గ్, మౌళిక వసతుల పనులన్నీ నాణ్యతగా ఉండాలని అదేవి ధంగా వర్షాలు కురిసే సమయా ల్లో లీకేజీలు ఉంటే సరి చేసుకో వాలని సూచించారు.

పాఠశా లల్లో చేపడుతున్న పనులన్నిం టిని ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తూ పనులు వేగవంతంగా పూ ర్తి అయ్యేలా చూడాలని, సం బంధిత అధికారులను ఆదేశిం చారు. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అత్యవ సరమైన పనులను గుర్తించి వా టిని చేపట్టే చేపట్టాలని, ఇంకా పనులు ప్రారంభించని చోట త్వ రగా ప్రారభించి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పనులు పరిశీ లించేందకు ఎం పిఓ, ఈఈ, ఎంఈ ఓ, ఏపిఎం లు టీమ్ గా వెళ్లాలని అన్నారు. ఈజిఎస్ లో చేపడుతున్న పను ల పై దృష్టి సారించాలని, ము ఖ్యంగా టాయిలెట్స్ మరమ్మ త్తులు, నిర్మాణ పనుల పై డిపి ఓ, సీఈఓ లు ప్రత్యేక శ్రద్ధ వ హించాలని ఆదేశించారు. ప నులలో నిర్లక్ష్యం వహించినా, గడువులోగా పనులు జరగక పోతే సంబంధిత అధికారుల పై చర్యలు తీసుకోవడం జరుగు తుందని ఆయన అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో విద్యా శాఖ అధికారి ప్రణీత, డిపిఓ, డిఎల్ పి ఓ లు, డిడిటి డబ్లు, ఎం ఈఓలు పెయింటింగ్స్ ఏజె న్సీస్, మున్సిపల్ కమిషనర్, ఎంపిడిఓలు, ఎంపీఓ, ఈఈ లు, డిఈఈ లు, ఏఈఈ లు, తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ సాగు రైతు సమస్యలు సకాలంలో పరిష్కరించాలి

సీపీఐ ఎం.ఎల్ మాస్ లైన్ (ప్ర జాపంథా) డిమాండ్

ఆదిలాబాద్ బ్యూరో మే 23, (ప్రజా జ్యోతి)
ఖరీఫ్ సాగు కు రైతు సిద్ధమవు తున్న తరుణంలో ముందుగా వారి ఎదుర్కొంటు న్న సమస్య లను సత్వరమే పరిష్కరించా లని సిపిఐ ఎం ఎల్ నాయకు లు డిమాండ్ చేశారు.ఈ సంఎఎరం ఖరీఫ్ సాగు సీజన్ లో వ ర్షాలు సకాలంలో సాధారణ వర్ష పాతం నమోదవుతుందని నిపు ణులు ప్రకటించటంతో జిల్లా రైతాంగం సాగుకు సన్నద్ధమైనా రు. ఈ సమయంలో రైతును ప్రభుత్వం అన్ని విధాలా ఆదు కొని ప్రోత్సహించటం అవసర మని ముఖ్యంగా ప్రణాళికా బద్ధంగా వడ్డీలేని రుణాలు, అవసరమైన మంచి విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఉచితంగా పేద, మధ్యతరగతి రైతులకు అందించాలని, అలా గే సబ్సిడీపై వ్యవసాయ పరిక రాలు అందించాలని, సీజన్ లో నే కనీస మద్దతు ధరలు కూడా స్వామినాథన్ సిఫారసుల ప్రకా రం ప్రకటించాలని సీపీఐ (ఎం. ఎల్.) మాస్ లైన్ (ప్రజాపంథా) ఆదిలాబాద్ జిల్లా కమిటీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నది. లేని ఎడల పెద్ద ఎ త్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.మహాసముద్రాల ఉపరితల ఉష్ణోగ్రతలు, వా తావరణ మార్పులన్నీ సాను కూలంగా ఉ ండటంతో ఈ ఏ దాది నైరుతి రుతుపవనాలతో సాధారణ వర్షపాతం నమోద వుతుందన్న వాతావరణ నిపు ణుల ప్రకటనతో అదిలాబాద్

జిల్లాతో సహా, రాష్ట్ర రైతాంగాని కి సంతోషం కలిగించే విషయం అని అన్నారు. ఈ ఖరీఫ్ లో జూన్ ఒకటి రెండు వారాలలో రుతు పవనాలు విస్తరించి వ ర్షాలు కురుస్తాయన్న ప్రకటనతో రైతాంగం ఖరీఫ్ సాగు పనుల కు సన్నద్ధం అవుతున్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అంచ నా ప్రకారం గత సంఎఎరం అన్ని పంటలు కలిపి నాలుగు లక్షల ఎకరాల్లో సాగవగా, ఈ సంఎఎరం నాలుగు లక్షల ఎకరాల కన్నా ఎక్కువ సాగవుతాయని భావి స్తూ. కానీ, విత్తనాల సమస్య తో రైతులు ఇబ్బందులు పడు తున్నారని అన్నారు. రైతులు ఇబ్బందులు పడకుండా చూడా లని విజ్ఞప్తి చేస్తూ. ప్రభుత్వ లోపాలను అవకాశంగా తీసు కొని కల్తీ విత్తనదారులు వారి ఏజంట్ల ద్వారా రైతులకు ముం దుగానే మోసపూరితంగా అంట గడుతున్నారని పేర్కొన్నారు. వీటిని అరికట్టాలని, చర్యలు తీసుకోవాలి, గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను ముంచిం దని, ప్రస్తుత ప్రభుత్వమైనా అలా జరగకుండా చూడాలని అన్నారు.

అంగరంగా వైభవంగా కాల్వ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

వేలది సంఖ్యలో పాల్గొన్న భక్తజనం

నిర్మల్, మే 23 (ప్రజా జ్యోతి):
నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండలం ,కాల్వ గ్రామంలో ని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవల్లో భాగంగా

గురువారం కళ్యాణ మహోత్సవములో నిర్మల్ డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు , పురపాలక సంఘం చైర్మన్ గంధ్రత్ ఈశ్వర్ లు పాల్గొన్నా రు. అనంతరం గర్భాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు, ఆలయ పూజారి వేదపండితులు ఆశీర్వచనాలు అందించి,తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పూజారం మహేష్ మరియు ఆలయ ధర్మకర్తలు శ్రీహరి రావు ని ,మున్సిపల్ చైర్మన్,మండల ఎంపిపి పాల్దే అనిల్ ని పలువుని సన్మానించి,స్వామి వారి చిత్ర పటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగరంగా వైభవంగా , స్వామి వారి కళ్యాణం , జరుగుతుందని,ఎంతో చరిత్రకల్గిన పురాతన ప్రసిద్ధి గాంచిన ,దేవాలయం కాల్వ నరసింహ స్వామి దేవాలయం అని అన్నారు. భక్తులు వేల సంఖ్యలో హాజరయ్యారని,తెలిపారు. జిల్లా ప్రజలు అందరూ సుఖ,సంతోషాలతో ఉండాలని,ఆ బాగంతుణ్ణి ప్రార్థించారు.

రైతుల కోసం ప్రత్యేక హెల్ప్ లైన్

జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య

ఆదిలాబాద్ బ్యూరో మే 23, (ప్రజా జ్యోతి)
జిల్లాలో రైతులు ఎదుర్కొంటు న్న సమస్యలను ఎప్పటికప్పు డు పరిష్కరించేందుకు వారి కోసం ప్రత్యేకంగా హెల్ప్ లైన్ ఏర్పాటు చేసినట్లు జిల్లా వ్యవ సాయ అధికారి పుల్లయ్య ఒక ప్రకటన తెలిపారు.ఆదిలాబాద్ జిల్లా రైతులకి జిల్లా కలెక్టర్ ఆదే శాల మేరకు జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం లో హె ల్ప్ లైన్ నెంబర్ ని ఎర్పాటు చే యడం జరిగిందని తెలిపారు. జిల్లా రై తులకి విత్తనాల కొను గోలులో ఏదైనా సమస్యలు ఎ దురైనా, విత్తనాల ఎంపిక లో సలహాలు, సూచనల కు వారి ప్రాంతంలో ఎవరైనా నకిలీ విత్త నాల విక్రయం తో సంబంధం కలిగినా ఈ హెల్ప్ లైన్ నంబర్ కి సంప్రదించాలి అని కోరారు. 8074812429,9392779149 నెంబర్ లను సంప్రదించాలని సూచించారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో అధికారుల హెచ్చరిక

నేరడిగొండ మే 23 (ప్రజా జ్యోతి): జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వచ్చేనెల వానాకాలం పంటల సాగుకు రైతులకు అవసరమయ్యే విత్తనాలను అందుబాటులో ఉంచేందుకు మార్కెట్లో వ్యాపారస్తులు కృత్రిమ కోరత సృష్టించకుండా టాస్క్ ఫోర్స్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని.

గురువారం మండల కేంద్రంలో విత్తన టాస్క్ఫోర్స్ కమిటీ సమావేశం జరిగిందని మండల వ్యవసాయ అధికారి బిర్రు భాస్కర్ పేర్కొన్నారు,ఈ సమావేశంలో మండల విత్తన విక్రయదారులు వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు అని పేర్కొన్నారు, అనంతరం మండలంలోని విత్తన ఎరువుల దుకాణలను తనిఖీ చేయడం జరిగిందని,ఈ సందర్భంగా టాస్క్ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మినా, ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరలకు అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, విత్తనాల లభ్యత ధరల బోర్డు షాపులలో విధిగా పెట్టాలని రైతులకు పూర్తి వివరాలతో కూడిన రసీదులను ఇవ్వాలని, ఈ సందర్భంగా రైతు సోదరులు రసీదు తీసుకొని పంట పూర్తి కాలం అయ్యేవరకు భద్రపరుచుకోవాలని సూచించారు, మండలంలోని రైతులకు సరిపడా విత్తనాలు అందుబాటులో ఉ న్నాయని ఏ రైతు కూడా అధైర్య పడకుండా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీధర్ స్వామి, మండల తహసిల్దార్ సంతోష్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రాములు, టాస్క్ ఫోర్స్ కు సంబంధించిన ఆయా శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షాలకు నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుం టుంది

ఎం పి అభ్యర్థి సుగుణ

ఆదిలాబాద్ బ్యూరో మే 23, (ప్రజా జ్యోతి)
ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలో బుధవారం సా యంత్రం అకాల వర్షం, ఈదు రు గాలుల వానతో దెబ్బతిని పంటలు నష్టపోయిన రైతుల ను, ఇల్లు దెబ్బతిన్న కుటుంబా లను ప్రభుత్వం ఆదుకుంటుం దని ఆదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణక్క భరోసానిచ్చా రు. బోథ్ కాంగ్రెస్ పార్టీ నియో జకవర్గ ఇన్చార్జ్ ఆడే

గజేందర్, జడ్పీ టీసీ సభ్యులు గోక గణేష్ రెడ్డి, ఎం పి పి కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్ తో కలిసి మండలం లోని ఝరి, పూణగూడ, మంద గూడ, ఉమ్రీ – టి, తదితర గ్రా మాల్లో ఆకాల వర్షంతో దెబ్బ తిన్న ఇళ్లను పరిశీలించారు. ఇళ్ళు కూలిపోయి నష్టపోయిన

రైతుల, కుటుంబలకు ప్రభు త్వం తరుపున ఇందిరమ్మ ఇళ్లు మంజూరు ఇచ్చి ఆదుకుంటా మని భరోసా కల్పించారు. అ నంతరం ఆదిలాబాద్ జిల్లా కేం ద్రానికి చేరుకుని జిల్లా కలెక్టర్ రాజర్షి షా కు వినతి పత్రం అం దించి తక్షణమే బాధితులకు నష్టపరిహారం

అందించి నిత్యా వసర సరుకులు ఇవ్వాలని కో రారు. వారితో పాటు వైస్ ఎం పిపి దివ్య మాధవ్, ఎంపీటీసీ రమేష్ రెడ్డి, కమలాకర్, వెంక న్న యాదవ్, మాజీ సింగిల్ విం డో చైర్మన్ ప్రకాష్ రావు, మాజీ సర్పంచ్లు గంగారం, రఘు, తిరు పతి, మాజీ ఎంపీపీ రాము, పి ఏసిఎస్ డైరెక్టర్ ప్రతాప్, శ్రీనివా స్, దేవ్ రావు, మోహన్ రెడ్డి, రాజు, నర్సింహులు, జ్ఞానేశ్వర్, కాంతరావు తదిత రులున్నారు.

ఈనెల 30న జిల్లా ఆసుపత్రిలో ఉచిత కంటి చికిత్సా శిబిరం....

నాగర్ కర్నూల్ జిల్లా(ప్రజా జ్యోతి ప్రతినిధి) మే 23:
జిల్లా ఆంధ్ర నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా ఆస్పత్రిలో ఈనెల 30న ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఆప్తాలమిక్ ఆఫీసర్ బి. శివారెడ్డి ఒక పర్యటన ద్వారా తెలిపారు. క్యాటరాక్ట్ కంటి పొర గల వారికి మరియు దృష్టిలోపం గల వారికి ప్రత్యేకంగా కంటి పరీక్షలు నిర్వహించి అందులో అవసరమైన వారిని,ప్రత్యేక అంబులెన్స్ ద్వారా మహబూబ్ నగర్ ఏనుగొండలోని లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రికి ఆపరేషన్ నిమిత్తం పంపనున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిబిరానికి వచ్చేవారు తప్పనిసరిగా బి.పి ,షుగర్ రక్త పరీక్ష, కరోనా పరీక్ష,ఒక రోజు ముందుగానే చేయించుకోవాలని, రోగులు తమవెంట ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీ,సెల్ నెంబర్ తెచ్చుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9440454284 నెంబర్ లో సంప్రదించాలని తెలిపారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే. తూడి మేఘా రెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే23(ప్రజా జ్యోతి):
వనపర్తి మండలం అంజనగిరి గ్రామానికి చెందిన యువకుడు మేకల జయరాములు అనారోగ్యంతో మృతి చెందారని తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే. తూడి మేఘారెడ్డి గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి,జయరాములు

మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన యువకుడి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.గ త కొంతకాలంగా మెదడులో నీరు వచ్చిందని హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో చికిత్స చేయించుకుంటూ బుధవారం రాత్రి మృతి చెందాలని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు తెలిపారు.మృతుడికి భార్య లావణ్య తో పాటు ఇద్దరు కూతుర్లు,తల్లిదండ్రులు బాలరాజ్ మంజుల తమ్ముడు రాకేష్ ను ఉన్నారని కుటుంబానికి పెద్దదిక్కుగా ఉండే యువకుడు మృతి చెందడంతో కుటుంబం ఇబ్బందుల పాలవుతుందని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. బాధితుల కుటుంబానికి తాను ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానికి ఎమ్మెల్యే వారి కుటుంబానికి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ వైద్యుడు పగిడాల శ్రీనివాస్ రెడ్డి,మండల మాజీ ఎంపీపీ శంకర్ నాయక్,వనపర్తి పట్టణ కమిషనర్ బ్రహ్మం చారి,మణిగిల్ల తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 23(ప్రజా జ్యోతి):
పెద్దమందడిమండల కేంద్రానికి చెందిన జంగం ఆంజనేయులు రోడ్డు



ప్రమాదంలో గాయపడి వనపర్తి లోని సుధా నర్సింగ్ హోమ్ లో చికిత్స పొందుతున్నాడు .గ్రామ సర్పంచ్ వెంకటస్వామి ద్వారా విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి గురువారం సుధా నర్సింగ్ హోమ్ ఆస్పత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు.ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు పగిడాల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వెంకటస్వామి,నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఈవిఎం స్ట్రాంగ్ రూమ్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

మహబూబ్ నగర్ మే 23 (ప్రజా జ్యోతి బ్యూరో) పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ అనంతరం పాలమూరు యూనివర్సిటీ లో భద్రపరచిన స్ట్రాంగ్రూమ్ ను జిల్లా

ఎస్పీ హర్షవర్ధన్ గురు వారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భద్రతా ఏర్పాట్లు ఎప్పటి కప్పుడు 24/7 మూడంచెల భద్రతా నిఘా పెట్టాలని అలాగే సీసి కెమెరా అబ్జర్వేషన్ సక్రమంగా వుండేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎ ఆర్ అడిషనల్ ఎస్పీ సురేష్ కుమార్, డిసియార్బి డీఎస్పీ రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రవి ప్రకాష్‌కు డాక్టరేట్

మహబూబ్ నగర్ మే 23 (ప్రజా జ్యోతి బ్యూరో) జిల్లా కేంద్రానికి చెందిన ఆర్ రవి ప్రకాష్ కు డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది. రవి ప్రకాష్ చేసిన సామాజిక సేవా కార్యక్రమాలకు, అదేవిదంగా పేదల కొరకు ఎన్నో సోషల్ యాక్టివిటీస్ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సేవా కార్యక్రమాలను గుర్తించిన హెచ్.ఎస్. సి యూనివర్సిటీ రవి ప్రకాష్ కు డాక్టరేట్ ప్రధానం చేశారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధికి రూ.54.69 లక్షలు

మండల విద్యాధికారి ఆర్.అశోక్ కుమార్

అలంపూర్ (ప్రజా జ్యోతి)
మే 23: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం

రూ.54.69 లక్షలు కేటాయించినట్లు మండల విద్యాధికారి ఆర్.అశోక్ కుమార్ తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనుల విషయాలపై గురువారం ప్రజా జ్యోతితో మండల విద్యాధికారి మాట్లాడారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండలంలోని 15 ప్రభుత్వ పాఠశాలలకు రూ.27.05 లక్షలు, అలంపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఏడు ప్రభుత్వ పాఠశాలలకు రూ.27.64 లక్షలను అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి కింద నిధులు కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆదేశం మేరకు పాఠశాలల ప్రారంభోత్సవం నాటికి ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా మౌలిక సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా మైనర్ మరమ్మతు పనులు, విద్యుత్ సౌకర్యం, తాగునీరు, టాయిలెట్స్ మరమ్మతు పనులు, వంటగది ఏర్పాట్లు తదితర పనులు చేపట్టినట్లు ఎంఈఓ తెలిపారు. ఇప్పటివరకు 80 శాతం పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. విద్యుత్ సౌకర్యం పనులు అన్ని పాఠశాలల్లో పూర్తికావస్తున్నాయన్నారు. సివిల్ పనులు, మైనర్ మరమ్మత్తు పనులు కొనసాగుతున్నాయి. తాగునీటి సౌకర్యం పనులు ఈనెల చివరినాటికి పూర్తి అయ్యేలా కృషి చేస్తామన్నారు. తాగునీటి కోసం సంపులు తవ్వడం, ట్యాంకులు పెట్టడం, కుళాయిలకు ట్యాపుల ఏర్పాటు తదితర పనులు జరుగుతున్నాయి. ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. వర్షం వస్తే గదులు కారకుండా ఉండేందుకు పై భాగంలో ఫ్లోరింగ్, కింది భాగంలో సీలింగ్ చేయిస్తున్నామన్నారు. ఉర్దూ మీడియం పాఠశాలలో ఫ్లోరింగ్ పనులు పూర్తిచేసి క్యూరింగ్ చేస్తున్నారు. గత ప్రభుత్వం హయాంలో ఎస్ఎంసి కమిటీలు ఉండేవి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎస్ఎంసిలను రద్దుచేసి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలుగా మార్చింది. కమిటీలను ఆయా గ్రామాల్లో ఉన్న పొదుపు సంఘాల లీడర్లు నిర్వహిస్తారు. అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులు పొదుపు సంఘాల లీడర్లు నిర్వహిస్తారు. ఎక్కడైనా పనులు చేయలేని వారు ఉంటే రెగ్యులర్ కాంట్రాక్టర్లకు, పొదుపు సంఘాల లీడర్లు చూయించిన వారితో పనులు చేస్తున్నారు. చేసిన పనులకు సంబంధిత ఏఈ ద్వారా ఎంబి రికార్డులు అయిన తర్వాత బిల్లులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అమ్మ ఆదర్శ

పాఠశాలల్లో జరిగే అభివృద్ధి పనులు పూర్తి అయితే ప్రభుత్వం ఆశించినట్లు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన మౌలిక సౌకర్యాలు లభిస్తాయని కోరుకుందాం.

టీ ఎస్ పి ఎస్ సి గ్రూప్ - 1సర్వీసెస్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిది) మే 23 :
టిఎస్ పిఎస్సి గ్రూప్-1 సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష జూన్09న,ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు.జిల్లాలో 14 సెంటర్లలో 5,231 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న టిఎస్ పిఎస్ సి గ్రూప్-1 ప్రిలిమినరి పరీక్షను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా నిర్వహిస్తున్న టీఎస్పీఎస్సీ గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్షను ఎంతో జాగ్రత్తగా, పారదర్శకంగా,ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలన్నారు. జూన్ 9వ,తేదీన ఉదయం 10.30 గంటల నుండి

మధ్యాహ్నం 1.00 గంటల వరకు నిర్వహించనున్న టీ ఎస్ పి ఎస్ సి గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్షకు జిల్లా నుండి 5231 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, వారికోసం 14 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఉదయం 9:00 గంటల నుండి అభ్యర్థులకు పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని,10:00 గంటల తర్వాత పరీక్ష కేంద్రంలో ఎట్టి పరిస్థితిలో అనుమతించడం జరగదని తెలిపారు.అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డు తో పాటు ఆధార్,ఓటర్ ఐడి, పాన్ కార్డ్ లాంటి గుర్తింపు కార్డు,బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్ను తెచ్చుకోవాలని ప్రకటనలో కోరారు.పరీక్ష పకడ్బందీగా నిర్వహణ కోసం నలుగురు రూట్ ఆఫీసర్లను, నలుగురు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలతో పాటు 51 మంది ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లు,14 మంది డిపార్ట్మెంట్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు.పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను చేపట్టడం జరుగుతుందన్నారు. మరుగు దొడ్లు, త్రాగునీరు,ఫాన్స్ లైట్స్,మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్, బ్లూటూత్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని,డిపార్ట్మెంటల్ అధికారులు పరీక్ష రోజున ఉదయం 8.00 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకుంటారని, పరీక్ష పూర్తయ్యే వరకు కేంద్రం నుండి ఎవరు కూడా బయటకు వెళ్లడానికి వీలు లేదన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి గుర్తింపు కార్డు లేకుండా ఎవరిని కూడా అనుమతించబడదని తెలియజేశారు.

యువత సన్మార్గంలో నడవాలి

తల్లిదండ్రుల పట్ల భక్తిశ్రద్ధలు కలిగి ఉండాలి

క్రికెట్ క్రీడా ప్రారంభోత్సవంలో వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘా రెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే23(ప్రజా జ్యోతి):
పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామంలో వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి,కాంగ్రెస్ పార్టీ పెద్దమందడి మండలం సమన్వయకర్త తూడి

శ్రీనివాస్ రెడ్డిల తల్లిదండ్రులు వెంకటమ్మ,సాయిరె డ్డిలా జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ క్రీడా పోటీలను ఆయన గురువారం ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో క్షణక్షణం చాలా విలువైనదని యువకులు విలువైన సమయాన్ని బంగారు భవిష్యత్తు కోసం కేటాయించాలని,ఉన్నతమైన చదువులు, క్రీడల తోపాటు తల్లిదండ్రులను దైవంగా భావించి ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చూసుకోవాలని ఆయన సూచించారు.క్రీడలలో గెలుపు ఓటములు సహజమేనని గెలిచినవారు ఓడినవారు ఎలాంటి బావోగ్వేదాలకు లోను కాకుండా క్రీడా స్ఫూర్తితో మెలగాలని ఆయన అన్నారు.ముఖ్యంగా యువకులు చెడు మార్గాలకు ఆకర్షితులవ్వకుండా ఉన్నతమైన మార్గాలను ఎంచుకొని భవిష్యత్తులో రాణించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి రఘు ప్రసాద్, ఖిల్లాగణపురం మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి,పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 23(ప్రజా జ్యోతి):
జిల్లాలో ఆయా విభాగాల కింద చేపడుతున్న భూసేకరణ పనులు పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాటు విషయంలో లైన్ డిపార్ట్మెంట్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. భూసేకరణ, ముంపు గ్రామాల పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాటు పై గురువారం ఉదయం ఐ.డి. ఓ.సి. కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ వారాంతపు సమీక్ష నిర్వహించారు.భూసేకరణ విషయాలలో అధికారులకు క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ముంపు బాధిత గ్రామాల పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాట్లు వేగవంతం చేయాలని అధికారులను సూచించారు.భూసేకరణ, వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా ఇరిగేషన్ కాలువలు,చెరువు కాలువల స్థితిగతులను ముందుగానే తెలుసుకొని అవసరమైన మరమ్మతులు చేసేవిధంగా లష్కర్లను పంపించాలని ఇరిగేషన్ అధికారిని ఆదేశించారు. చెరువు కింద ఉన్న భూములు కబ్జా కాకుండా పరిరక్షించాలని సూచించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్,భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ సి.హెచ్ వెంకటేశ్వర్లు,ఆర్డీఓ పద్మావతి,పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య,ఇరిగేషన్ శాఖకు చేసిందిన ఇంజనీర్లు, భూసేకరణ విభాగం నుండి గోకుల్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రామాలయంలో శ్రీ రమా సహిత వెంకట సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు....

నాగర్ కర్నూల్ జిల్లా(ప్రజా జ్యోతి ప్రతినిధి) మే 23:
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామ స్వామి దేవాలయంలో వైశాఖమాసం పౌర్ణమి సందర్భంగా గురువారంనాడు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు 20మంది దంపతులతో సామూహికంగా భక్తులచే శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ వ్రతాలు చేయడంతో భక్తులకు కోరిన కోరికలు మరియు వారికి దారిద్ర్యం తొలగి,అష్ట ఐశ్వర్యాలు సిరి సంపదలు సిద్ధిస్తాయని,విశేషంగా పుణ్య ఫలితం భక్తులకు అందుతుందని రామాలయం ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ వివరించారు.ఆలయంలో ప్రతి నెల పౌర్ణమి రోజు వ్రతాలు నిర్వహిస్తున్నారని,గురువారం కావడంతో ఆలయ ఆవరణలో గల దత్తాత్రేయ స్వామికి పంచామృత విశేష అభిషేకం,ప్రత్యేక గురుదత్త పూజలు నిర్వహించారు.
భగవంతుని అనుగ్రహం సూక్ష్మ మార్గంలో పొందుటకు,దోష నివారణ జరుగుటకు తమకు తోచిన విధంగా తమ శక్త్యానుసారం ,పూజలు, వ్రతాలు నిర్వహించడంతో భగవంతుని ప్రసన్నం చేసుకొని వారి ఆపదలు తొలగి,కోరికలు నెరవేర్చే విధంగా స్వామి అనుగ్రహిస్తాడనీ ఆయన తెలిపారు. ఆలయ ఆవరణలోని శివాలయంలో పరమశివుని భక్తులు దర్శించుకున్నారు. రామాలయ అన్నప్రసాద కమిటీ వారిచే సామూహికంగా అన్నప్రసాదాన్ని భక్తులకు అందజేశారు.నిత్య విష్ణుసహస్రనామ పారాయణ కమిటీ సభ్యులు,భజన మండలి సభ్యులు,సాయి భక్తులు స్వామి వారిని కీర్తిస్తూ కీర్తనలు భజనలు చేశారు.భక్తులకు వేద ఆశీర్వచనం,తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. రామాలయ అన్నప్రసాద కమిటీ వారిచే ఏర్పాటు చేసిన సామూహిక

భోజనాలలో 525 మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కందాడై శ్రీనివాసాచార్యులు, అన్న ప్రసాద కమిటీ సభ్యులు అర్థం రవీందర్,టి.మల్లేష్, తాళ్ళ యాదగిరి,మన్యపు రెడ్డి,శ్రీనివాసులు, రమాదేవి, శారద,పద్మ, నందకిషోర్,దొడ్లశ్యాం, శివ,సాయి భక్తులు,నిత్య విష్ణు సహస్ర పారాయణం కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంతర్జాతీయ కరాటే పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 23(ప్రజా జ్యోతి):
అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో బంగారు పతకం సాధించిన విద్యార్థులను గురువారం వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘా రెడ్డి అభినందించారు.ఈనెల 18, 19, 20 తేదీలలో గోవా రాష్ట్రంలో నిర్వహించిన అంతర్జాతీయ కరాటే పోటీలలో 4 దేశాలకు సంబంధించి 28 రాష్ట్రాల నుంచి 1200 మంది విద్యార్థులు ఈ

కరాటే పోటీలలో పాల్గొన్నట్లు మాస్టర్ మహేష్ తెలిపారు.1200 మందిలో అండర్ 14,అబోవ్ 14, అండర్ 21, అబోవ్ 21, విభాగాలలో విద్యార్థులు వినయ్ కుమార్, శివప్రసాద్, తరుణ్, మహేష్ లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారని మాస్టర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి విద్యార్థులను గోల్డ్ మెడల్, ప్రశంసపత్రాలతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలతో ప్రపంచ స్థాయి గుర్తింపును పొందవచ్చునని, ఈ చిన్నారులు నిరూపించారని విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై కూడా దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన అన్నారు.కార్యక్రమంలో రేవల్లి మండల నాయకుడు జయపాల్ రెడ్డి,మాస్టర్ మహేష్ విద్యార్థులు ఉన్నారు.

యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో తీవ్రమైన రక్త కొరత బ్లడ్ అడిగిన వెంటనే మేము ఉన్నామని అండగా యువశక్తి ఫౌండేషన్

మహబూబ్ నగర్ మే 23 (ప్రజా జ్యోతి బ్యూరో) మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలానికి చెందిన లంబాడీ సువాలి అనే వ్యక్తి

అనారోగ్యంతో పాలమూరు జిల్లా గవర్నమెంట్ హాస్పటల్ లో అడ్మిట్ అవ్వగా ఆమెకు వెంటనే ఏ పాజిటివ్ బ్లడ్ కావాలని డాక్టర్స్ నిర్ణయించడంతో మహబూబ్ నగర్ జిల్లాలో బ్లడ్ బ్యాంకులలో ఎక్కడ కూడా ఏ పాజిటివ్ బ్లడ్ దొరకకపోవడంతో కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధును సంప్రదించడంతో వెంటనే స్పందించి ఫౌండేషన్ మెంబెర్ సిద్దయపల్లి గ్రామనికి చెందిన పవన్ మానవత్వం తో రక్తదానం చేసాడు. కుటుంబ సభ్యులు పవన్ కు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు.
ఇప్పటివరకు యువశక్తి ఫౌండేషన్ రాష్ట్రవ్యాప్తంగా 20వేల మందికి పైగా స్వచ్ఛందంగా రక్తదానం చేసింది. ఈ కార్యక్రమం లో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, పవన్, రాములు నాయక్, ల్యాబ్ టెక్నిషియన్ ఆనంద్ పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి గంగారం మండలంలో పర్యటన

గంగారం మండలం మే 23 (ప్రజా జ్యోతి): మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని మర్రిగూడెం గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మరణించిన సువర్ణపాక సమ్మక్క కుటుంబాన్ని అసిమాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి పరామర్శించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటామని మనోధైర్యాన్ని ఇచ్చారు మడ గూడెం గ్రామానికి చెందిన యాప ప్రభాకర్ అనూష వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గంగారం మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య జిల్లా నాయకులు జగ్గారావు గంగారం మండల ప్రధాన కార్యదర్శి. జంగాలపల్లి సర్పంచ్ ఇస్లావత్ బాలకృష్ణ ఉమ్మడి కొత్తగూడెం మండలం సీనియర్ నాయకులు ఈసం సమ్మయ్య, ఉప సర్పంచ్ మాధారపు సతీష్ జనగం వెంకన్న దుర్గం నారాయణ దుర్గం కృష్ణ గంగారం మండల సోషల్ మీడియా జనగం రవి బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలి

*** మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ రఫీ**

మొగుళ్లపల్లి, ఏప్రిల్ 23ప్రజాజ్యోతి: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి శాసనమండలిలో కాంగ్రెస్ పార్టీ బలాన్ని పెంచాలని మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి రఫీ కోరారు. మొగుళ్లపల్లి మండల కేంద్రంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్నది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు అందించాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు మేడం ద్వారా ప్రజలకు కలిగే మేలును వివరిస్తూ పట్టభద్రులను ఓటు అడగాలని తీన్మార్ మల్లన్న పట్టభద్రుల ఆశీస్సులతో ఎమ్మెల్సీగా గెలవడం ఖాయమని మెజార్టీ కోసమే మండల నాయకులు కార్యకర్తలు పోటీపడి పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే జి ఎస్ ఆర్

శాయంపేట మే 23 ప్రజా జ్యోతి: మండల కేంద్రంలోని అతి పురాతనమైన ఆరు శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ మత్స్యగిరి స్వామి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ దేవాలయాన్ని సందర్శించారు. దేవాలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు. స్వామి వారి శేష వస్త్రం తో దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి జిన్నా ప్రతాప్ సేన రెడ్డి జి ఎస్ ఆర్ ను సన్మానించారు.అనంతరం నూతనంగా నిర్మించిన రథాన్ని ఆయన ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్ల చక్రపాణి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాష్,తెలంగాణ కొమురయ్య, చిందం రవి మార్కండేయ,రవి పాల్,రాజు రమేష్ ,శ్రీను, చిట్టి రెడ్డి రాజిరెడ్డి, జంగారెడ్డి జిన్నా కృపాకర్ రెడ్డి ప్రపంచ రెడ్డి కొమ్ముల భాస్కర్, వల్ప దాసు వెంకటరమణ దుబాసి కృష్ణమూర్తి నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాకేష్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

కేసముద్రం, మే 23(ప్రజా జ్యోతి): బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బూత్ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విద్యావంతుడు సమాజ సేవకుడు ఏనుగుల రాకేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ,నియోజకవర్గం ఇంచార్జ్ జాన్సన్, జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నీలం సుహాసిని- దుర్గేష్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కముటం శ్రీను, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వూకంటి యాకుబ్ రెడ్డి,జాటోత్ హరినాయక్, చిర్ర యాకాంతం గౌడ్ , మోడెం రవీందర్ గౌడ్ ,దీకొండ వెంకన్న, రామ్మూర్తి ,చంద్రయ్య ,బొబ్బిలి మహేందర్ రెడ్డి ,సుమన్, భారాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే పి.డి యాక్ట్ నమోదు

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

భూపాలపల్లి బ్యూరో మే 23 (ప్రజా జ్యోతి): సమీకృత కలెక్టర్ కార్యాలయపు సమావేశపు హాలులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఫెర్టిలైజర్ డీలర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో నకిలీ విత్తనాలు నియంత్రణ చర్యల పై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ రైతులకు డీలర్లు, ఫెర్టి లైజర్ షాపు యజమానులు నకిలి, కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, నిషేధిత పురుగు మందులు విక్రయించొద్దని తెలిపారు. నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మినట్లైతే అలాంటి వారిపై పీడి యాక్ట్ నమోదు చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ నిభంధనల ప్రకారం నడుచుకోవాలని రైతులకు నష్టం కలిగిస్తే సహించబోమని తెలిపారు. మార్కెట్ లోకి నకిలీ విత్తనాలు, పురుగుమందులు విక్రయాలు జరుగకుండా వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి రోజు జిల్లాలో ఏదో ఒక చోట ఫెర్టి లైజర్ షాపులలో వ్యవసాయ శాక అధికారులు తనిఖీలు చేపట్టి నివేదిక అందజేయాలని తెలిపారు. నకిలీ విత్తనాలను అరికట్టడం కోసం జిల్లాలో పోలీస్, వ్యవసాయశాఖల ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక టాస్క్ ఫోర్స్ టీం ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ గతంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 6 కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. మన జిల్లా మహారాష్ట్ర, ఛత్తీష్ ఘడ్ సరిహద్దు జిల్లా కావడంతో కొంత మంది దళారులు ముఠాలుగా ఏర్పడి రైతులకు తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నారని, అలాంటి వ్యక్తుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని అలాంటి వ్యక్తుల సమాచారం పోలీసులకు అందించాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, వ్యవసాయ అధికారులు, ఫెర్టి లైజర్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

రాయపర్తి మండలం మే 23 (ప్రజా జ్యోతి). వరంగల్, నల్లగొండ, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థి గా తీన్మార్ మల్లన్న ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. గురువారం తొర్రూరు పట్టణములో వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల, విద్యావంతుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తీన్మార్ మల్లన్న హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ బీజేపీ టిఆర్ఎస్ మాటలు నమ్మి పట్టబద్రులు మోసపోవద్దని అన్నారు. గతంలో ఎమ్మెల్సీగా గెలుపొందిన నాయకులు పట్టభద్రులకు విద్యా వంతులకు ఎలాంటి న్యాయం చేకూర్చలేదని పట్టభద్రుల ఆలోచించి తీన్మార్ మల్లన్న ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు గ్రామ మండల స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు వేలాదిగా తరలివచ్చారు.

పంచాయతీల పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలి

-సర్పంచుల ఫోరం

మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి

మొగుళ్లపల్లి ఏప్రిల్ 23ప్రజాజ్యోతి: తెలంగాణ వ్యాప్తంగా ఎన్నో అభివృద్ధి పనులు చేసి నేటికీ బిల్లులు అందక..నానా ఇబ్బందులు పడుతున్న సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని సర్పంచుల ఫోరం మొగుళ్ళపల్లి మండల మాజీ అధ్యక్షులు చదువు అన్నారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అభివృద్ధి అనే ఆకాంక్షతో వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు, డంపింగ్ యార్డులు, సీసీ రోడ్లు, అంతర్గత మురుగు కాలువలు, వీధిలైట్ల నిర్వహణ, పారిశుద్ధ్య నిర్వహణ, క్రీడా ప్రాంగణాలు మొదలగు అనేక కార్యక్రమాలు విడతలవారీగా చేపట్టి ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దడంలో సర్పంచులు కీలక పాత్ర పోషించారన్నారు. ఎంతో కష్టపడి గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన సర్పంచుల బిల్లుల చెల్లింపులో నూతన కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం వహిస్తూ..సర్పంచులను ఇబ్బందులకు గురిచేస్తుందని తెలిపారు. పెండింగ్ బిల్లుల విషయమై ప్రజా ప్రతినిధుల దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ దగ్గర పడుతున్న నేపథ్యంలో సర్పంచుల యొక్క పెండింగ్ బిల్లులు విడుదల చేసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమిషన్ కు ఆయన విజ్ఞప్తి చేశారు.

తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి

డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు
అంబటి మహేందర్ రెడ్డి

కేసముద్రం,మే 23(ప్రజా జ్యోతి): తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం కేసముద్రం పట్టణ కేంద్రంలోని ఎస్ వి వి జూనియర్ కాలేజ్ స్టాఫ్ మీటింగ్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు సీరియల్ నెంబర్ (2)పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ప్రశ్నించే గొంతుకకు మద్దతు తెలిపిపట్టా భద్రులు విజ్ఞతతో ఆలోచన చేసి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు పట్టా భద్రులను ఏ విధంగా మోసం చేసిందో గుర్తుంచుకొని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని కోరారు. తీన్మార్ మల్లన్న ఎలాంటి పదవులు లేనప్పుడే ప్రజా సంక్షేమం కోసం ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకగా గత ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులకు గురిచేసిన వాటిని తట్టుకొని ప్రజల పక్షాన నిలిచిన ఏకైక వ్యక్తి తీన్మార్ మల్లన్న అలాంటి వ్యక్తిని మనం శాసనమండలికి పంపాలి పేద విద్యార్థులకు కొండంత అండగా ఉండి తన సొంత డబ్బులతో ఉచిత కోచింగ్ సెంటర్స్ పెట్టి ఎంతో మంది పేద విద్యార్థులకు అండగా నిలిచిన వ్యక్తిని మనం ఎమ్మెల్సీగా గెలిపించుకుంటే పట్టా భద్రులకు ప్రజలకు ఎంతో న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ మండల అధ్యక్షులు బాణాల నాగరాజు, పి .కర్ణాకర్ రావు, రమేష్ మోహన్, చాంద్ పాషా ,రామదాస్, సుధాకర్, వెంకట్ రెడ్డి, నజీర్, ఇమామ్, రవి ,మధు, రవి, కుమారస్వామి, రవీందర్, సుమన్, రాజేష్, జీవిత,శ్రావణి,మౌనిక,లావణ్య, గౌసియా, ఆసియా, రజిత, ప్రసన్న, గౌతమి,సరిత, విజయలక్ష్మి కాంగ్రెస్ మరియు టిజెఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీగా గెలిపించుకుందాం

* గండ్ర సత్యనారాయణ రావు

శాయంపేట మే 23 ప్రజా జ్యోతి: ప్రజల తరుపున ప్రశ్నించే వ్యక్తి తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీగా గెలిపించుకుందామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ సన్నాహక సమావేశం నిర్వహించగా, ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రజల తరుపున ప్రశ్నించే వ్యక్తి తీన్మార్ అని వారిని ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భూపాలపల్లి నుండి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని ఆయన అన్నారు. తీన్మార్ మల్లన్న గెలుపు కొరకు ప్రతీ ఒక్కరూ కష్టపడాలని సూచించారు. జీవో నంబర్ 46, 317 ఇతర ఉద్యోగుల సమస్యలపై కాంగ్రెస్ కేబినెట్ సబ్ కమిటీ వేసి పరిష్కరిస్తుందని అన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్ర జా వ్యతిరేక విధానాలపై తీన్మార్ మల్లన్న పోరాటం చేసినట్లు ఈ సందర్భంగా అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేని పెస్టో లో పెట్టిన ప్రతీ హామిని నెరవేరుస్తుందని తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే మళ్ళీ అన్ని సంక్షేమ పథకాలు ప్రారంభం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ సోమేశ్వర ఆలయంలో వైశాఖ శుద్ధ పౌర్ణమి

పాలకుర్తి మే 23 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంమైన శ్రీ సోమేశ్వర లక్ష్మినర సింహస్వామి ఆలయ లో గురువారం వైశాఖ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయలో స్వామివారికి ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పూల మాలలతో అలంకరించిన రథము పై దేవుడి కొలువులో రథసేవకులు ఆలయం నుండి రథమును తీసుకొని గుడివాడ చౌరస్తా, బొడ్రాయి మిధిగా రాజీవ్ గాంధీ చౌరస్తా నుండి ఆలయ వరకు కనుల పండగ రథోత్సవాన్ని నిర్వహించరు. భక్తులు మంగళ హారతులతో మహిళలు స్వామివారికి హారతులు కొబ్బరికాయలు సమర్పించి స్వామి భక్తిని చాటుకున్నారు. ప్రధానార్చకులు ముత్తగజం నాగరాజు వేదమంత్రాలతో భక్తులకు ఆశీర్వాదం అందించారు.అదేవిధంగా హనుమాన్ మాల ధరించిన భక్తులు ఉదయం నాలుగు గంటల నుండి స్వామి వారి ఆలయానికి చేరుకొని గిరి ప్రదక్షణ నిర్వహించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది,అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో విజేతగా హర్షిణి,ఉజ్వల్ గోల్డ్, సిల్వర్

పాలకుర్తి మే 23(ప్రజా జ్యోతి) షోటోకాన్ కరాటే వేపన్ కట లో జాతీయస్థాయిలో విజేతగా నిలిచి గోల్డ్, సిల్వర్ మెడల్స్ సొంతం చేసుకున్న చిన్నారులు మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన పెద్ది లక్ష్మణ్ కుమార్తె హర్షిణి, కుమారుడు ఉజ్వల్ హైదరాబాదులో ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నారు.ఈ నెల 19న గోవాలో యూనివర్సల్ 369 షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా కరాటే చాంపియన్షిప్ టోర్నమెంట్లో జాతీయస్థాయిలో విజేతగా నిలిచారు. హర్షిణి వెపన్ కట విభాగంలో గోల్డ్, కటాస్ విభాగంలో సిల్వర్ మెడల్ అలాగే ఉజ్వల్ వెపన్ కటాస్ విభాగంలో రెండు గోల్డ్ మెడల్స్ సాధించారని, చిన్నారులను హీరో సుమన్, కరాటే మాస్టర్లు గురువారం అభినందించారు.

నకిలీ విత్తనాల బ్లాక్ దందాన్ని అరికట్టి ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి

***మాల మహానాడు**
జిల్లా అధ్యక్షులు పక్కల రాజబాబు

మహాముత్తారం,మే 23. ప్రజాజ్యోతి: తెలంగాణ రాష్ట్రంలో కొన్ని సంవత్సరాలుగా వరి మిర్చి పత్తి విత్తనాల విషయంలో సంబంధిత అధికారులు సీరియస్ గా పట్టించుకోకపోవడం వలన రైతులు చాలా వరకు నష్టపోతున్నారు.విత్తనం నాటిన నుండి పంట చేతికి వచ్చేదాకా అప్పులు చేసి ఆరుగాలం కష్టపడి పండించిన పంట దిగుబడి రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మాల మహానాడు ఆఫ్ ఇండియా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పక్కల రాజబాబు అన్నారు.ఈవిషయాలను ప్రభుత్వ ఉన్నతాధికారులు దృష్టిలో ఉంచుకొని దేశానికి అన్నం పెట్టే రైతు నష్టపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రైతు వ్యవసాయాన్ని నమ్ముకుని బ్రతుకుతున్నాడు అలాంటి రైతును కొన్ని విత్తన కంపెనీలు కొంత మంది దళారులు బ్లాక్ దందాని సృష్టిస్తూ అధిక ధరలకు అమ్ముతున్నారని ఆరోపించారు. అలాంటి దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

తీన్మార్ మల్లన్నను అధిక మెజారిటీతో గెలిపించాలి

సంగెం, మే 23,(ప్రజా జ్యోతి) ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి గత ప్రభుత్వంలో జరిగిన అరచకాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరిస్తున్న తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీగా అధిక మెజార్టీతో గెలిపించాలని కళావతి నరహరి అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్సీ ఓటర్ దగ్గరికి వెళ్లి ప్ర చారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేసే దిశగా పనిచేస్తుందని, పట్టభద్రులందరూ కాంగ్రెస్ పార్టీకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో తీన్మార్ మల్లన్న ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మెట్టుపల్లి మల్లయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అగపటి రాజు, ఎమ్మెల్సీ బూత్ ఇన్చార్జి లు రామకృష్ణ, గుండెటి రాజేష్, సీనియర్ నాయకులు పులి సాంబయ్య, మునుకుంట్ల మోహన్, శ్రీను, అనిరుద్, మల్లికార్జున్ కృష్ణ పులి రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి :అంకతి సత్యం

నిడమనూరు,మే23(ప్రజాజ్యోతి): ఖమ్మం,వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న ను భారీ మెజార్టీతో గెలిపించాలని నిడమనూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంకతి సత్యం అన్నారు .గురువారం నిడమనూరులో ఏర్పాటుచేసిన పట్టభద్రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం,వరంగల్, నల్గొండ పట్టభద్రుల

నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న భారీ మెజారిటీతో గెలిపించాలని అంకతి సత్యం పట్టభద్రులను కోరారు .అదేవిధంగా నిరుద్యోగుల సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉన్న తీన్మార్ మల్లన్న గెలిపించడం ద్వారా వారి సమస్యలకు పరిష్కారానికై మల్లన్న కృషి చేస్తారని తెలిపారు. ప్రతి గ్రామంలో పట్టభద్రుల ఓటర్లను కలిసి మల్లనను గెలిపించాల్సిందిగా కోరాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ తీన్మార్ మల్లన్న టీం ఇన్చార్జీ రవి, నందికొండ మట్టారెడ్డి, నర్సింగ్ విజయ్, ఉన్నం చిన్న వీరయ్య, కుందూరు లక్ష్మారెడ్డి, విశ్వనాథుల రమేష్ , కుంచం సతీష్, కొండా శ్రీనివాస్ రెడ్డి ,ముంగి శివ మారయ్య, మేరెడ్డి వెంకటరమణ, పగిలశివ ,పోలే రవి ,కరుణాకర్ రెడ్డి, పట్టభద్రులు, తదితరులు, పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలి

– పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భారత లవకుమార్

భూదాన్ పోచంపల్లి, మే 23 (ప్రజాజ్యోతి):
ప్రజాగొంతుక తీన్మార్ మల్లన్నను పట్టభద్రులు భారీ మెజారిటీతో గెలిపించాలి అని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భారత లవకుమార్ ఓటర్లను

అభ్యర్థించారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ మరియు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపును ఆకాంక్షించి పట్టభద్రుల ఓటర్లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భారత లవకుమార్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సీత సుధాకర్ సంచార జాతి అధ్యక్షులు చిన్న యాదగిరి యువజన కాంగ్రెస్ నాయకులు పెంట నవీన్ వేముల నరేశ్ అతిపాముల ధర్మేందర్ జినుకల జయసూర్య గోలి నందు బోగా భాను మారేపల్లి పండు బోగా గణేష్ తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుడు మృతి

రామన్నపేట, మే 23(ప్రజాజ్యోతి):
రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన గీత కార్మికుడు బోయపల్లి మల్లయ్య గౌడ్హొప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి జారి క్రిందపడి అక్కడికక్కడె మృతి చెందడం జరిగిందని గీతపనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, రామన్నపేట మండల గీత పనివారల సంఘం అధ్యక్షులు గంగాపురం వెంకటయ్య తెలియచేశారు.గీత పనివారల సంఘంహొ రామన్నపేట మండల కమిటీ తరఫున సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేసారు.ఎక్సైజ్ అధికారులు

వెంటనే స్పందించి అతని కుటుంబానికి ప్రభుత్వ పరంగా రావాల్సిన ఎక్సిగ్రేషియాను మంజూరు చేయాలని కోరారు.సంతాపం తెలియచేసిన వారిలో బాలగోని మల్లయ్యహొ వీరమళ్ళ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను భారీ మెజార్టీతో గెలిపించండి

తిరుమలగిరి మే 23 (ప్రజా జ్యోతి) :

ఉమ్మడి నల్లగొండ ఖమ్మం వరంగల్ జిల్లాల పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రశ్నించే గొంతుక ఉద్యమకారుడు తీన్మార్ మల్లన్న ను ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎన్నికల్లో యువత ఉద్యోగులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని సోషల్ మీడియా ఇన్చార్జ్ కందుకూరు లక్ష్మయ్య కోరారు

పట్టభద్రుల ఎన్నికల్లో రాకేష్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి

రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేష్వర్ రెడ్డి

భువనగిరి,మే 23(ప్రజాజ్యోతి):
నల్లగొండ,ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేష్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల లో కళాశాలలో మరియు పలు వార్డులలో పట్టభద్రులను,కలిసి ఓట్లను అభ్యర్థించడం జరిగింది.ఈ సందర్భంగా చింతల మాట్లా డుతూ విద్యా వంతుడు ప్రశ్నించే,గొంతుక ప్రభుత్వం తో మాట్లాడి, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడం తో పాటు ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్న,ప్రయివేట్,ఇంటర్,డిగ్రీ కళాశాల,స్కాలర్షిప్ ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేయడం నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం చేయడం లో రాకేష్ రెడ్డి ప్రధాన పాత్ర పోషిస్తాడని అన్నారు.ఇవన్నీ సాధ్యం కావాలంటే పట్టభద్రులు అలోచించి మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.అలాగె ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ ఇబ్రహీం మాట్లాడుతూ స్నేహ శీలి,విద్య వంతుడు,ప్రశ్నించే గొంతుక, బిట్స్ పీలాని లో గోల్డ్ మెడల్ సాధించిన వ్యక్తి రాకేష్ రెడ్డి అని కొనియాడారు అదే విధంగా,ఆపదలో విద్యా ర్థులనుసామాన్య ప్రజలను, సైతం ఆదుకున్న ఆపద్బాం ధవుడు అని అటువంటి మేధావి ని పట్ట భద్రులందరు గుర్తించి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్

ఎనబోయిన ఆంజనేయులు పట్టణ అధ్యక్షులు కిరణ్,డాక్టర్ అమరేందర్,మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య కొలుపుల అమరేందర్,రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మైనారిటీ నాయకులు ఖాజా అజీమ్ఒద్దీన్,ఎండీ బబ్లు,ఎండీ నయీమ్ ఎండీ ఇస్మాయిల్ ఎండీ,ఫయాజ్ అంజద్ తదితరులు పాల్గొన్నారు

పట్టభద్రుల ఎన్నికల్లో రాకేష్ రెడ్డిని గెలిపించండి

మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

భువనగిరి,మే 23(ప్రజాజ్యోతి):
నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని భువనగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పైళ్ల

శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల ,కళాశాలలో, పలు వార్డులలో పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యా వంతుడు ప్రశ్నించే, గొంతుక ప్రభుత్వం తో మాట్లాడి, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడం తో పాటు ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్న,ప్రయివేట్,ఇంటర్,డిగ్రీ కళాశాల,స్కాలర్షిప్ ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేయడం నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం చేయడం లో రాకేష్ రెడ్డి ప్రధాన పాత్ర పోషిస్తాడని అన్నారు.ఇవన్నీ సాధ్యం కావాలంటే పట్టభద్రులు అలోచించి మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.అలాగె ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ ఇబ్రహీం మాట్లాడుతూ స్నేహ శీలి,విద్య వంతుడు,ప్రశ్నించే గొంతుక, బిట్స్ పీలాని లో గోల్డ్ మెడల్ సాధించిన వ్యక్తి రాకేష్ రెడ్డి అని కొనియాడారు అదే విధంగా,ఆపదలో విద్యా ర్థులనుసామాన్య ప్రజలను, సైతం ఆదుకున్న ఆపద్బాం ధవుడు అని అటువంటి మేధావి ని పట్ట భద్రులందరు గుర్తించి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు పట్టణ అధ్యక్షులు కిరణ్,డాక్టర్ అమరేందర్,మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య కొలుపుల అమరేందర్,రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మైనారిటీ నాయకులు ఖాజా అజీమ్ఒద్దీన్,ఎండీ బబ్లు,ఎండీ నయీమ్ ఎండీ ఇస్మాయిల్ ఎండీ,ఫయాజ్ అంజద్ తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగస్తులకు అండగా ఉంటాం

ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించండి

ఎమ్మెల్యే బాలు నాయక్ వినతి

దేవరకొండ,మే 23 (ప్రజాజ్యోతి)
దేవరకొండ పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైడ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రిటైర్డ్ ఉద్యోగుల సమావేశంలో హాజరై ఎమ్మెల్యే బాలలు నాయక్ మాట్లాడుతూ

ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగస్తులకు మా ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు బిజెపి,బీఆర్ఎస్ పార్టీలు పట్టబద్రుల ద్రోహులని దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ అన్నారు. గత ప్రభుత్వాలు వారి కోసం చేసింది ఏమీ లేదని అన్నారు ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఉద్యోగస్తులు భారీగా హాజరయ్యారు . మీ వెంటే మేము ఉంటాం, నిరుద్యోగుల కోసం శ్రమించే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బిజెపి,నిరుద్యోగులను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీలకు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి అని కోరారు.ఇట్టి కార్యక్రమంలో హనుమంతు వెంకటేష్ గౌడ్ దేవేందర్,కొర్ర రామ్ సింగ్,పార్టీ నాయకులు, రిటైర్ ఉద్యోగస్తులు, తదితరులు పాల్గొన్నారు.

గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించండి

మాజీ మంత్రి, బిజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్

దేవరకొండ,మే 23 (ప్రజాజ్యోతి): దేవరకొండ నియోజకవర్గం లోని శాసనమండలి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం దేవరకొండ పి.పి.ఆర్ ఫంక్షన్ హాల్ లో అసెంబ్లీ కన్వీనర్ ఏ టీ కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ మరియు బిజెపి శాసనసభ పక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి

విచ్చేసి మార్గదర్శనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీతి నిజాయితీకి ధర్మరక్ష పరిరక్షణకు అనుగుణంగా పనిచేస్తున్న గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు కాంగ్రెస్,బిఆర్ఎస్ రెండు పార్టీలు కూడా ఒక నాణ్యానికి బొమ్మ బొరుసు లాంటివి అని 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులకు ఉద్యోగులకు ఒరగబెట్టింది ఏమీ లేదని ఎలాంటి నోటిఫికేషన్లు లేకుండా నిరుద్యోగ భృతి ఇవ్వకుండా నిరుద్యోగుల కళ్ళల్లో మట్టి కొట్టిన బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేస్తే పట్టబద్రులు తప్పు చేసిన వారు అవుతారని ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కూడా ఎలాంటి నోటిఫికేషన్లు ఉండవని ఈ రెండు పార్టీలు నిరుద్యోగులను నట్టేట ముంచే విధంగా ఉచిత హామీలు ఇస్తూ కల్లబొల్లి మాటలు చెబుతున్నారని వీరిని నమ్మవద్దని 35 సంవత్సరాలుగా ఒకే పార్టీని ఒకే సిద్ధాంతాన్ని ఒకే జెండాను పట్టుకొని పనిచేస్తున్నటువంటి నిబద్ధతగల కార్యకర్త గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి మీరంతా కూడా మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు నరేంద్ర మోడీ ఎలాంటి అవినీతి లేకుండా నిరుద్యోగులకు ఉద్యోగులకు బాసటగా నిలుస్తూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ప్రశ్నించే గొంతుకను శాసనమండలిలో నిలపడం కోసం దేవరకొండ నియోజకవర్గం పట్టబద్రులంతా ఒకటో నెంబర్ పై ఉండే గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి నరేంద్ర మోడీ కి మద్దతు పలకాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నల్లగొండ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి పెద్దపల్లి ఎంపీ నేతకాని వెంకటేష్ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి మనోహర్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన నల్లగొండ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి సుభాష్ చంద్ర జీ కొప్పు భాష కేతావత్ లాలు నాయక్ కర్నాటి సురేష్ అంకురి నరసింహ మల్లేష్ నాయక్ చేనమోని రాములు వానం నరేందర్ రెడ్డి వసుకుల సుధాకర్ నక్క వెంకటేష్ నేతల వెంకటేష్ రవి నాయక్ అన్ని మండలాల అధ్యక్షులు దేవరకొండ నియోజకవర్గం లో ఉన్న ప్రజాప్రతినిధులు నియోజకవర్గంలో గల పట్టబద్రులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది తదనంతరం మున్సిఫ్ కోర్టు దేవరకొండలో మరియు కన్యకా పరమేశ్వరి దేవాలయం వద్ద పై పేర్కొన్న వారు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించడం జరిగింది.

ప్రతి ఒక్కరూ పట్టాబద్రుల ఓటు హక్కును వినియోగించుకోవాలి

ఆర్టిఐ మహిళా కన్వీనర్ కళ్ళెం ధర్మ నీల

రామన్నపేట, మే 23(ప్రజాజ్యోతి):
పట్టబద్రుల ఎన్నికల నేపథ్యంలో పట్టబద్రులు ఓటు హక్కు ను సద్వినియోగం చేసుకోవాలని ఆర్టిఐ రక్షక్ యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కన్వీనర్ కళ్ళెం ధర్మ నీల పట్టాభద్రులను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల రోజును సెలవు దినంగా కాకుండా ఒక పండగల భావించి ప్రతి ఒక్క పట్టభద్రులు స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటును వేయాలని పేర్కొన్నారు.ఓటు వేయడంతో పాటు ప్రతి ఒక్కరూ తమ బంధువులకు, స్నేహితులకు ప్రతి ఒక్క ఓటరికి ఓటు విలువ

తెలియజేయడంతో పాటు, ఓటును తప్పకుండా వేసి ఒక మంచి నాయకుడిని ఎన్నుకోవాలని వారు తెలిపారు.ప్రజాస్వామ్యంతో రాజ్యాంగం మనకు ఇచ్చిన గొప్ప ఆయుధమని దానిని వృధా చేసుకోవద్దని అన్నారు.ఓటు మన ఆయుధమని, ఒక్క బాధ్యత కలిగిన పౌరుడిగా ఓటును వినియోగించుకుని ప్రజల కు మేలు చేసే సరైన వ్యక్తినీ ఎన్నుకోవాలని సూచించారు.

సరదాగా కాసేపు...

గ్రామాల్లో కలియ తిరుగుతూ అందరితో ముచ్చటించిన ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ మే 23 (ప్రజా జ్యోతి): దేవరకొండ మండల పరిధిలోని తూర్పు పల్లి గ్రామం మొత్తం కలియ తిరుగుతూ కాసేపు సరదాగా ఎమ్మెల్యే బాలు నాయక్ గ్రామ ప్రజలతో ముచ్చటించారు.

గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఎటువంటి సమస్యలు ఉన్నా నన్ను సంప్రదించాలని ప్రజలను కోరారు. అదే క్రమంలో అటుగా వస్తున్న ఉపాధి హామీ కూలీలతో కాసేపు మాట్లాడారు ఉపాధిహామీ పనుల్లో ఎటువంటి సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నాయని జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు.గ్రామంలోకి వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బాలు నాయక్ కి గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం గ్రామ ప్రజలే పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుండి పడి వ్యక్తికి తీవ్ర గాయాలు, ఆస్పత్రికి తరలింపు

తుంగతుర్తి,మే 23(ప్రజా జ్యోతి):
ప్రమాదవశాత్తు తాటి చెట్టు ఎక్కుతుండగా తాటి చెట్టు పై నుండి పడిన వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది.

గ్రామ శివారులో పాలకుర్తి యాదయ్య (52)రోజువారీగా తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో మోకు జారి తాటిచెట్టు పైనుండి పడి తీవ్ర గాయాలైన యాదయ్యను తుంగతుర్తి ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద యాదయ్య.కుటుంబాన్ని పోషించే ఇంటి పెద్ద కు తీవ్ర గాయాలు కావడంతో వారు కంటతడి పెడుతూ ప్రభుత్వం మాకు ఆర్థిక సహాయం అందించాలని వేడుకున్నారు. యాదయ్యకు భార్య కుమారుడు కూతురు ఉన్నారు.

మల్లన్న గెలుపు కోసం దామరచర్లలో ఇంటింటి ప్రచారం

మిర్యాలగూడ, మే 23, (ప్రజా జ్యోతి): నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం గురువారం దామరచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్ లిస్ట్ ప్రకారం

పట్టబద్రుల ఓట్లు కలిగిన ఇళ్ల వద్దకు చేరుకొని తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అమలు చేస్తున్న 6 గ్యారంటీ పథకాలు,ఆగస్టు నాటికి రైతుల కోసం రెండు లక్షల రుణమాఫీ, అందజేయటం కాంగ్రెస్ కే సాధ్యమన్నారు.కేంద్రంలో మోడీ ప్రభుత్వం సామాన్యుల నటి విరిచి కార్పోరేటర్లకు పేద ప్రజల సొమ్ము దోచిపెడుతుందని అన్నారు.రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు దేశ ప్రజలు కృత నిశ్చయంతో ఉన్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ అక్రమాలపై తన మీడియా ద్వారా పోరాటం చేసిన ఏకైక వ్యక్తి తీన్మార్ మల్లన్న అని అన్నారు. ఉద్యోగుల, నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం కావాలంటే పెద్దల సభలో ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నదే కావాలని అన్నారు. అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో గాలి విజయ్ రెడ్డి,రవీందర్ రెడ్డి,అనిపిరెడ్డి భరత్ రెడ్డి,మద్దిరాల అనిల్,చింతలచెరువు నవీన్,యార్ల భరత్, సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని రైస్ మిల్లర్లు త్వరత్వరగా దించుకోవాలి

– జిల్లా అదన కలెక్టర్ చంద్రమోహన్

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 23. రైస్ మిల్లర్లు 2,3 అన్ లోడింగ్ పాయింట్లను పెట్టుకొని ధాన్యాన్ని త్వరగా దించుకోవాలని ఎట్టి పరిస్థితులలో 4-5 గంటలకు మించి లారీలు మిల్లులలో వెయిటింగ్ లో ఉండరాదని అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ ఆదేశించారు. గురువారం బిక్నూర్, మాచారెడ్డి, బీబీపేట్ మండలాలలోని పలు రైస్ మిల్లులను, ధాన్యపు కొనుగోలు కేంద్రాలను జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, ఇంచార్జి జిల్లా మేనేజర్ నిత్యానందం లతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పలు కేంద్రాలలో లారీలు వేచి ఉండడాన్ని గమనించి లోడింగ్ పాయింట్లను ఎక్కువ పెట్టుకొని త్వరగా వడ్లు దించుకొని తిరిగి లారీలను కేంద్రాలకు పంపించాలన్నారు. ప్రతి మిల్లు రోజు కనీసం 10 నుండి 15 లారీల ధాన్యాన్ని దించుకుంటేనే శనివారం నాటికీ కొనుగోళ్లు పూర్తి చేయగలుగుతామన్నారు. కొనుగోలు కేంద్రాలలో తూకం వేసి ఉంచిన సంచులను వెంటనే లోడింగ్ చేసి పంపాలని కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. అదేవిధంగా తక్కువ ధాన్యం కుప్పలు ఉన్న కేంద్రాలలో వేగంగా ధాన్యం తూకం వేసి మిల్లులకు తరలించి కొనుగోళ్లు పూర్తి చేయాలన్నారు. ముందుగా బిక్కనూర్ మండలం బస్వాపూర్, కంచర్ల లోని కొనుగోలు కేంద్రాలను, బీబీపేట లోని ఇస్సానగర్ కొనుగోలు కేంద్రాన్ని, , బిక్కనూర్ లోని సప్తగిరి రైస్ మిల్, సిద్ధిరామేశ్వర రైస్ మిల్, బస్వాపూర్ లోని పూర్ణిమ రైస్ మిల్, మణికంఠ రైస్ మిల్ లను, మాచారెడ్డి మండలం లోని లచ్చపేట లో గాయత్రీ రైస్ మిల్, భవానిపేట లోని శైవి బాయిల్డ్ రైస్ మిల్, ఎల్.జి. ఆగ్రో రైస్ మిల్, భూలక్ష్మి అండ్ శ్రీ లక్ష్మి బాయిల్డ్ రైస్ మిల్లులను సందర్శించారు. ఈ కార్యక్రమాలలో పౌర సరఫరాల డిప్యూటీ తహసీల్దార్లు పాల్గొన్నారు.

జుక్కల్ ఎమ్మెల్యే తోటాలక్ష్మీ
కాంతారావుకు మంత్రి పదవి కేటాయించాలి

జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి మే 23 జుక్కల్ అసెంబ్లీ సెగ్మెంట్ 1957 సంవత్సరంలో ఏర్పడింది. అప్పటినుండి ఇప్పటివరకు నియోజకవర్గానికి ఒక్కసారైనా మంత్రి పదవి దక్కలేదు. జుక్కల్ నియోజికవర్గం1978 సంవత్సరంలో ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గముగా కేటాయించారు. రిజర్వుడ్ అయినప్పటికీ ఒక్కసారి కూడా మంత్రి పదవి దక్కిన దాఖలాల్ లేవు. నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకంజలో ఉంది. కావున ఈసారైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ అధిష్టానం జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోటా లక్ష్మీ కాంతారావు మంచి విద్యావంతుడు, నియోజకవర్గానికి అభివృద్ధి చేయాలన్న పట్టుదల కలిగిన ఎమ్మెల్యే కావున మంత్రి పదవి ఇచ్చి నియోజకవర్గ అభివృద్ధి కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేయాలని జుక్కల్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆశిస్తున్నారు. శ్రీకాంత్ పటేల్ డోంగ్లి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు.

భిక్కనూర్ సిద్ధ రామేశ్వర ఆలయంలో వాస్తు హెూమ పూజలు

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 23. గురువారం భిక్కనూర్‌లో జరిగిన వేద పారాయణంలోముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ **ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ !**కామారెడ్డి జిల్లాలోనే అతి ప్రాచీనమైన పురాతన మందిరం సిద్ధరామేశ్వరాలయం ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తాను అలాగే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కూడా ఆలయాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమం చేపడతాను అన్నారు సనాతన ధర్మంలో వేదాలు అత్యున్నతమైన ద్యోతకం మరియు అధికారం. వేదాలు ఖచ్చితంగా మౌఖిక సంప్రదాయం మరియు నాలుగు,ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం మరియు అథర్వవేదంగాభజించబడ్డాయి . వేల సంవత్సరాలుగా, నాలుగు వేదాలు వ్రాయబడకుండా కేవలరురు-శిష్య పరంపరకారం జపించబడ్డాయి .వేద పురోహితులు వేదాలలో శక్తివంతమైన పవిత్ర మంత్రాలను పఠించారు, ఇవి అద్భుతమైన శక్తిని మరియు ప్రకంపనలను సృష్టిస్తాయి, ఇవి సృష్టిని ఉద్ధరించడానికి జడ పదార్థం యొక్క చీకటి శక్తులను ఎదుర్కొంటాయి వేద పారాయణం వల్ల ఏవైనా దోషాలు ఉన్న తొలగిపోతాయి వేదపారాయణం చేయడం వల్ల పాజిటివ్ వైబ్రేషన్ ఏర్పడుతుంది. వేదపారాయణం ప్రదర్శకుడికి మన వేదాల యొక్క అంతిమ జ్ఞానాన్ని మరియు ఆనందాన్ని ఇస్తుంది.ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తు నన్ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించిన సీనియర్ న్యాయవాది రామ్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

ధాన్యం నాణ్యత లేదని రిటర్న్ పంపిన రైస్ మిల్లర్స్

– ఆందోళన చేస్తున్న రైతులు

రాజంపేట ప్రజా జ్యోతి మే 23:- గత మాసంలో కురిసినకాల అకాల వడగండ్ల వర్షానికి కుదేలైన రైతులు తమ కష్టపడి పండించిన కొద్దిపాటి ధాన్యాన్ని కొనుగోలు సెంటర్ల ద్వారా ధాన్యాన్ని రైస్ మిల్ కు పంపిస్తే తిరిగి నాణ్యత లేదని రైస్ మిల్లు యాజమాన్యాలు రిటర్న్ పంపిస్తున్నారు. ఈ సంఘటన కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం తలమడ్ల గ్రామంలో గురువారం రోజు డీసీఎం వాహనాలలో రైస్ మిల్లు లోకి వెళ్లిన ధాన్యము తిరిగి నాణ్యత లేదని రైస్ మిల్లర్స్ మూడు డీసీఎంలు రిటర్న్ పంపడం జరిగింది. దీంతో గ్రామరైతులు ఆందోళన చేపట్టారు. అధికారులు పట్టించుకోవడంలేదని రైతులు వాపోతున్నారు. జిల్లా కలెక్టర్, అధికారులు,నాయకులు చెప్పినా రైస్ మిల్లర్లు పట్టించుకోవడంలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎలాగైనా అధికారులు పట్టించుకోని మా ధాన్యాన్ని రైస్ మిల్లర్లు తీసుకునే విధంగా చూడాలని కోరారు. లేనిపక్షంలో గ్రామ రైతులు జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తామని తెలిపారు.

తరచూ రోడ్డు ప్రమాదాలు

గాంధారి మండలం (ప్రజా జ్యోతి) మే 23 మండల కేంద్రంలోని రావూర్ గడ్డ గ్రామానికి చెందిన శంకర్, సాయిలు గాంధారి నుండి తమ గ్రామానికి బయలుదేరారు. తిమ్మాపూర్ సమీపంలో ఎదురు ఎదురుగా వస్తున్న వాహనాలు ఢీకొట్టడంతో ఇరువురికి గాయాలు అయ్యాయి. హుటా హుటిన దగ్గరలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందించారు. తరచూ ప్రమాదాలు జరగడానికి ముఖ్యమైన కారణాలు రోడ్డుకు ఇరువైపులా గుర్తులు లేకపోవడంతో మరియు మద్యపానానికి అడ్డు అదుపు లేకుండా పోవడంతో వాహనదారులు మత్తు మాయలో మునిగి తేలుతున్నారు. రోడ్డు ప్రమాదాలు జరగడానికి అడ్డు అదుపు లేకుండా పోయింది. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే వాహనదారులు వాహనాలను జాగ్రత్తగా నడపాలని తెలిపారు.

నేడు దోమకొండ మండల
సర్వసభ్య సమావేశం: ఎంపీడీఓ ఐ రమేష్

కామారెడ్డి జిల్లా దోమకొండ, 23 మే (ప్రజా జ్యోతి). దోమకొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల 24వ తేదీన(శుక్రవారం) ఉదయం 11 గంటలకు ఎంపీపీ కానుగంటి శారద అధ్యక్షతనలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఐ రమేష్ తెలిపారు . ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ: వ్యవసాయం, నిత్యావసర వస్తువులు, ఐసిడిఎస్, వైద్య ఆరోగ్య , పశు పోషణ, రక్షిత మంచినీటి, విద్య , విద్యుత్ తదితర ఎజెండా అంశాలపై సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు . కావున గౌరవ సభ్యులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు సకాలంలో హాజరై సర్వసభ్య సమావేశంను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

మాచారెడ్డి ప్రజాజ్యోతి క్రైమ్ మే 23మాచారెడ్డి మండలం చుక్కాపూర్ గురువారం ఉదయం 6 గంటలకు గ్రామ శివారులోని గ్రామ వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు మాచారెడ్డి ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. చుక్కాపూర్ గ్రామ శివారులోని గ్రామ వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తునరన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించి ఇసుక ట్రాక్టర్లను, సదరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసినామని తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని మాచారెడ్డి ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

సన్న వరికీ బోనస్ హర్షణీయం

– మండల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు నాగరాజ్ గౌడ్

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి (బిబిపేట్) మే 23. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే వానాకాలం సీజన్ నుంచి సన్నవడ్లకు క్వింటాలు కు రూ.500 బోనస్ ఇవ్వాలని రాష్ట్ర కేబినెట్ సమావేశంలో నిర్ణయించడం హర్షణీయం అని మండల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మిడ్ డే మీల్స్, గురుకుల హాస్టల్స్, రేషన్ షాపుల్లో సన్న బియ్యం అందిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిందని అందుకే సన్న బియ్యం పంపిణీ కోసం ఖరీఫ్ సీజన్ నుంచి ప్రతీ రైతన్నకు క్వింటాలు వరిధాన్యం కు 500 బోనస్ అందిస్తామని ఇచ్చిన హామీ అమలుకు కేబినెట్ లో తీసుకున్న నిర్ణయం యావత్ తెలంగాణ రైతాంగానికి శుభపరిణామమన్నారు రైతులను ప్రోత్సహించి సన్నధాన్యం సాగు పెంచాలని బోనస్ అందిస్తామన్న నిర్ణయంతో ఈ వానాకాలం వరి సాగు విస్తీర్ణం మరింత పెరుగుతుందన్నారు గత ప్రభుత్వ హయాంలో వరి వేస్తే ఉరేనని సన్నరకాలు సాగు చేసిన రైతులకు క్వింటాలుకు రూ 150 బోనస్ ఇస్తామని ప్రకటించి మాట తప్పిందన్నారు వారు ఇప్పుడు రైతుల పట్ల కపట ప్రేమ చూపిస్తు రైతుల శ్రేయస్సు కోసం పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం శోచనీయమన్నారు వడ్ల సాగును ప్రోత్సహిస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కి రైతాంగం తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

చిత్రకవిత, ప్రశ్నావళి పోటీల్లో
కవయిత్రి కందాళ పద్మావతికి ప్రశంసాపత్రం

కామారెడ్డి జిల్లా దోమకొండ , 23 మే (ప్రజా జ్యోతి). రాజమహేంద్రవరం లోని గోదావరి రచయితల సంఘం వారి ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీన చిత్ర కవిత, ప్రశ్నావళి పోటీలను నిర్వహించారు. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం చుక్కాపూర్ గ్రామానికి చెందిన కవయిత్రి కందాళ పద్మావతి గోదావరి రచయితల సంఘం వారు నిర్వహించిన పోటీలలో పాల్గొని చక్కని చిత్ర కవిత, ప్రశ్నావళిని రాసి ప్రథమ స్థానం సాధించారు. అందుకు సంఘం అధ్యక్షులు శిష్ట సత్య రాజే ష్, ప్రధాన కార్యదర్శి జి నీలిమ, కోశాధికారి గుంటూరి లక్ష్మణరావులు పోటీలలో పాల్గొని ప్రథమ స్థానం సాధించినందుకు వారు అభినందించి ఆమెకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో
ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి మహమ్మద్ అలీషబ్బీర్

మాచారెడ్డి ప్రజాజ్యోతి మే 23. మాచారెడ్డి మండలం చుక్కాపూర్ శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం లో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి మహమ్మద్ అలీషబ్బీర్ పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించరు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ దేవుని ముందు అందరూ సమానులే అని,లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవానికి నన్ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించినందుకు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. నరసింహస్వామి వారి ఆశీస్సులు మనందరిపై ఉంటాయన్నారు.ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నాను అన్నారు.కాంగ్రెస్ హయాంలో దేవాలయాల జీర్ణోద్ధరణ, పునరుద్ధరణ బాగా జరిగిందన్నారు.శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవం షబ్బీర్ అలీ సమక్షంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా నిర్వహించారు.ఇంత గొప్ప కార్యక్రమానికి పూనుకున్న ఆలయ కమిటీకి, గ్రామ ప్రజలకు అభినందనీయులు అన్నారు. ప్రజలందరూ స్వామి వారి దయతో నాతో తీసుకోవాల్సిన పనులు ముస్లిం అని చూడకుండా నాకు అవకాశం ఇస్తున్నాడని పేర్కొన్నారు. రైతులకు, గిరిజనులకు, దళితులకు, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచే కాంగ్రెస్ పార్టీనీ మనమందరం కలిసి కలిసి ముందుకు వెళ్లాలన్నారు.స్వామివారి దయతో మీ అందరి అండదండలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో చూక్కాపూర్ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, ఆలయ ఈవో శ్రీధర్ రావు, మాచారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దొడ్డు వడ్లకు 500 బోనస్ ఇవ్వాలి

– జడ్పీటీసీ ఉమన్నగారి మనోహర్ రెడ్డి

నాగిరెడ్డిపేట్ మే 23(ప్రజా జ్యోతి) కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం అన్ని రకాల ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలని రాష్ట్ర జడ్పిటిసిల ఫోరం,మండల జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి మేనిఫెస్టోలో చెప్పిందొకటి.. చేసేదొకటి అన్నారు. అన్ని రకాల ధాన్యానికి బోనస్ ఇస్తామని చెప్పి నేడు సన్న వడ్లకు మాత్రమే చెల్లిస్తామనడం రైతులను మోసం చేయడమేనని విమర్శించారు. సన్న రకం ధాన్యం మార్కెట్‌కు రాదని, ఎక్కువగా మిల్లర్లు కొనుగోలు చేస్తారని, మార్కెట్‌కు వచ్చేది దొడ్డు వడ్లు మాత్రమేనని అన్నారు. నేల స్వభావాన్ని బట్టి నల్ల రేగడి, చౌడు నేలల్లో ఎక్కువ శాతం రైతులు దొడ్డు ధాన్యం పండిస్తుంటారని తెలిపారు.దొడ్డు రకాలకు బోనస్ ఇవ్వబోమనడం సరికాదన్నారు. కేసీఆర్ ఉన్నన్ని రోజులు రైతులను కంటికి రెప్పలా కాపాడుకున్నారని, కరెంట్, కాళేశ్వరం నీళ్లు, పంట మొదట్లో రైతుబంధు ఇచ్చి ఆదుకున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాళేశ్వరం నీళ్లు, సరిగా కరెంట్ ఇవ్వడం లేదన్నారు. రైతుబంధు కూడా పంట చివర్లో ఇస్తున్నాడని ఆరోపించారు. కరెంటు, నీళ్లు లేక తమ పంటలు ఎండిపోయాయని, ఉన్న కొద్ది పంట అమ్ముకునేందుకు నానా అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కోతలు లేకుండా కరెంట్, కాళేశ్వరం ద్వారా సాగునీరు, పంట మొదట్లో రైతుబంధు ఇవ్వాలని, రుణ మాఫీ చేసి రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు. అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు

ఎల్లారెడ్డిలో ఉచిత కంటి వైద్య శిబిరం

ఎల్లారెడ్డి మే - 23(ప్రజా జ్యోతి) జిల్లా అంధత్వా నివారణ సంస్థ లయన్స్ క్లబ్ బాన్సువాడ ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత కంటి వైద్య సబిరం నిర్వహించారు.67 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 12 మందికి దృష్టి లోపం,ఇద్దరికి హైదరాబాద్ కు రెఫర్ చేశామని, మిగతా 21 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశామని ఆసుపత్రి సూపరింటెండెంట్ రవీంద్ర మోహన్ తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు హరికృష్ణ రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి ఉందని గ్రామస్తులు
కోరగా తక్షణమే స్పందించిన మాజీ శాసనసభ్యులు

– గంప గోవర్ధన్

మాచరెడ్డి ప్రజాజ్యోతి మే 23. మాచారెడ్డి మండలం, కొత్తపల్లి గ్రామంలో నీటి ఎద్దడి ఉందని గ్రామస్థులు కోరగా తక్షణమే మాజీ శాసనసభ సభ్యులు గౌరవ గంప గోవర్ధన్ స్పందించి తన సొంత డబ్బులు రు,, 50000, రూపాయలు ఇచ్చి మినీ వాటర్ ట్యాంక్ ను ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి మినీ వాటర్ ట్యాంక్ ను మాజీ శాసనసభ సభ్యులు ఆదేశాల మేరకు స్థానిక జెడ్పిటిసి మినుకూరి రామ్ రెడ్డి మరియు మండల పార్టీ అధ్యక్షులు పగడాల బాలచంద్రం ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి టెంపుల్ చైర్మన్ పొన్నాల శ్రీకాంత్ రెడ్డి రైతుబంధు జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గోవిందరెడ్డి అక్కాపూర్ ఎంపీటీసీ బట్ట లత రమేష్ మాజీ ఉపసర్పంచ్ మోతుకు ఎల్లయ్య కొత్తపల్లె గ్రామ నాయకులు మోర్రీ శ్రీనివాస్ ఐలయ్య దొంత్రబోయిన బాబు లక్ష్మినారాయణ మొట్టు శ్రీనివాస్ గికూరి నవీన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

రేణుక దేవి ఉత్సవాలకు ఆహ్వానం

కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి మే 23 కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలోని అన్నారం గ్రామంలో శ్రీ రేణుక దేవి ఉత్సవాలకు ఆహ్వాన పత్రికను మండల జెడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి కి తన నివాసంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గడ్డం చిన్న గంగారెడ్డి, బొంబోతుల స్వామి గౌడ్, రగోతం రెడ్డి, దయానంద్ తదితరులు ఉన్నారు.

ఐడియా అదిరింది గురూ..

-ఎండ నుండి రక్షణ కోసం బైకుపై గొడుగు లాంటి కవచం ఏర్పాటు
-అందరిని ఆకర్శిస్తున్న బైకర్ సృజనాత్మక ఆలోచన

అందోల్, మే23, (ప్రజాజ్యోతి): రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో అసాధారణ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ ఎండ తాపం నుండి అకాల వర్షాల నుండి ప్రజలు తమను తాము కాపాడుకోవడానికి కళాత్మకతతో కూడిన ఆలోచనలు చేస్తూ అందరిలో ప్రత్యేకంగా నిలుస్తున్నారు. ఓ బైకర్ ప్రత్యేకంగా తయారు చేసిన కొన్ని పరికరాలు తన బైకుకు అమర్చడం ద్వారా ఎండ నుండి వాన నుండి కాపాడే గొడుగులాంటి రక్షణ కవచం తన బైక్ పై ఏర్పాటు చేసుకున్నాడు. ఇలా ప్రత్యేక పరికరాలు అమర్చిన ఈ బైక్ శివంపేట వద్ద గురువారం కనిపించింది. సంగారెడ్డి నుండి జోగిపేట వైపు ప్రయానిస్తున్న అ బైకర్ ని ప్రజాజ్యోతి పలకరించగా పెరిగిన ఉష్ణోగ్రతలు అకాల వర్షాల నుండి తనను తాను కాపాడుకోవడానికి ఆన్లైన్‌లో లభించిన కొన్ని పరికరాలు కొని, తన బైక్ కి అమర్చినట్లు తెలిపారు. తన బైక్ పై ఈ సెటప్ చేయడానికి తనకు ఐదారు వేలు ఖర్చయినట్లు చెప్పారు. తాను ఉద్యోగ రీత్యా ఫీల్డ్ లో నిత్యం బైక్ పై తిరగాల్సి రావడం చేత ఈ ఆలోచన చేసినట్లు తెలిపారు. నడుస్తున్న వ్యక్తి గొడుగు పట్టుకోవడం సులువైన విషయం కాని వేగంగా వెలుతున్న బైక్ పై గొడుగు పట్టుకోలేం ఎండ వాన నుండి రక్షణ దొరికేలా ఈ పరికరాలు నా బైక్ కి అమర్చుకోవడం ద్వారా తన ప్రయాణం ఎండ వాన అనే దిగులు లేకుండా సాఫీగా సాగుతున్నట్లు చెప్పుకొచ్చారు. రోడ్డు పై ప్రయాణిస్తున్న ఇతర ప్రయాణికులు ఒకింత ఆశ్చర్యంగా చూస్తుండటం, కొందరు తనను ఆపి వివరాలు అడిగితెలుసుకోవడం తనకు ప్రత్యేకంగా ఉందని తన ఆనందాన్ని ప్రజాజ్యోతితో పంచుకున్నారు ఆ బైకర్.

వరదరాజపూర్ గ్రామంలో ఘనంగా బండ్ల ఊరేగింపు

మర్కుక్ మే 23(ప్రజాజ్యోతి): మర్కుక్ మండలంలోని వరదరాజ్ పూర్ గ్రామంలో వరదరాజ స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా బండ్ల ఊరేగింపు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. వరదరాజపూర్ గ్రామం లో బండ్లను అంగరంగ వైభవంగా పూజించి వరదరాజు స్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాల్లో గ్రామ ప్రజలు బండ్ల ఊరేగింపును డప్పు వాయిద్యాలతో బ్యాండ్ మేళాలతో నాట్యం చేస్తూ కేరింతలతో బండ్ల ఊరేగింపును వరదరాజస్వామి దేవాలయం నుండి హనుమాన్ టెంపుల్ వరకు బండ్ల ఊరేగింపును నిర్వహించారు. పక్క గ్రామం అయినా ఎర్రవల్లి గ్రామస్తులు కూడా వరదరాజ్ పూర్ హనుమాన్ ఆలయం వరకు గ్రామ బండ్లను ఊరేగింపుగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వరదరాజ్ పూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ అప్పల ప్రవీణ్,మండల కో ఆప్షన్ సభ్యులు లక్కాకుల సాహెరా నరేష్ మాట్లాడుతూ అతి పురాతన ఆలయం అయినటువంటి వరదరాజస్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం కళ్యాణం కన్నుల పండుగగా జరిపించడం జరుగుతుందని అన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా వరదరాజస్వామి బ్రహ్మోత్సవాల బండ్ల ఊరేగింపులో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు గ్రామ మరియు ఇతర గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపినారు. బండ్ల ఊరేగింపులో ఎలాంటి ఆటంకాలు కలుగకుండా సహకరించిన మండల పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాలకృష్ణ మరియు తాజామాజీ ఉప సర్పంచ్ మహేష్, అంతని నర్సింలు, రామ్మోహన్ రెడ్డి,స్వామి, శ్రీశైలం, ఎర్రవల్లి ఎంపీటీసీ ధనలక్ష్మి కృష్ణ, ఎర్రవల్లి మాజీ ఉపసర్పంచ్ కనకయ్య,కుంట సత్యం,కొంతం కిషన్,అంతనీ కనకయ్య,సురేష్, శ్రీశైలం,కనకయ్య,గ్రామ పెద్దలు యువకులు మహిళలలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గౌతమ బుద్ధుడు జయంతి వేడుకలు

సమతా కరుణ ప్రజ్ఞ
బుద్ధుని మార్గదర్శకాలు

రాయపోల్ మే 23(ప్రజాజ్యోతి); సమానత్వం స్వేచ్ఛ సౌభ్రాతృత్వం హేతుబద్ధమైన సత్యాన్ని ప్రబోధించే విలువలు గల సమసమాజం నిర్మాణం కోసం గౌతమ బుద్ధుడు మార్గదర్శకాలను సూచించడం జరిగిందని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తాన్ ఉమర్ అన్నారు. గురువారం వైశాఖ పూర్ణిమ 2568 వ బుద్ధ జయంతి సందర్భంగా గౌతమ బుద్ధుడు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతం అనేది శాస్త్రానికి మార్పుకు అనుగుణంగా ఉండాలి.నీతిని ప్రభోదించేదిగా ఉండాలి. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మానవీయ విలువలు కలిగినదిగా ఉండాలన్నారు.హేతువుకు బద్ధమై ఉండాలి. సమత,కరుణ, ప్రజ్ఞను ప్రబోధించిన మార్గదర్శకుడు బుద్ధుడు అన్నారు. అందుకే బాబాసాహెబ్ అంబేద్కర్ బుద్ధుని మార్గంలో నడిచాడు. ప్రపంచాన్ని ప్రభావితం చేసే మతాలు క్రైస్తవం, ఇస్లాం, బౌద్ధం. మిగత మతాలు మోక్షదాతలు ఉన్నారని ప్రబోధించాయి. బుద్ధుడు మార్గదర్శకాలు మాత్రం మార్గదాతనే కానీ మోక్షదాతను కాదని ప్రబోధించాడు. తాను ప్రబోధించింది గుడ్డిగా నమ్మకుండా పరీక్షించుకొని ఆచరించాలని ప్రబోధించారు. సత్యాన్ని సత్యంగాను, అసత్యాన్ని అసత్యంగా తెలుసుకోమన్నారు. సమాజాన్ని ఐక్యంగా ఉంచడానికి ఒక నైతిక భావనగా బుద్ధుని బోధనలు సూచించాయి. గౌతమ బుద్ధుని మార్గంలో నేటి సమాజం నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు, కోశాధికారి మహమ్మద్ ఉమర్, ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో స్థానిక సందడి

జగదేవపూర్, మే 23(ప్రజాజ్యోతి): పల్లెల్లో మళ్లీ రాజకీయ సందడి మొదలయ్యింది. పంచాయతీ ఎన్నికలు ఎప్పుడూ వచ్చిన ఎదుర్కొనేందుకు ఆశావహులు సిద్ధమవుతున్నారు. ఎన్నికల్లో సత్తా చాటాలన్నా ఉత్సాహంతో ఉన్నవారు పల్లెల్లో తమ బలాన్ని పెంచుకునేందుకు అప్పుడే దావత్ లు షురూ చేశారు. సిద్దిపేట జిల్లాలో 499 పంచాయతీలు ఉన్నాయి. పంచాయతీల పాలకవర్గాల పదవీ కాలం ఈ ఏడాది జనవరి 31వ తేదీతో ముగిసింది. అయితే గడువులోగా ఎన్నికలను నిర్వహించకపోవడంతో పాలనను ప్రత్యేక అధికారులకు అప్పగించిన ప్రభుత్వం పార్లమెంట్ ఎన్నికల తర్వాత పంచాయతీ ఎన్నికలను నిర్వహిస్తామని అప్పట్లో ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం లోకసభ ఎన్నికలు మిగియడం జూన్ 4న ఓట్ల లెక్క తేలనున్న నేపథ్యంలో అందరి దృష్టి పంచాయతీ ఎన్నికలపై పడింది.

ఆశల పల్లకిలో ఆశావహులు

పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలన్న ఆరాటం చాలా మందిలో కనిపిస్తుంది. రియల్ ఎస్టేట్ రంగంలో డబ్బులు సంపాదించిన వారైతే ఎలాగైనా సరే సర్పంచ్‌గా గెలిచి తీరాలన్నా పట్టుదలతో ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధం అవుతున్నారు. తాజా మాజీ సర్పంచ్ లు బిల్లులు రాక ఇబ్బందులు ఎదుర్కొన్న అప్పటికి రాష్ట్రంలో ప్రభుత్వం మారడం, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలన్నీ పంచాయతీల ద్వారానే చేపట్టే విధంగా కార్యక్రమాలు చేస్తుండడంతో సర్పంచ్ ల ప్రాధాన్యత పెరుగుతుందని భావిస్తున్నారు. అందుకే చాలా మంది పోటీకి రెడీ అవుతున్నారు. వివిధ పార్టీల్లో క్రియాశీలకంగా తిరుగుతున్న వారితో పాటు కొత్త వారు సైతం పోటీకి ఉత్సాహం చూపుతున్నారు. దీంతో ఈ సారి ఎన్నికల్లో తీవ్ర పోటీ ఉండవచ్చని భావిస్తున్నారు. ఒక్కో పంచాయతీలో పది నుంచి ఇరవై దాకా పోటీ పడే అవకాశాలున్నాయి.

దావత్ లతో మచ్చిక చేసుకునే ప్రయత్నం

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఎదో ఒక పార్టీ కోసం పనిచేసిన గ్రామస్థాయి నేతలు చాలా మంది ఈ సారి సర్పంచ్ గానో ,ఎంపిటీసీగానో పోటీ చేయాలన్న ఉత్సాహంతో ఉన్నారు. ఆశావహులు గ్రామాల్లో ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు అప్పుడే ప్రయత్నాలు మొదలు పెట్టారు. వారం పది రోజులుగా గ్రామాల్లో పలుకుబడి ఉన్నవారికి దావత్ లు ఇస్తున్నారు. కుల సంఘాల సమావేశాలకు వెళ్లి మద్దతు కోరుతున్నారు. కొందరు తమ దేవుళ్ల పండుగల పేరుతో ఊళ్లో అందరిని పిలిచి దావత్ లు ఇస్తున్నారు. ఎన్నికలపై ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటన వెలబడనప్పటికి ఆశావహులు మాత్రం ప్రయత్నాలు మొదలు పెట్టారు. గ్రామాల్లో యువతను తమకు అనుకూలంగా మలచుకునేందుకు విందులు ఇస్తున్నారు.

రిజర్వేషన్లపై అయోమయం

గత ప్రభుత్వం కొత్త పంచాయతీ రాజ్ చట్టం తీసుకవచ్చి స్థానిక సంస్థల రిజర్వేషన్ల గడువును పదేళ్లకు పొడిగించిన విషయం తెలిసిందే. ఆ చట్టం ప్రకారం ఈ సారి కూడా రిజర్వేషన్ లు కొనసాగాల్సి ఉంది. అయితే ప్రభుత్వం మారిన నేపథ్యంలో పాత రిజర్వేషన్ లపై అయోమయం నెలకొంది. కొత్త ప్రభుత్వం పాత రిజర్వేషన్ లను కొనసాగిస్తుందా లేక మారుస్తుందా అన్న విషయం తేలాల్సి ఉంది.

గ్రామానికి ఆర్టీసీ బస్సు నడపాలి...

*వారం రోజులుగా బస్ బంద్ ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు

మనోహరాబాద్, మే 23 (ప్రజా జ్యోతి) మండలంలోని కొండాపూర్ గ్రామానికి వారం రోజుల నుంచి ఆర్టీసీ బస్సు రాకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిన మహిళలకు నిరాశే మిగిలిందని కొండాపూర్ గ్రామ మహిళలు ఆరోపిస్తున్నారు. అప్పటి టిడిపి ప్రభుత్వం హాయంలో విజయ రామారావు చేతుల మీదుగా గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేసుకున్నామని ప్రజలు తెలిపారు. నాటి నుంచి నేటి వరకు రవాణాకు ఇబ్బంది లేకుండా బస్సు సౌకర్యం ఉందని మహిళలు ఆనందపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి ఆరు నెలలు గడుస్తున్న ఆర్టీసీ బస్సు రవాణా సౌకర్యం బంద్ చేయడం సరికాదని గ్రామ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారి నుంచి 6 కిలోమీటర్ల వరకు ఉన్న గ్రామంలోకి ఆర్టీసీ బస్సు రాకపోవడంతో కాలేజీ విద్యార్థులు ఉద్యోగస్తులు ఇతర గ్రామాలకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపి గ్రామానికి బస్సు నడపాలని లేకపోతే మేడ్చల్ బస్ డిపో ఎదురుగా ధర్నాకు దిగుతామని గ్రామ ప్రజలు హెచ్చరించారు.

సూచిక బోర్డులను చూసేదెట్లా..?

-161వ నంబరు జాతీయ రహదారిపైకి దట్టంగా పరుచుకున్న చెట్ల పొదలు
-తరుచూ ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు

అందోల్, మే23 (ప్రజాజ్యోతి): 161వ నంబరు జాతీయ రహదారిపై రోడ్డుకు ఇరువైపులా చెట్లపొదలు దట్టంగా పెరిగి రోడ్డు సగభాగానికి పరుచోవడంతో రోడ్డుపై ఏర్పాటు చేసిన సూచిక బోర్డులు కనపడక ముందున్న ప్రమాదాన్ని గుర్తించలేక వాహనదారులు తరుచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. అందోల్ మండలం అన్నాసాగర్ వద్ద నుండి దానంపల్లి వరకు దాదాపు 3కిలోమీటర్ల మేర ఈ చెట్ల పొదలు రోడ్డుపైకి పరుచుకొని రోడ్డు వెంబడి ఏర్పాటు చేసిన సూచిక బోర్డులు కనబడకుండా పూర్తిగా కప్పివేసాయి. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు భయంభయంగా వాహనాలు నడుపుతున్నారు. రోడ్డు మద్య వరకు చెట్ల పొదలు పరుచుకొని తరుచూ ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు. మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు పూర్తిగా దగ్గరకు వచ్చే వరకు కనపడటంలేదని వాహనదారులు అంటున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన ఈ చెట్ల పొదలను అధికారులు వెంటనే తొలగించి, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం...

- విద్యుత్ అంతరాయం
కలగకుండా స్తంభం టు స్తంభం విద్యుత్ లైన్ రిపేర్

మనోహరాబాద్, మే 23 (ప్రజా జ్యోతి) మండలంలోని విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా స్తంభం టు స్తంభం లైన్ రిపేర్ చేస్తున్నట్లు విద్యుత్ ఏఈ కృష్ణ తెలిపారు. శుక్రవారం విద్యుత్ సరఫరా బంద్ ఉండే ములుగు ఫీడర్ లైన్ ముప్పిరెడ్డిపల్లి, కొండాపూర్, ఇండస్ట్రియల్ ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి 2 గంటల వరకు మనోహర బస్ సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ అధికారి ఏఈ కృష్ణ తెలిపారు.

బుద్ధుని చిత్రాన్ని అవాలతో అద్భుతంగా రూపోందించి సందేశాన్నిచ్చిన రామకోటి రామరాజు

రాయపోల్ మే 23 (ప్రజా జ్యోతి): బుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని బుద్ధుని చిత్రాన్ని ఆవాలతో అత్య అద్భుతంగా రూపోంధించి గురువారం రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించారు సిద్ధిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు .ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ వెయ్యి యుద్దాలు గెలవడం కంటే నిన్ను నువ్వు గెలవడం నీ గురించి నువ్వు తెలుసుకోవడం ఎంతో అవసరం అన్న బుద్ధుని బోధనలు మనందరం తప్పక తెలుసుకొని ఆయన అడుగు జాడల్లో నడవాలన్నారు. విశ్వ మానవాలికి ప్రేమ తత్వాన్ని, అహింసను బోధించిన బోధనలు మనకు సదా ఆచరనీయం అన్నారు.

పాతూర్‌లో కోతుల దండు హడలెత్తుతున్న గ్రామస్థులు

మర్కూక్ మే 23(ప్రజాజ్యోతి) సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాతుర్ గ్రామంలో గురువారం రోజున కోతుల గుంపు ఒక్కసారిగా గ్రామంలో సంచరించడంతో గ్రామస్థులు హడలిపోతున్నారు, కోతుల గుంపు ఇళ్లపై నుంచి వెళ్తూ, ఇళ్లల్లోకి చొరబడి వస్తువులను చిన్నాభిన్నం చేస్తున్నాయని, గ్రామంలో రోడ్లపై కోతుల గుంపు నానా హంగామా చేస్తున్నాయని చిన్నారులు వృద్ధులు భయభ్రాంతులకు గురవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎక్కడి నుండి వచ్చాయో,ఎవరు తమ గ్రామంలో కోతులని వదిలారు తెలువదు కానీ కోతులు మాత్రం పాతూరు గ్రామంలో బీభత్సం సృష్టిస్తున్నాయని వెంటనే అధికారులు కోతుల భారి నుండి తమను రక్షించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు

ఘనంగా జ్వాల నరసింహస్వామి వారి 6వ వార్షికోత్సవం

చిన్నకోడూరు ప్రజాజ్యోతి : చిన్నకోడూరు మండలం అనంతసాగర్ గ్రామంలోని జ్వాల నరసింహ స్వామి ఆలయ 6వ వార్షికోత్సవం సందర్భంగా ఈరోజు ఉదయాన్నే ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ శ్రీ శ్రీ రాజయోగి సిద్ధేశ్వర మహారాజ్ చేతుల మీదగా శ్రీ సుదర్శన హోమం, తదనంతరం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి కల్యాణం జరిపించడం జరిగింది. ఈ యొక్క మహాత్కార్యాన్ని చూసేందుకు భక్తులు భారీ ఎత్తున విచ్చేశారు.శ్రీ శ్రీ రజయోగి సిద్ధేశ్వర మహారాజ్ గారు దేశాన్ని మరియు హిందుత్వాన్ని ఉద్దేశిస్తూ ప్రవచనాలు చెప్పడం జరిగింది.ప్రవచనాలు అనంతరం ఎడ్ల బండ్లు, వాహనాలతో గిరి ప్రదక్షిణ చేయడం జరిగింది.వార్షికోత్సవానికి వచ్చిన భక్తులందరికీ మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ యొక్క వార్షికోత్సవ వేడుకకు ముఖ్య అతిథులుగా మొండయ్య మాదాపూర్ సీతా రామాంజనేయ టెంపుల్ డైరెక్టర్ మౌన స్వామి, మానవతా వాది పెంటం స్వామి, శ్రీ శ్రీ శంకర్ స్వామీజీ,కొమురవెల్లి బాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కపీస్వర ట్రాక్టర్స్ ఉచిత క్యాంపు నిర్వహించిన

పవర్ ట్రక్ ట్రాక్టర్
షోరూమ్ ఆధ్వర్యంలో నిర్వహించారు

రాయపోల్ మే 22 (ప్రజా జ్యోతి): దౌల్తాబాద్ రైతులు ట్రాక్టర్ సర్వీసింగ్ చేసుకోవడానికి ఇబ్బందులు లేకుండా కపీశ్వర ట్రాక్టర్స్ ఉచిత క్యాంపును దొమ్మాట గ్రామంలో నిర్వహించిన పవర్ ట్రాక్ ట్రాక్టర్ షోరూమ్ యజమాన్యం గురువారం దౌల్తాబాద్ మండల పరిధిలోని దొమ్మాట గాజులపల్లి సూరంపల్లి గ్రామంలో రైతులకు ట్రాక్టర్ సర్వీసింగ్ చేసుకోవడానికి పవర్ ట్రాక్ షోరూమ్ నుండి దొమ్మాట గ్రామంలో రైతులకు ఉచిత సర్వీసింగ్ క్యాంపును నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతినెలా ఒకసారి ఉచిత సర్వీస్ సెంటర్ ను చేస్తామని తెలిపారు గురువారం రోజున దొమ్మాట గాజులపల్లి సూరంపల్లి గ్రామంలో రైతులు 60 ట్రాక్టర్లు క్యాంపుకు తీసుకొచ్చి తమ టాక్టర్లకు చిన్న చిన్న రిపేర్లు ఆయిల్ సర్వీసింగ్ చేసుకోవడం జరిగిందన్నారు ఈ ఉచిత క్యాంపులు దౌల్తాబాద్ మిర్దొడ్డి తోగుట దుబ్బాక చిన్నకోడూరు మండలాల్లో కూడా నెలకు ఒకసారి ఇలాంటి ఉచిత సర్వీస్ సెంటర్లను నిర్వహిస్తున్నామని తెలిపారు రైతులందరూ ఈ అవకాశాన్ని ఎప్పటికప్పుడు సద్వినియం చేసుకొని తమ తమ ట్రాక్టర్లను ఎప్పటికప్పుడు రిపేర్లు చేయించుకోవాలని యజమాన్యం తెలిపారు మళ్లీ నెక్స్ట్ మంత్ లో కూడా అవకాశం ఉంటే కచ్చితంగా ఉచిత ట్రాక్టర్ సర్వీసింగ్ సెంటర్ ను మళ్లీ నిర్వహిస్తామని తెలిపారు ఉచిత సర్వీస్ సెంటర్ నిర్వహించిన యజమాన్యానికి రైతులందరూ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పవర్ ట్రాక్ ట్రాక్టర్ డీలర్స్ సిద్దిపేట సంతోష్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి స్పేర్స్ సర్వీస్ సూపర్వైజర్ ఎం శ్రావణ్ మెకానిక్ బృందం సిహెచ్ నరేష్ భరత్ అనిల్ శంకర్ అలాగే దౌల్తాబాద్ మండల పవర్ ట్రాక్ ఎగ్జిక్యూటివ్ శంకర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలకి ఎల్ ఓ సి చెక్కు అందజేత

జగదేవపూర్, మే 23(ప్రజాజ్యోతి): జగదేవపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంకీ చెందిన మంగళపల్లి ఉమా రాణి గత పది రోజుల నుండి వెన్నుపూస వ్యాధి తో బాధపడుతున్నారు. ఆమెకు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం లక్ష యాభై వేలు ఖర్చు అవుతాయని వైద్యులు తెలుపగా విషయాన్ని తీగుల్ తాజా మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు దృష్టికి తీదుకరాగా ఆయన వెంటనే ఆరోగ్యశాఖ మంత్రి రాజనరసింహ సహకారంతో బాధితురాలు ఉమారాణికి 85.వేల రూపాయలు ఎల్ ఓ సి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అదేవిధంగా ప్రతి కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో బునారి రాజు, ఎండి గౌస్, దండు రవి తదితరులు ఉన్నారు.

నేటి నుండి శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు

-భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు
- దేవాదాయ శాఖ అధికారి శేఖర్ గౌడ్

తాండూర్ మే 23 ప్రజా జ్యోతి :- వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కొత్లాపూర్ గ్రామ శివారులో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు నేటి నుండి కొనసాగుతాయని దేవాదాయ శాఖ అధికారి శేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత ప్రసిద్ధిగాంచిన శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి వసతి తో పాటు రాత్రి వేళ

బస చేసేందుకు భక్తులకు ఏర్పాట్లు ఉన్నాయన్నారు. ఈ జాతర నెలరోజుల పాటు జరుగుతాయని చెప్పారు. జాతర ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక రాష్ట్రానికి చెందిన భక్తులు భారీగా తరలి వస్తారని చెప్పారు. వచ్చేనెల జూన్ 22 వరకు కొనసాగే ఈ జాతర ఉత్సవాలలో భాగంగా జూన్ 7న నిర్వహించే ప్రత్యేక ఘటం రథోత్సవం,షీడే కార్యక్రమాలు భారీ భద్రత ఏర్పట్ల మధ్య నిర్వహించడం జరుగుతుందన్నారు. మంగళవారం శుక్రవారం శనివారం రోజులలో అత్యధికంగా భక్తులు వస్తారని వారికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నమన్నారు.

మండలాభివృద్ధి అనునిత్యం పాటుపడతా

యాలాల్ మే 23 ప్రజా జ్యోతి

యానాల మండలం అభివృద్ధికి అనునిత్యం ముందుండి కాంగ్రెస్ జెండాను అజెండాను ముందుకు తీసుకు వెళ్తానని మండల బీసీ సెల్ అధ్యక్షులు అమృతప్ప అన్నారు. గురువారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిరుపతిరెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మండల

అభివృద్ధిపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామం ప్రతి మండలం ప్రతి జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోవడం ఖాయమన్నారు. గత ప్రభుత్వ హయాంలో అన్ని రంగాల్లో అతలాకుతలమైన రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మళ్లీ అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు. మండల అభివృద్ధిలో తనతోపాటు ప్రతి ఒక్క గు నాయకుని కలుపుకొని ముందుకు వెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు... ముదిరాజ్ హనుమంతు మొగులప్ప వెంకటయ్య మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జాతర మహోత్సవంలో పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

బషీరాబాద్ మే 23 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండలం పర్వత్ పల్లి గ్రామంలో గురువారం రోజు శ్రీశ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 30వ జాతర మహోత్సవంలో

తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ప్రత్యేక పూజలో పాల్గొనడం జరిగింది, ఆలయ కమిటీ వారు ఘనంగా శాల్వా పూలమాలతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో, గ్రామ పెద్దలు నర్సిరెడ్డి (రిటైర్డ్ టీచర్), జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహులు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు,సుధాకర్ రెడ్డి,శంకర్ రెడ్డి,చందర్,శ్రీకాంత్, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఎవరి నిర్లక్ష్యం ఇది!

విద్యుత్ తీగ తాకి ఆవు మృతి

బషీరాబాద్ మే 23 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండల పరిధిలోని అల్లాపూర్ (బి) గ్రామ శివారులో విద్యుత్తు తీగ తేగి ఆవు మృతి చెందిన సంఘటన గురువారం రోజున ఉదయం చోటు చేసుకుంది. ఇది ఎవరి నిర్లక్ష్యం,బాధితుడు రైతు సురేష్ తెలిపిన వివరాల ప్రకారం మూడు రోజుల క్రితం ఈదురుగాలుల వర్షానికి విద్యుత్తు సరఫరా లేదని విద్యుత్ అధికారులకు ఎంత చెప్పినా పట్టించుకోలేదని,గురువారం ఉదయం సమయం సుమారు 10 గంటలకు ఆవు మేతకు తీసుకువెళ్లి వదిలిపెట్టడం జరిగింది, మేత మేసుకుంటూ మేసుకుంటూ అక్కడ తెగిపడ్డ విద్యుత్ తీగను ఆవు తాకడం జరిగింది అక్కడకక్కడే ఆవు మృతి చెందిందని, కొద్ది దూరంలో ఉన్న రైతు అది గమనించి అంత లోపల వచ్చేసరికి గిలగిల కొట్టుకొని మరణించడం జరిగింది, ఆ సంఘటన చూసిన రైతు లబోదిబామన్నా లాభం లేకుండా పోయింది, విద్యుత్ అధికారులు తెగిన తీగ సరి చేసి ఉంటే నా ఆవు చనిపోయి ఉండేది కాదు ఈ నిర్లక్ష్యం విద్యుత్ అధికారుల వల్లనే జరిగిందని ఆ రైతు వాపోతున్నారు, నెలరోజుల క్రితం ఆవు లేగా దూడకు జన్మనిచ్చింది ఇప్పుడు లేగా దూడ పరిస్థితి ఏంటి.ఈ ఆవు మృతి చెందడం వలన రైతు కు తీవ్ర నష్టం కల్గిందని.వెంటనే ఉన్నత అధికారులు స్పందించి రైతును ఆర్థికపరంగా ఆదుకోవాలని కోరుతున్నారు.

వృద్ధురాలు అనుమానాస్పద మృతి

దోమ మే 23 (ప్రజా జ్యోతి) : వికారాబాద్ జిల్లా దోమ మండలం దాదాపూర్ తండా కు చెందిన పాట్లవత్ బాలమ్మ అనే మహిళ అనుమానస్పదంగా మృతి చెందింది.దోమ ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని దాదాపూర్ తండాకు చెందిన మృతురాలి కొడుకు

పట్లవాత్ చిన్న వెంకట్ తండ్రి తుక్యనాయక్, వయసు 46 సం.లు కులం ఎస్టీ (లంబాడీ) వృత్తి మేస్త్రిపని, ఇచ్చిన ఫిర్యాదు లోని వివరాలు ఇలా ఉన్నాయి.

. మాతల్లి దండ్రులు అగు తండ్రి తుక్యనాయక్(లేట్) తల్లి అయిన పాత్లవత్ బాలమ్మ (మృతురాలు) వయస్సు 65 సం.రాలు,వారికి మేము నలుగురం కొడుకులం ఒక కూతురు కలదు.మాకు అందరికి పెళ్ళిళ్ళు అయినవి. అదేవిధంగా మా అన్నదమ్ములు అందరం విడివిడిగా ఇల్లు కట్టుకొని తండాలోనే ఉంటున్నాము. మా అమ్మ ఒక్కతే మా పాత ఇంటిలో ఉండేది.ప్రతిరోజా మా అమ్మ మా ఇంటి దగ్గర తిని వచ్చి తన ఇంట్లో పడుకునేది.ఎప్పటిలాగానే మే 22 బుధవారం రాత్రి సుమారు 7:30 లకు మా ఇంటికి వచ్చి తిని వెళ్ళిపోయి తన ఇంట్లో పడుకున్నది.

ఈ రోజు అనగా మే 23 గురువారం ఉదయం అందాజా 6:00 గం.లకు నేను ఇంటి దగ్గర ఉండగా మా తండా వాసి అయిన కేథవాత్ సువలమ్మ మా ఇంటి దగ్గరకు వచ్చి మీ అమ్మ పలకకుండా పడి ఉన్నది,అని చెప్పగా వెంటనే నేను అక్కడికి వెళ్ళి చూడగా మా అమ్మ గొంతు పై భాగంలో గాయాలు అయి నోటి నుండి నురుగవచ్చి చనిపోయి ఉన్నది.అలాగే ఆమె ఎడమ ముక్కుకు గల బంగారు పోగు కూడా కన్పించడం లేదు.ఇట్టి మా అమ్మ మరణంపై అనుమానం మా తండా వాసి అయిన సభావత్ గోపాల్ తండ్రి బాలు నాయక్ మీద కలదు.ఎందుకంటే ఇంతకు ముందు కూడా మా అమ్మతో కొట్లడినాడు. కావునా తగు చర్య తీసుకోవాలని మృతురాలి కొడుకు చిన్న వెంకట్ దరఖాస్తు ఇవ్వగా, దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు లో బాగంగా,మృతురాలిని పోస్ట్ మార్టం కొరకు పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం లు కూడా ఇట్టి నేర స్థలం ను పరిశీలించినాయి.

బడ్జెట్ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలు నాశనం చేస్తున్నాయి

- రాష్ట్ర అక్షరాస్యతలో 55శాతం అక్షరాభ్యాసం చేస్తున్నది బడ్జెట్ పాఠశాలలే
- రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు డిసిఇబి ఫీజు ఒకే విధంగా ఉండాలి
-ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి
- బడ్జెట్ పాఠశాలల కోరికలు నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేయాలి
- రాష్ట్ర కోర్ కమిటీ మెంబర్ ఎం.నాగయ్య

వికారాబాద్ ప్రతినిధి, మే 23(ప్రజా జ్యోతి):

తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యను అందిస్తున్న బడ్జెట్ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలో నాశనం చేస్తున్నాయని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం వికారాబాద్ పట్టణంలోని శ్రీ వివేక వాణి విద్యాలయంలో ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఎన్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర స్పోక్స్ పర్సన్ సి.రామచంద్రయ్య, రాష్ట్ర కోర్ కమిటీ మెంబర్ ఎం నాగయ్య ల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయ శిక్షణ పొంది నిరుద్యోగులుగా ఉండకుండా ఏదో పాఠశాలను ఏర్పాటు చేసుకొని జీవనోపాధి పొందుతు ఇంకా కొంతమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తూ కొనసాగుతున్న బడ్జెట్ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలు నాశనం చేస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో 11 వేలకు పైగా ప్రైవేట్ పాఠశాలలను నడుస్తున్నాయని అందులో 9000 పాఠశాలలో బడ్జెట్ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. ఈ పాఠశాలలో 4 లక్షలకు పైగా బోధన సిబ్బంది తో పాటు బోధనేతర సిబ్బంది ఉపాధి పొందుతున్నారని అన్నారు. 32 లక్షలకు పైగా మంది విద్యార్థులకు విద్య ను అందిస్తున్న బడ్జెట్ పాఠశాలల్లో అనగా 5000 నుంచి 25 వేల వరకు ఫీజు ఉంటుందని ఈ ఫీజు తోనే నాణ్యమైన విద్యను బడ్జెట్ పాఠశాలలో అందిస్తూ విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నారని చెప్పారు. ట్రా స్మా ఆధ్వర్యంలో గత 35 సంవత్సరాల నుండి ఉపాధ్యాయులకు నాణ్యమైన శిక్షణ ఇచ్చి విద్యార్థుల అభివృద్ధికి పాటుపడుతున్నారని విద్యార్థులకు క్రీడా సంస్కృతి కార్యక్రమాలకు శిక్షణ ఇచ్చి జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయి అన్నిటిలోనూ ముందంజలో బడ్జెట్ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. బడ్జెట్ పాఠశాల లు రాష్ట్ర అక్షరాస్యతలో 55 శాతం కు పైగా అక్షరాభ్యాసం చేస్తున్నది బడ్జెట్ పాఠశాలలే అన్నారు. రాష్ట్ర కోర్ కమిటీ మెంబర్ ఎం నాగయ్య మాట్లాడుతూ రాష్ట్ర ట్రస్మా ఆధ్వర్యంలో గత 35 సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు ప్రత్యేకమైన శిక్షణ ఇచ్చి విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్నది విద్యార్థులకు అన్ని రంగాలలో అనగా సాంస్కృతిక క్రీడా రంగాలలో శిక్షణ ఇచ్చి జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో ముందంజలో నడిపిస్తున్నా పాఠశాలల కోరికలు నెరవేర్చేందుకు ప్రభుత్వం ఆలోచించాలని

అన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు డి సి ఈ బి ఫీజు ఒకే విధంగా ఉండాలి. పాఠశాల యజమానులకు పాఠశాల సిబ్బందికి 10 లక్షల ఉచిత బీమా సౌకర్యంకల్పించాలి, విద్యుత్ బిల్లులో రాయితీ ఇవ్వాలి, బడ్జెట్ పాఠశాలల స్థాయిని బట్టి రుణ సౌకర్యం కల్పించాలీ పై సౌకర్యాలను ప్రభుత్వం ఆలోచించాలని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం నాయకులు కోరారు. ఈ కా ర్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్.వెంకట్రెడ్డి, కార్యదర్శి ప్రశాంత్, కోశాధికారి ప్రకాష్, వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు సి. చంద్రశేఖర్, కార్యదర్శి బస్వరాజ్, తాండూర్ పట్టణ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, కార్యదర్శి మోహన్ గౌడ్, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎం.లూయిస్, జిల్లా కన్వీనర్ సి.వేణుగోపాల్ రావు, సభ్యులు అజారుద్దీన్, బాబురావు, సుధీర్, విక్రమ్ రెడ్డి, తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ తయారీ ప్రయాణం లో డిజిటల్ లోకి పరివర్తనపై నాయకత్వ సమావేశం

శేరిలింగంపల్లి,మే23 ప్రజా జ్యోతి):

ఇంజనీరింగ్ తయారీలో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌ను నావిగేట్ చేయడంపై పూర్తి-రోజు లీడర్‌షిప్ సమ్మిట్ శుక్రవారం



నగరంలోని హెచ్ఐసిసిలో జరుగుతుంది. డి ఎక్స్ ఈ ఎం 24 పేరుతో, ఇది ప్రోడక్ట్ లైఫ్‌సైకిల్ మేనేజ్‌మెంట్ ఎంటర్‌ప్రైజ్ సాఫ్ట్‌వేర్ సర్వీసెస్‌లో ప్రత్యేకత కలిగిన హైదరాబాద్‌కు చెందిన ప్లూరల్ టెక్నాలజీ దీనిని నిర్వహించనుంది. ఇంజనీరింగ్ తయారీ రంగాలలో డిజిటల్ టెక్నాలజీల పరివర్తన సంభావ్యతను పరిశోధించడం,ఈ పురోగతులను స్వీకరించడం వృద్ధి, ఆవిష్కరణ మరియు సుస్థిరతను ఎలా నడిపించగలదో విశ్లేషించడం ఈ శిఖరాగ్ర లక్ష్యం.డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ సీఈవో దీపక్ సప్రా ప్రారంభోపన్యాసం చేస్తారు. మిస్టర్ పీటర్ బిలెల్లో, సీఈవో ప్రెసిడెంట్, సిఐఎం డేటా డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌పై కీలక ప్రసంగం చేస్తారు. వక్తలిద్దరూ పరిశ్రమకు చెందిన ప్రముఖ నాయకులు.ఒక ప్యానెల్ చర్చను డాక్టర్ రాంగోపాల్ ఎన్ సి, టెక్నాలజీ %డ% ఇన్నోవేషన్ డైరెక్టర్, స్పాంటెక్ ఇంజనీర్లు, ఎమిరేట్ ఐడి మాజీ ప్రోగ్రామ్ డైరెక్టర్ ప్రభుత్వం కోసం పెద్ద ఎత్తున డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రాజెక్ట్‌లకు నాయకత్వం వహించిన ఆయన నిర్వహిస్తారు . ఇదే ప్యానెలిస్ట్‌లలో యు ఐ పాత్‌లోని ఏపీ ఏసి హెడ్ సుధాకర్ రావుబీ డాక్టర్ రాజారామ్ అయ్యర్,విపి, లారాస్ ల్యాబ్స్‌బీ శివ కుమార్ రాచకొండ, జెటాటెక్ గ్రూప్ ప్రెసిడెంట్‌బీ ధన్‌రాజ్ తిరుమల, సి జి ఐ సిమ్యులేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు %డ% సీఈవో ఉన్నారు.ఇతర ముఖ్యమైన సెషన్‌లలో ఈ ఎస్ జి(పర్యావరణ, సామాజిక %డ% పాలన)పై చర్చలు, డిజిటల్ టెక్నాలజీల విస్తరణ, సవాళ్లు మరియు కేస్ స్టడీస్‌పై దృష్టి సారించిన సాంకేతిక సెషన్‌లు ఉంటాయి. లారాస్ ల్యాబ్స్, డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్, గ్రాన్యూల్స్, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్, ఐకెపి, క్వాల్‌కామ్, క్యారియర్ టెక్నాలజీస్ మొదలైన అనేక మంది నాయకులు మరియు ప్రతినిధులు 150 మంది ప్రతినిధులు ఈ సమ్మిట్‌లో పాల్గొంటారు.

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ ఉధ్యక్షులుగా కల్పన ఏకాంత గౌడ్

శేరిలింగంపల్లి,మే23 (ప్రజాజ్యోతి):

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ (డీసీసీ) ఉపాధ్యక్షులుగా కల్పన ఏకాంత్ గౌడ్.ఎలాల ఈశ్వరయ్య,జనరల్ సెక్రటరీగా సురరం ముత్యం రెడ్డి ని నియమించిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు.చల్లా నర్సింహ్మారెడ్డి. గురువారం శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి వారి చేతుల మీదుగా నియామక పత్రాలను అందుకున్నారు.అనంతరం వారిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి,పిసిసి అధ్యక్షులు ఏ.రేవంత్ రెడ్డి కి,ప్రభుత్వ సలహాదారులు .వేం నరేందర్ రెడ్డి కి,టిపిసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కి ,డిసీసీ అధ్యక్షులు రంగారెడ్డి జిల్లా అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ గౌరవ చల్లా నర్సింహ్మారెడ్డి కి శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ కి తమ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ జీహెచ్ఎంసీ లేబర్ సెల్ చైర్మన్, శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి ,టిపిసిసి జిహెచ్ఎంసి వైస్ చైర్మన్ బి.కృష్ణ ముదిరాజ్,రంగారెడ్డి జిల్లా చైర్మన్,వీరేందర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,సౌందర్యరాజన్ తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

వికారాబాద్ ప్రతినిధి, మే 23ప్రజా జ్యోతి):

జిల్లాలో ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం తన చాంబర్ లో సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో అయన

మాట్లాడుతూ, జిల్లాలో జరిగే సప్లిమెంటరీ పదవ తరగతి పరీక్షలు అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 25 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎండా కాలం దృష్ట్యా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమయానుకూలంగా బస్సులు నడపాలని ఆర్టీసి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా విద్యుత్తు సరఫరా నిరంత రాయంగా ఉండేటట్లుగా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచిం చారు. విద్యార్థులకు తగిన వైద్య సదుపాయాలు కల్పించాల్సిందిగా వైద్య శాఖ అధికారులకు సూచించారు. జూన్ 3వ తేదీ నుండి జూన్ 11 వరకు వరకు జరిగే ఈ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాల న్నారు. ఈ సమావేశంలో డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి రేణుకా దేవి, ట్రాన్స్పోర్ట్ అధికారి జోసెఫ్, మిషన్ భగీరథ ఇఇ బాబు శ్రీనివాస్ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రైలు ప్రయాణం కోసం 'మేక్ మై ట్రిప్' ప్రోత్సాహ ఫీచర్స్

హైదరాబాద్, మే 23 (ప్రజా జ్యోతి) :

భారతీయ రైల్వేలతో ప్రతి ప్రయాణ అనుభవాన్ని పెంచే ప్రయత్నంలో భాగంగా భారత దేశపు ప్రముఖ ఆన్ లైన్ ప్రయాణ కంపెనీ టెక్- మేక్ మై ట్రిప్ ప్రతి రైలు ప్రయాణాన్ని మెరుగు పరచడంతో పాటు సాధారణ వినియోగదారుకు సమస్య కలిగించే అంశాలను పరిష్కరించడానికి ప్రోత్సాహక ఫీచర్స్ ను ప్రకటించినట్లు మేక్ మై ట్రిప్ గ్రూప్ సీఈఓ, సహ-స్థాపకులు రాజేష్ మగోవ్ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొదటిసారిగా మేక్ మైన ట్రిప్ రైళ్లపై సీట్ లాక్ ఫీచర్స్ ప్రవేశపెట్టిందన్నారు. ఇది టిక్కెట్ ధరలో కేవలం 25 శాతం అదనంగా చెల్లించి నిర్ధారిత టిక్కెట్స్ పొందవచ్చన్నారు. దీనిని

make my trip

ప్రయాణానికి 24 గంటలకు ముందు చెల్లించవలసిందిగా రిమైండర్ సౌలభ్యం కూడా లభిస్తుందన్నారు. కనక్టెడ్ ట్రావెల్ ఫీచర్ ద్వారా నిరంతరంగా బస్సు, రైలు ప్రయాణాలను కలుపుతూ మొత్తం ప్రయాణ వ్యవధి, లేఓవర్ సమయాన్ని పరిగణన చేస్తూ బహుళ కలయికలను అందిస్తూ దీనిని పరిష్కరించిందని అన్నారు. మరొక కీలకమైన రూట్ ఎక్స్ టెన్షన్ అసిస్టెన్స్ ఫీచర్ అందుబాటులోకి తెచ్చామన్నారు. నిర్ధారిత టిక్కెట్స్ కోసం బుక్కింగ్ విండో ట్రిప్ కు ముందు 120 రోజులకు తెరవబడుతుందని అన్నారు. తరచుగా ప్రయాణికులకు వెయిట్ లిస్ట్ టిక్కెట్స్ లభిస్తాయని, ఇది ప్రత్యేకించి తమ ప్రణాళికల గురించి ముందు నుండి అనిశ్చితంగా ఉండి, పూర్తి మొత్తాన్ని ముందస్తుగా చెల్లించకూడదని ప్రాధాన్యతనిచ్చే సమూహ ప్రయాణికులకు ప్రధానమైన సవాలుగా మారిందన్నారు.

చందానగర్ సర్కిల్లో భారీగా సెల్లార్ తవ్వకాలు

వర్షాకాలం వస్తుంది తస్మాత్ జాగ్రత్త

శేరిలింగంపల్లి, మే23 (ప్రజాజ్యోతి):

చందానగర్ సర్కిల్ లో జోరుగా సెల్లర్ ల తవ్వకం పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు.ఏదైనా ప్రమాదాలు జరిగితేనే హడావుడి చేస్తారే తప్ప ముందు జాగ్రత్తగా ఏ చర్యలు చేపట్టారని ఇక్కడి ప్రజలు

తెలుపుతున్నారు.చందానగర్ సర్కిల్ పరిధిలోని చందానగర్ డివిజన్ లో అమీన్ పూర్ వెళ్లే ప్రధాన రహదారిలో కాన్ క్యూర్ ఉమెన్స్ బాంటియా పక్కకు గత రెండు మూడు రోజుల నుండి జోరుగా లోతుగా సెల్లార్ గుంత తీస్తున్నారు.అయితే పక్కనే ఆనుకొని అయిదు అంతస్తుల భవనము ఉన్నది వచ్చేది వర్షాకాలం జరగరని ప్రమాదం జరుగుతే వందలాదిమందికి ప్రమాదం జరిగే అవకాశం ఎంతైనా ఉంది. కావున అధికారులు సెల్లార్ల దగ్గర పరిశీలించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఇక్కడి ప్రజలు తెలుపుతున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా వెంటనే ఇట్టి సెల్లార్ గుంతను తవ్వడం నిలిపివేసి గుంతను పూడ్చివేయగలరని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.ప్రతి సంవత్సరం జిహెచ్ఎంసి అధికారుల విధుల పట్ల నిర్లక్ష్యం కారణంగా ఇలాగే ప్రజలు ఎంతో ఇబ్బందులు పాలవుతున్నారు. గత సంవత్సరం నల్లగండ్లలో ఎంతో ఇబ్బంది జరిగింది. అంతకుముందు సంవత్సరం చందానగర్ డివిజన్లోని దీప్తి శ్రీనగర్ పక్కకు హైవే కు ఆనుకొని ఉన్న ప్లాటు యజమాని సెల్లార్ గుంత తీయగా ప్రజలకు ఎంతో ఇబ్బంది జరిగింది.జిహెచ్ఎంసి కి ఎంతో ఖర్చు ఎందుకంటే పక్కనే ఉన్న బిల్డింగ్లు క్రాకులు వచ్చి అందులో ఉన్న ప్రజలను ఖాళీ చేయించి వారికి అకామిడేషన్ ఏర్పాటు చేసి పాపం వారందరూ ఇల్లును విడిచి వేరే ఇంట్లో ఉండి ఎన్నో బాధలకు ఓర్చుకున్నారు. జిహెచ్ఎంసి అధికారులు ఇలా ఒక నెల ముందే అప్రమత్తమై సెల్లార్ గుంతలను నిలిపివేసినచో ఏ లాంటి ప్రమాదాలు ఎరుగవని స్థానికులు తెలిపారు.

ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఎలాంటి రెకమండేషన్లకు తలోగ్గా కుండా అవినీతికి పాల్పడకుండా వెంటనే సెల్లార్ గుంతలను నిలిపివేయాలని ప్రజల కోసం ప్రజల పక్షాన డిమాండ్ చేస్తున్నాను.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

ఎల్లారెడ్డిపేట, మే 23 ప్రజా జ్యోతి:- బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో రైతులకు చేసింది ఏమీ లేదని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నర్సయ్య , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డిలు అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. సద్ది లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మేము అధికారంలో ఉన్న పది సంవత్సరాల లో తప్పు చేసినాం ప్రజలారా రైతులారా మమ్ముల్ని మన్నించండి అని బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ప్రజల్లోకి వెళ్లిన నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బిఆర్ఎస్ పార్టీ వాళ్లు దగ్ధం చేసినంత మాత్రాన ఏమీ సాధించేది ఏమీలేదన్నారు. రైతులకు విడుతలవారీగా 500 రూపాయల బోనస్ ఇస్తామని మాట ఇచ్చారని తప్పకుండ ఇవ్వడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి మాకు పుట్టగతులు లేకుండా చేస్తున్నాడని ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నాడనే ఉద్దేశంతోనే బిఆర్ ఎస్ వాళ్లు ఆందోళనకు దిగుతున్నారనేది ప్రజలు గమనిస్తున్నారన్నారు, దోమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండలంలోని బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ గేటు ఎదురుగా ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను అకారణంగా దగ్ధం చేశారని రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆరు నెలల కాలంలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ముందుకు సాగుతుందన్నారు. సన్నవడ్లను ఎవరైతే రైతు సాగు చేస్తారో వాళ్లను ప్రోత్సహించాలని ఉద్దేశంతోనే ముందుగా రైతులకుకిచ్చిన హామీని నెవేర్చడానికీ సన్నవడ్లకు 500 బోనస్ అని ముఖ్యమంత్రి ప్రకటించడం జరిగిందన్నారు. అదేవిధంగా గురుకుల పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలలో , రేషన్ షాపులలో సన్న బియ్యం ప్రవేశపెట్టాలని ఉద్దేశంతోనే విడతల వారిగా బోనస్ 500 రూపాయలు ముఖ్యమంత్రి ఇస్తామని అనడం జరిగిందన్నారు. ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క స్పష్టమైన వివరణ ఇచ్చినప్పటికీ బిఆర్ ఎస్ పార్టీ నాయకుల తొందరపాటు చర్యల వల్ల అధికారం కోల్పోయి మతిభ్రమించి పిచ్చి చేష్టలు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. అందుకే సన్న లకు 500 రూపాయల బోనస్ ప్రకటించడం జరిగిందని దాన్ని పట్టుకొని సన్నబియ్యం ఇయ్యరట, దొడ్డు బియ్యం ఇయ్యరట అంటూ బిఆర్ ఎస్ వాళ్లు రోడ్లమీద రేవేంత్ రెడ్డి దిష్టి బొమ్మలు దగ్ధం చేస్తే మీ పరువే పోతుంది తప్పా మాకు జరిగేది ఏమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, కొత్తపెల్లి దేవయ్య, పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు నాయకులు గంట బుచ్చాగౌడ్ , బానోతు రాజు నాయక్ ,సూడిది రాజేందర్, బండారి బాల్ రెడ్డి, నంది కిషన్, ఎడ్ల రాజ్ కుమార్, దుమాల మాజీ ఎంపీటీసీ బాలకిషన్ గౌడ్ , ఇమామ్, గంట వెంకటేష్ గౌడ్ , గుర్రపు రాములు , ఎండి ఇలియాస్, వివిధ గ్రామశాఖల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

ప్రపంచ శాంతి కోసం పరితపించిన మహోన్నత వ్యక్తి బుద్ధుడు

గోదావరిఖని, మే 23 (ప్రజా జ్యోతి) ప్రపంచ శాంతి కోసం పరితపించిన మహోన్నత వ్యక్తి గౌతమ బుద్ధుడు అని పలువురు నాయకులు అన్నారు.వైశాఖ బుద్ధ పూర్ణిమ పురస్కరించుకొని గురువారం గోదావరిఖని లో గౌతమ బుద్ధుడి 2568వ జయంతి ఘనంగా నిర్వహించారు. స్థానిక తెలంగాణ అంబేద్కర్ ట్రస్ట్ భవన్ లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కిష్టయ్య, జిల్లా కో కన్వీనర్ దుబాసి బొందయ్య హాజరై గౌతమ బుద్ధుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బుద్ధుడు కుటుంబ బాంధవ్యాలను కూడా పక్కనపెట్టి ప్రపంచ ప్రజల సంక్షేమం,శాంతి కోసం బౌద్ధ ధర్మాన్ని బోధించారని అన్నారు.ప్రపంచ తొలి సామాజిక కరుణామూర్తి గౌతమ బుద్ధుడు అని అన్నారు.బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితాన్ని ప్రభావితం చేసిన మహనీయుడన్నారు, ప్రపంచ మానవాళి దుఃఖానికి కారణం కోరికే లేనని, కోరికలను అదుపులో ఉంచుకున్నప్పుడే మనిషికి ప్రశాంతత ఉంటుందని చాటిచెప్పారని తెలిపారు.ప్రపంచ శాంతి కోసం ప్రతి ఒక్కరు పాటు పాడాలని గౌతమ బుద్ధుడు కోరారు అని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు,రవికుమార్, నవీన్ పాల్గొన్నారు.

బీసీల లెక్కలు తేల్చాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించండి

– ఎన్నం ప్రకాష్, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు

ప్రజాజ్యోతి,కరీంనగర్ బ్యూరో: బీసీల లెక్కలు తేల్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్ డిమాండ్ చేశారు. గురువారం కరీంనగర్ లోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోందని కుల గణన చేయకుండ బీసీలకు రిజర్వేషన్లు పెంచకుండ ఆ నిర్ణయం తీసుకోవద్దని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో లో సమగ్ర కుల గణన చేపడుతామని చెప్పి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత జిఓ 26 ను విడుదల చేసిందని గుర్తు చేశారు.ప్రస్తుతం ఎన్నికల ప్రక్రియ ముగిసినందున జిఓ 26 ప్రకారం తక్షణమే కుల గణన చేయాలని ,ఆ తరువాతే గ్రామ పంచాయతీ, మండల మరియు జిల్లా పరిషత్ ఎన్నికలు నిర్వహించాలని కోరారు. బీసీల లెక్కలు తీసే వరకు స్థానిక సంస్థల ఎన్నికల ఊసేత్తవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నావారు రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకూరు రవీందర్, రాష్ట్ర కార్యదర్శి కోడూరి పర్శరాం గౌడ్, జిల్లా అధ్యక్షుడు నాగుల కనుకయ్య గౌడ్, కార్యనిర్వహక అధ్యక్షుడు రాచమల్లు రాజు, ప్రధానకార్యదర్శి దొగ్గాలి శ్రీధర్, విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ చారి, కైతోజు బ్రమ్మచారి, బోయిని ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టు అంజన్న ముడుపు విప్పి మొక్కు చెల్లించుకున్న హరీష్ రావు

మల్యాల, మే 23 (ప్రజా జ్యోతి) మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామిని గురువారం మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు దర్శించుకుని ఆంజనేయ స్వామికి కట్టిన ముడుపు విప్పి మొక్కు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో విజయం కోసం హరీష్ రావు ఆంజనేయ స్వామికి ముడుపు కట్టారు ఎన్నికల్లో విజయం సాధించడంతో మొక్కు చెల్లింపు కోసం బుధవారం రాత్రి కొండగట్టు చేరుకున్న హరీష్ రావు అక్కడే బస్సు చేసి గురువారం ఉదయం ముడుపు విప్పి స్వామివారి మొక్కు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, జెడ్పిటిసి కొండపలకల రామ్మోహన్రావు, మాజీ సర్పంచ్ని తిరుపతి రెడ్డి,ముఖ్య నాయకులు కార్యకర్తలు,ఆలయ ప్రధాన అర్చకులు జితేంద్ర స్వామి,ఉప ప్రధాన అర్చకులు చిరంజీవి స్వామి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాట్నపల్లి ధనలక్ష్మి రైస్ మిల్లులో ధాన్యం దిగుమతి, గోదాంలను పరిశీలించిన

అదనపు కలెక్టర్ జివి శ్యామ్ ప్రసాద్ లాల్

సుల్తానాబాద్ మే 23 (ప్రజా జ్యోతి) జిల్లాలో ధాన్యం కొనుగోలు, తరలింపు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు.సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలోని ధనలక్ష్మి రైస్ మిల్లులో ధాన్యం దిగుమతి, గోదాంలను పరిశీలించి, ఎప్పటికప్పుడు ధాన్యం దిగుమతి వెంట వెంటనే పూర్తి చేసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోత విధించడానికి వీల్లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్, రైస్ మిల్లర్లు,రైతులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆముదాల పల్లె వాసుకి తలకు తీవ్ర గాయం

శంకరపట్నం, మే 23 (ప్రజా జ్యోతి) కారు బైక్ ఢీకొని ఆముదాల పల్లె గ్రామానికి చెందిన పుట్టపాక సమ్మయ్య 47 ఆముదాల పల్లె అంబేద్కర్ భవనం దగ్గర కారు బైకు ఢీకొట్టగా ప్రమాదం జరిగింది స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం ఆముదాలపల్లి గ్రామానికి చెందిన పుట్టపాక సమ్మయ్య 47 తన వ్యక్తిగత అవసరాల కోసం బయటకు వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరగడంతో స్థానికులు 108 కు ఫోన్ చేయడంతో 108 సిబ్బంది ఈఎంటి సతీష్ రెడ్డి పైలట్ కాజా అఖిల్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గురి అయిన వ్యక్తిని అంబులెన్స్ లో ప్రథమ చికిత్స అందిస్తూ కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. ఈఎంటి సతీష్ రెడ్డి పైలట్ కాజా అఖిల్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గురి అయిన వ్యక్తిని అంబులెన్స్ లో ప్రథమ చికిత్స అందిస్తూ కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు.

అందరి దృష్టి లోకసభ ఎన్నికల కౌంటింగ్ పైనే
అసలు ఈ ఓట్లను ఎలా లెక్కిస్తారు.? రౌండ్‌లను ఎలా నిర్ణయిస్తారు..?

శంకరపట్నం, మే 23(ప్రజా జ్యోతి) ఎన్నికల కౌంటింగ్‌కు పకడ్బంధీ ఏర్పాట్లు చేసింది ఎన్నికల సంఘం. చీమచిటుక్కుమన్నా సరే ఇట్టే పసిగట్టేలా మూడెంచల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు సహా కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులతో హై సెక్యూరిటీ కొనసాగుతోంది. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్‌రూమ్‌ల లోపల, బయట సీసీ కెమెరాలు అమర్చి ప్రత్యేక నిఘా ఉంచారు. స్ట్రాంగ్ రూంలోకి వెళ్లేందుకు ఓకే ఎంట్రీ, ఎగ్జిట్ ఉండేలా ఏర్పాట్లు చేయడంతోపాటు స్ట్రాంగ్ రూంకు డబుల్ లాక్ సిస్టమ్ పెట్టారు. అంతేకాదు, కౌంటింగ్‌కు సంబంధించి తెలంగాణవ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.అయితే ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత అధికారులు ఓట్ల లెక్కింపులో ప్రతీ అంశాన్ని చాలా జాగ్రత్తగా పరిశీలిస్తారు. ఎన్నికల సంఘం నిబంధన మేరకు ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు షురూ అవుతుంది. కానీ దీనికోసం ముందు నుంచే కసరత్తు జరుగుతుంది. లెక్కింపునకు 4 గంటలకు ముందు అధికారులు తమ పనుల్లో నిమగ్నమవుతారు. సిబ్బంది తమకు కేటాయించిన లెక్కింపు కేంద్రాలకు ఉదయం 4 గంటలకు వెళ్లాలి. 5 గంటలకు వారికి లెక్కింపు చేయాల్సిన టేబుల్స్ చూపిస్తారు. సంబంధిత నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సిబ్బందితో ప్రమాణం కూడా చేయిస్తారు. లెక్కింపులో గోప్యత పాటిస్తామని వారు చెబుతారు. 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు మొదలవుతుంది. గం. 8.30ల వరకూ ఇది కంటిన్యూ అవుతుంది. పోస్టల్ ఓట్లు ఎక్కువ ఉండి సమయం పడితే ఆ లెక్కింపు కొనసాగిస్తూనే ఈవీఎంల ఓట్ల లెక్కింపు కూడా చేస్తారు. ఒక నిమిషానికి 3 పోస్టల్ బ్యాలెట్‌లు లెక్కిస్తారని అంచనాగా ఉంది. రౌండ్లను ఎలా నిర్ణయిస్తారు..?నియోజకవర్గాల్లో పోలింగ్ కేంద్రాలను, వాటి పరిధిలో పోలైన ఓట్లు ప్రాతిపాదికన ఎన్ని రౌండ్‌లు కావాలో నిర్ణయం తీసుకుంటారు. ఒక్కో రౌండ్‌కు 30 నిమిషాల సమయం వరకూ పడుతుంది. 14 %-% 15 టేబుళ్లపై లెక్కింపు చేస్తారు. ఒకసారి మొత్తం టేబుళ్లపై ఉన్న %జుఎవీ%ల లెక్కింపు పూర్తయితే ఒక రౌండ్ పూర్తయినట్టుగా నిర్ధారిస్తారు.వి వి ప్యాట్ స్లిప్పుల లెక్కింపు ఎలా?ఓటింగ్ పట్ల విశ్వాసాన్ని మెరుగుపరచడానికి 2013లో ఓటర్ వెరిఫైడ్ పేపర్ ఆడిట్ ట్రైల్ (%ఎవూూ%) సిస్టమ్‌ని %జుఎవీ%లకు జోడించారు. %ఎవూూ% సిస్టమ్ అభ్యర్థి పేరు, ఎన్నికల చిహ్నాన్ని కలిగి ఉన్న ప్రింటెడ్ పేపర్ స్లిప్‌ను రూపొందిస్తుంది. ఈవీఎంల లెక్కింపు పూర్తయిన అనంతరం వీవీప్యాట్‌ల స్లిప్పుల లెక్కిస్తారు. నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల నెంబర్స్‌ను చీటీలపై రాసి లాటరీ తీస్తారు. ఏయే వీవీ ప్యాట్ స్లిప్పులు లెక్కించాలో లాటరీ ద్వారా నిర్ణయం తీసుకుంటారు. ఈవీఎంల లెక్కింపులో వచ్చిన ఒట్లు %ఎవూూ%ల స్లిప్‌ల ఓట్లను చూస్తారు. ఏదైనా వ్యత్యాసం ఉంటే మళ్లీ స్లిప్పులను రెండోసారి లెక్కపెడతారు. ఇలా మూడు సార్లు చేస్తారు. అప్పటికీ తేడా వస్తే స్లిప్పులలోని లెక్కనే పరిగణనలోకి వెళ్తుంది. అయితే ఇక్కడ గమనించాల్సింది ఏంటంటే.. ఈవీఎంల లెక్కింపుతో అనధికారికంగా ఎవరికి ఎన్ని ఓట్లు వచ్చాయో అర్థమవుతుంది. కానీ వీవీప్యాట్ స్లిప్పుల లెక్కింపు పూర్తయ్యే దాకా అధికారికంగా ప్రకటించడం అనేది ఉండదు.ఎన్నికల్లో ఒక రౌండ్ ఫలితాలు ఈసీ అధికారికంగా ప్రకటించాలంటే 30 నుంచి 45 నిమిషాల సమయం పడుతుంది. రౌండ్ పూర్తి అయిన తర్వాత అన్ని పార్టీలు, స్వతంత్ర అభ్యర్థుల కౌంటింగ్ ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలి. మైక్రో అబ్జార్వర్, కేంద్ర ఎన్నికల పరిశీలకుల సంతకాలు చేయాలి. ఆ తర్వాత ఏవైనా ఈవీఎంలలోని ఓట్లను ఎన్నికల పరిశీలకుడు ఫలితాల రికార్డులతో పరిశీలిస్తారు. ఈవీఎంలలో వచ్చిన ఓట్లు, వీవీ ప్యాట్లలో వచ్చిన ఓట్లు సరిపోవాలి. ఆ తర్వాత ఏజెంట్లు ఎవరికి అభ్యంతరం లేదని చెప్పిన తర్వాత ఆర్వో రౌండ్ ఫలితాలు అధికారికంగా ప్రకటిస్తారు. ఈ ప్రక్రియలో ఏదైనా అభ్యంతరం ఉంటే ఓట్ల లెక్కింపు చాలా ఆలస్యం అవుతుంది.ఓట్ల లెక్కింపు ఇలా%ొ%ఒకో ఈవీఎంలో వెయ్యి నుంచి 1200 ఓటు ఉంటాయి.రౌండ్ కి 14టేబుల్స్ మీద.. అంటే 14,000 నుంచి 15,000 ఓట్లు తెలుస్తాయి.లక్ష ఓటర్లు ఉంటే 8 నుంచి 10 రౌండ్లలో ఫలితం వస్తుంది.రెండు లక్షలు ఉంటే 16లేదా 20 రౌండ్లలో ఫలితం వెలువడుతుంది.భీమిలి, గాజువాక లాంటి మూడు లక్షల ఓట్లు ఓటర్లు ఉన్న చోట 24 రౌండ్లు ఉండచ్చు.ఓట్ల లెక్కింపు బాధ్యత ఎవరిది?ఒక నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణకు రిటర్నింగ్ అధికారి బాధ్యత వహిస్తారు. ఇందులో ఓట్ల లెక్కింపు కూడా ఉంటుంది. రిటర్నింగ్ అధికారి ప్రభుత్వ అధికారి లేదా రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి ప్రతి నియోజకవర్గానికి భారత ఎన్నికల సంఘం చేత నామినేట్ చేయబడిన స్థానిక అధికారి అయి ఉంటారు.కౌంటింగ్ ఎక్కడ జరుగుతుంది? పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి ఓట్లను లెక్కించే స్థలాన్ని రిటర్నింగ్ అధికారి నిర్ణయిస్తారు. కౌంటింగ్ తేదీ, సమయం కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా నిర్ణయించడం జరుగుతుంది. ఆదర్శవంతంగా ఒక నియోజకవర్గానికి సంబంధించిన ఓట్ల లెక్కింపును ఒకే చోట చేయాలి. నియోజకవర్గంలోని రిటర్నింగ్ అధికారి ప్రధాన కార్యాలయంలో చేయాలి. ఇది రిటర్నింగ్ అధికారి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించాల్సి ఉంటుంది. అయితే, ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గంలో సరాసరి 7 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉంటాయి. ఈ పరిస్థితిలో రిటర్నింగ్ అధికారి ప్రత్యక్ష పర్యవేక్షణలో వివిధ అసెంబ్లీ సెగ్మెంట్‌లకు ఒకే చోట కానీ, వేర్వేరు స్థానాల్లో కానీ లెక్కింపు జరుగుతుంది.

భూ విషయంలో బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి రిమాండ్

– వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి

వేములవాడ, మే 23, (ప్రజాజ్యోతి): భూమి విషయంలో బెదిరింపులకు పాల్పడ్డ ఇనుగంటి శ్రావణ్ రావుని కోనరావుపేట పోలీసులు గురువారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం 2022వ సంవత్సరంలో వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామానికి చెందిన కొంపల్లి విజయ్ కి కోనరావుపేట మండల కేంద్రంలో ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామానికి చెందిన మంత్రి రఘు తమ కబ్జాలో లేని 24 గుంటల భూమిని తమదిగా నమ్మించి 20 లక్షల రూపాయలతో రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. తదుపరి భూమి హద్దుల విషయమై అడుగగా, మంత్రి రఘు నేను మాజీ నక్సలైట్ అని, మరొకసారి డబ్బుల విషయమై ఇబ్బందులకు గురిచేస్తే చంపివేస్తానని విజయ్ ని బెదిరిశ%పులకు పాల్పడడం జరిగిందన్నారు. బాధితుడి పిర్యాదు మేరకు రఘుని గతంలో కొనరావుపేట్ పోలీసులు రిమాండ్ కి తరలించడం జరిగిందని గుర్తు చేశారు. ఇదిలావుంటే రఘుకి సహకరించిన ఇనుగంటి శ్రావణ్ రావు బాడితుడు విజయ్ పై బెదరింపులకు పాల్పడగా, విజయ పిర్యాదు మేరకు ఇనుగంటి శ్రావణ్‌ను రిమాండ్ చేసినట్లు తెలిపారు. ఎవరయినా శ్రావణ్ చేతిలో మోసపోయినట్లైయితే తమను సంప్రదించాలని డిఎస్పి తెలిపారు.

క్రీడాకారులకు పండ్ల పంపిణీ

– యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్

ఇల్లంతకుంట మే 23 (ప్రజా జ్యోతి)మండల కేంద్రంలో ఇల్లంతకుంట స్పోర్ట్స్ క్లబ్ వారు నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్ సందర్శించి క్రీడాకారులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా క్రికెట్, కబడ్డీ లాంటి ఆటలు నేర్పిస్తున్న స్పోర్ట్స్ క్లబ్ వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎర్రోజు సంతోష్,నిర్వహకులు శివరాం,కీసరి బాబు, మామిడి శ్రీను,మోజెష్, జనార్దన్, వెంకటేష్, నవీన్, నిఖిల్, ముకేశ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

- నరాలకు, గుండె జబ్బులకు, ఛాతీ నొప్పులకు పరీక్షలు
- వైద్య శిబిరాన్ని నియోగించుకున్న 400మంది

జమ్మికుంట, మే23(ప్రజా జ్యోతి): కమలపూర్ మండలంలోని మర్రిపల్లి గూడెం గ్రామంలో జమ్మికుంట పట్టణానికి చెందిన అమృత హాస్పిటల్, ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గురువారం మర్రిపల్లి గూడెం లో ఏర్పాటు చేసిన శిబిరంలో సుమారుగా 400 ల మంది రోగులకు నరాలకు,గుండె జబ్బులకు, ఛాతీ నొప్పులకు,ఇతర జనరల్ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి సుమారుగా 80వేల రూపాయల విలువగల మందుల ఉచితంగా పంపిణీ చేసినట్లు అమృత హాస్పిటల్, ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ నిర్వాహకులు ఎల్క దేవేందర్ రెడ్డి తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో సూపర్ స్పెషలిటీ వైద్యులు డాక్టర్ భావనా రెడ్డి నరాల వైద్య నిపుణులు, డాక్టర్ ప్రశాంత్ రెడ్డి గుండె వైద్య నిపుణులు, డాక్టర్ శ్రీనివాస్ జనరల్ ఫిజిషియన్, డాక్టర్ విజేత రెడ్డి ఛాతి వైద్య నిపుణులు రోగులకు అవసరం అయిన వైద్య పరీక్షలు చేసి వారికి మందులు అందించినట్లు తెలిపారు..గతంలో కూడా వీణవంక, జమ్మికుంట, ఇల్లందకుంట మండలలలోని పలు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి రోగులకు అండగా నిలిచామని అన్నారు..రాబోయే రోజుల్లో కూడా మిగతా గ్రామాల్లో కూడా వైద్య శిబిరం ఏర్పాటు చేసి వారికి వైద్య సేవలు అందిస్తామని అన్నారు..వైద్య శిబిరానికి సహకరించిన గ్రామ పంచాయితీ అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అమృత హాస్పిటల్, ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ వైద్య సేవలకు మర్రిపెల్లిగూడెం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ డాక్టర్లకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

రైతు రమణయ్య మృతి పట్ల సంతాపం తెలిపిన కొత్వాల

పాల్వంచ, మే 23, ప్రజాజ్యోతి :
పాల్వంచ మండల పరిధిలోని దంతెలబోర గ్రామ రైతు ఎల్లంకి రమణయ్య అనారోగ్యంతో మరణించారు. గురువారం దంతెలబోరలోని ఆయన స్వగృహంలో భౌతిక కాయానికి డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు

కొత్వాల శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, కిసాన్ సెల్ కన్వీనర్ మెంటం రాము, పోలెబోయిన కన్నయ్య, బానోత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాల పై ఎక్సైజ్ అధికారులు మెరుపు దాడులు

బూర్గంపహాడ్, మే 23, ప్రజాజ్యోతి:
మండల పరిధిలోని దోమల వాగు, గోదావరి పరిసర ప్రాంతాల్లో నిషేధిత గుడుంబా తయారు చేసేందుకు ఏర్పాటు చేసిన గుడుంబా స్థావరాలపై భద్రాచలం ఎక్సైజ్ సీఐ రహీమున్నిసా బేగం ఆదేశాల మేరకు ప్రత్యేక ఎక్సైజ్ డిటిఎఫ్ అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించారు. భద్రాచలం

ఎక్సైజ్ ఎస్సై అల్లూరి సీతారామరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దాడులలో సుమారు 400 లీటర్ల బెల్లం పానకం లభ్యం కాగా, గుడుంబా తయారీకి ఉపయోగించే సామాగ్రి దొరికినట్లు అధికారులు వెల్లడించారు. గుడుంబా తయారీకి ఉపయోగించే బెల్లం పానకాన్ని, డ్రమ్ములను ధ్వంసం చేసినట్లు వారు తెలిపారు. ఎవరైనా నిషేధిత గుడుంబా తయారు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, గుడుంబా తయారీ అమ్మకాలు జరిగితే సమాచారం అధికారులకు ఇవ్వాలని వారి పేర్లు గోప్యంగా ఉంచుతాము అని వారు తెలిపారు. ఈ దాడులలో భద్రాచలం ఎక్సైజ్ కానిస్టేబుల్ లు వీరబాబు, బాబు డ్రైవర్ వెంకట్ కొత్తగూడెం డిటిఎఫ్ ప్రత్యేక అధికారి గౌతమ్ వారి సిబ్బంది, పాల్వంచ ఎక్సైజ్ ఎస్ఐ వారి సిబ్బంది వారితో పాటు నూతన ట్రైనింగ్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆమడ దూరం.. ఆదివాసుల గ్రామాలు

చర్ల, మే 23, ప్రజాజ్యోతి:
చర్ల మండలంలో క్రాంతి పురం, రాజయ్య నగర్ వలస ఆదివాసి గ్రామాలను ,చర్ల మండల సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి కొండ కౌశిక్ సందర్శించి మాట్లాడుతూ చర్ల మండలం లో ఉన్న వలస ఆదివాసుల బ్రతుకులు ప్రభుత్వాలు మారిన , వాళ్ల బతుకులు మారలేదని, ఆదివాసుల జీవనశైలిలో ఎటువంటి అభివృద్ధి కనిపించడం లేదు. ప్రభుత్వాలు, అధికారులు, చిన్నచూపు చూడటం వల్లన వలస ఆదివాసులు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని అని తెలిపారు. వలస ఆదివాసి గ్రామాలను తక్షణమే రెవెన్యూ గ్రామాలుగా గుర్తించాలని, వలస ఆదివాసులు చేస్తున్న పోరాటానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ ఎన్నంటి ఉంటుందని అన్నారు. కనీస సౌకర్యాలైన కరెంటు సౌకర్యం,రేషన్ కార్డులు, ఇంటి పన్నులు, అంగన్వా డికేంద్రాలు, హెల్త్ సెంటర్లు ఏర్పాటు, నాణ్యమైన విద్యా ను అందించాలని, వలస ఆదివాసుల పిల్లలకు వెంటనే ఆదాయం ,కుల ధ్రువీకరణ పత్రాలు ఇప్పించాలని, చర్ల మండల సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ డిమాండ్ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నం మోహన్ రావు, పవన్, భాను ప్రకాష్, దూలయ్య, తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను గెలిపించి,బిజేపీ,బిఆర్ఎస్ లకు బుద్ధి చెప్పండి

ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశంలో పువ్వాళ్ళ. రాయల,జావిద్.

ముదిగొండ మే 23(ప్రజా జ్యోతి)
ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సిపిఐ,సిపిఐ(ఎం), టీజెఎస్ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధ్యాన్యత ఓటువేసి

గెలిపించాలని డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,టీపిసిసి సభ్యులు,మధిర నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కో-ఆర్డినేటర్ మహ్మద్ జావిద్ కోరారు.ముదిగొండ మండలం కమలాపురం గ్రామంలో కొమ్మినేని రమేష్ బాబు అధ్యక్షతన కార్యకర్తలతో గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశం జరిగింది.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్,నల్గొండ,ఖమ్మం జిల్లాల కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టితో గెలిపించాలని పిలుపునిచ్చారు.బిఆర్ఎస్,బిజెపి తప్పుడు విధానాలతో అబద్ధాలు చెప్తూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు.ఈకార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బిచ్చాల బిక్షం,దేవరపల్లి ఆదినారాయణరెడ్డి కుక్కల వెంగళరావు, దమ్మాలపాటి సరస్వతి,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పందిరి అంజయ్య,నాయకులు తాటికొండ రమేష్,పిల్లుట్ల రాఘవ,చిలకల రామకృష్ణ పసుపులేటి దేవేంద్రం,చెరుకుపల్లి రాంబాబు,భూక్య ధర్మానాయక్,దేవరపల్లి అనంతరెడ్డి,మహమ్మద్ అజ్గర్,వల్లూరి భద్రారెడ్డి,సామినేని వెంకటయ్య,మట్టా బాబురామిరెడ్డి,ఇలవల పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాగొంతుక తీన్మార్ మల్లన్నను చట్టసభకు పంపుదాం

మల్లన్న గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలి

పాల్వంచ, మే 23, ప్రజాజ్యోతి :
ప్రజావ్యతిరేక పాలకులను నిలదిస్తున తీన్మార్ మల్లన్న ప్రజాగొంతుక అని, ఈ గొంతుకను చట్టసభకు పంపితే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కాంగ్రస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో

సీపీఐ, కాంగ్రెస్, సీపీఎం, మిత్రపక్షాలు బలపరిచిన వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయం కాంక్షిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. జర్నలిస్టుగా ప్రజా సమస్యలు, పట్టభద్రుల సమస్యలు తెలిసిన మల్లన్న గెలుపు ప్రస్తుత పరిస్తిలో అవసరమన్నారు. గతంలో పనిచేసిన ఎమ్మెల్సీ ప్రజలకు చేసింది శూన్యమని, గెలిచిన తర్వాత మొఖం చాటేసి వారి నాయకుడికి ఊడిగం చేశాడని విమర్శించారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిస్తే వరుస విజయాలు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రెండు కోట్ల ఉద్యోగాల హామీతో బిజెపి, రెండు లక్షల ఉద్యోగాల హామీతో బిఆర్ఎస్ నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. మధ్యలో కాడి పడిలేసిన బిఆర్ఎస్ పార్టీకి, ఆ పార్టీ నుంచి పోటీచేస్తున్న అభ్యర్థికి ఓటు ఆడిగే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. రెండు కోట్ల ఉద్యోగాల హామీని అమలు చేయకపోగా కోటి మందిని ఉద్యోగాల నుంచి తొలగించి రోడ్డుపాలు చేసిన బీజేపీకి బుద్ధి చెప్పాలని కోరారు. తీన్మార్ మల్లన్న గెలుపుకోసం కమ్యూనిస్టు, కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 27న జరగనున్న ఎన్నికలో తీన్మార్ మల్లన్న సీరియల్ నెంబర్ 2 పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, ఎస్ కె లాల్ పాషా, జకరయ్య, కాంగ్రెస్ నాయకులు కొమ్మురిరాజు విజయ, రాంబాబు, భార్గవి, సూరి తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వంమే

మోడీపాలన ప్రజలకు శ్రీరామరక్ష: కిషన్ రెడ్డి

వందనం సర్పంచి దంపతులకు పార్టీ కండువా కప్పిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

చింతకాని మే 23(ప్రజా జ్యోతి):
కేంద్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు గురువారం ఖమ్మంలో జరిగిన బిజెపి పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని మోదీ పాలల్లో ప్రజలందరి జీవితాలకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు మోడీజీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో ఇన్సూరెన్స్ పథకాలు కావచ్చు ఆరోగ్య బీమా కావచ్చు ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి పాలనలో పేద ప్రజలకు అందాల్సిన ప్రతిఫలాలు అనేకం అందించామని అది చూసే ప్రజలు ఆకర్షితులుగా మారి పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు అని అన్నారు మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీ అత్యధిక స్థానాలు సాధించి మళ్లీ మోడీ ప్రధానమంత్రి అవుతాడని దీంట్లో ఎలాంటి అభ్యంతరం లేదని అనుమానాలు లేవని ప్రజలకు తెలిపారు బిజెపి పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు నాయకులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా దగ్గరుండి వాటిని పరిష్కరించే బాధ్యత బిజెపి పార్టీకి తీసుకుంటదని ధైర్యం చెప్పారు అనంతరం వందనం మాజీ సర్పంచ్ కోరిపల్లి సునీత, శ్రీను దంపతులు టిఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని బిజెపి తీర్థం

పుచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో ఏపీ పార్టీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ జిల్లా నాయకులు మండల అధ్యక్షులు ఆలస్యం ప్రసాద్ రామారావు కోరిపల్లి శ్రీను కొండల్ పానకాలరావు గోపి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

మల్లన్నకే మొదటి ప్రాధాన్యత

ప్రజా సమస్యలపై స్పష్టమైన వైఖరి మల్లన్నది

కాంగ్రెస్ పార్టీ హామీలకు కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే రాందాస్ నాయక్

కారేపల్లి,మే23,ప్రజాజ్యోతి:
శాసన మండలిలో ప్రశ్నించే గొంతుకను గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్,ఎమ్మెల్సీ ఎన్నికల వైరా ఇంచార్జ్ బొర్ర రాజశేఖర్ లు అన్నారు.నల్గొండ ఖమ్మం వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సన్నాహక

సమావేశం గురువారం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి వై ఎస్ఎన్ గార్డెన్ లో కాంగ్రెస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ..ప్రశ్నించటమే తన బాధ్యతగా భావించి,మనందరి తరపున శాసనమండలిలో ప్రజాస్వామ్య మనుగడకై పోరాడాలంటే కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రాడ్యుయేట్స్ కు పిలుపునిచ్చారు.తనను వైరా నియోజకవర్గంలో ఏ విధంగా అత్యధిక మెజార్టీతో గెలిపించారో అదే రకమైన మెజారిటీని మల్లన్నకు ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ సమన్యాయం చేస్తుందని, ఇచ్చిన హామీలను వరుస క్రమంలో నెరవేర్చుతుందని అన్నారు.గ్రాడ్యుయేట్స్ కు ఏ నాయకుడైతే తమకు న్యాయం జరుగుతుందని అనుకుంటారో,అలాంటి నిరుద్యోగ సమస్యలపై పోరాడి జైలు జీవితాన్ని సైతం అనుభవించిన వ్యక్తి మల్లన్న అని,ఇలాంటివ్యక్తి శాసనమండలిలో ఉంటే సమాజం అభివృద్ధి వైపు పయనిస్తుందని అన్నారు.ప్రజా సమస్యలపై స్పష్టంగా పోరాడి ఎదిరించి తన మార్కుని చూపిన వ్యక్తి తీన్మార్ మల్లన్న అని,నిరుద్యోగ సమస్యలపై పోరాడి జైలు జీవితాన్ని సైతం అనుభవించి,తెలంగాణ యువతకు తన వాణి బాణి వినిపించిన వ్యక్తి మల్లన్న అని అన్నారు.మొదటి ప్రాధాన్యత ఓటు మల్లన్నకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, కారేపల్లి సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు, సింగరేణి మండలం మహిళా అధ్యక్షురాలు ఛాయాదేవి,జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు సురేందర్ మనియార్,సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, కోఆప్షన్ సభ్యులు రైతుబంధు మాజీ మండల కన్వీనర్ గుగులోత్ శ్రీను నాయక్,నాయకులు మల్లెల నాగేశ్వరరావు, సిపిఐ(యం) నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు, అనిప్,మైనార్టీ అధ్యక్షులు తాజుద్దీన్,ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్,ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రతాప్,కిసాన్ సెల్ అధ్యక్షులు కడియాల సుధాకర్,షాదీ ఖానా చైర్మన్ షఫీ, యువ నాయకులు హర్షా నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కన్నతండ్రి జ్ఞాపకార్థం హస్పిటల్ కు కుమారుడు ఐసియూ బెడ్ వితరణ

బోనకల్, మే 23, ప్రజా జ్యోతి:
మండల కేంద్రంలో గత ఐదేళ్లుగా మండల ప్రజలకు మెరుగైన వైద్యసేవలందిస్తూ పేదల ఆసుపత్రిగా పేరుగాంచిన మేఘ శ్రీ హస్పిటల్ కు యార్లగడ్డ నాగేశ్వరరావు జ్ఞాపకార్థం వారి

కుమారులు యార్లగడ్డ శ్రీనివాసరావు రూ.20 వేలు విలువ చేసే ఐసియూ బెడ్ ను గురువారం వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అత్యవసర సమయంలో వైద్యసేవలు అందిస్తూ ఎందరినో ప్రాణప్రాయస్థితి నుంచి కాపాడుతున్న మేఘశ్రీ హస్పిటల్ కు తనవంతుగా మా తండ్రి నాగేశ్వరరావు జ్ఞాపకార్థం ఐసియూ బెడ్ ను వితరణగా అందజేయడం జరిగిందన్నారు.ఐసియూ బెడ్ ను అందజేసిన వారిలో నాగేశ్వరరావు భార్య ఆదిలక్ష్మీ, కోడలు శిరీష, మనవళ్లు అయాన్ బాలాజీ, సాకేత్ కుమార్ లు తదితరులున్నారు. ఆసుపత్రికి ఐసియూ బెడ్ ను అందజేసిన నాగేశ్వరరావు కుటుంబసభ్యులకు మేఘశ్రీ హాస్పిటల్ జనరల్ వైద్య నిపుణులు టి పవన్ కుమార్, వైద్యులు డి సాయికుమార్, బిపి, షుగర్ క్యాంపు నిర్వాహకులు ఆకెన పవన్, యంగల గిరి కృతజ్ఞతలు తెలిపారు.

విత్తన దుకాణాల తనిఖీ..

కారేపల్లి, మే 23, ప్రజా జ్యోతి:
సింగరేణి మండల కేంద్రంలోని పలువిత్తన దుకాణాలలో గురువారం మండల వ్యవసాయ అధికారి కే. ఉమామహేశ్వర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్

ఆఫ్ పోలీస్ ఎన్. రాజారాంలు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తన దుకాణాల డీలర్లు నాణ్యమైన విత్తనాలు రైతులకు అమ్మాలని స్టాక్ బోర్డులు, అదేవిధంగా విత్తనాలకు సంబంధించిన లైసెన్స్ కాపీలు విధిగా షాప్ నందు ఉంచుకోవాలని సూచించడం జరిగింది. అనుమతి లేని నకిలీ విత్తనాలను అమ్మినట్లయితే, ఎంఆర్పి ధర కన్నా ఎక్కువగా అందినట్లయితే క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని హెచ్చరించారు.



ముత్తారం దేవాలయంలో శ్రీరామ సంకీర్తన

ముదిగొండ మే 23(ప్రజా జ్యోతి)
మండలపరిధిలో సీతారామచంద్ర స్వామి దేవాలయంలో అవదూతేంద్ర మణికంఠ

భజన బృందం ఆధ్వర్యంలో శ్రీరామ సంకీర్తన పారాయణం నామం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో శ్రీరామ నామము జపం మారుమోగింది.

ఎన్ఎంఎంఎస్ కు మేడేపల్లి విద్యార్థులు ఎంపిక.. పలువురు అభినందన

ముదిగొండ మే 23(ప్రజా జ్యోతి)
నేషనల్ మినీ మెరిట్స్ స్కాలర్షిప్ టెస్ట్ లో మండలపరిధిలో మేడేపల్లి హైస్కూల్ కు చెందిన 11మంది విద్యార్థిని, విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి ఎంపికయ్యారని

పాఠశాల పిఈటి బి కృష్ణయ్య గురువారం తెలిపారు.వీరిలో పాఠశాల నుండి జిల్లాస్థాయిలో టాపర్గా నిలిచిన దుశర్ల యశ్వంతి అనే విద్యార్థి%శీ% ప్రథమ ర్యాంకు సాధించిందని ఆయన పేర్కొన్నారు. ఎన్ఎంఎంఎస్ టెస్ట్ కు ఎంపికైన వారిలో 1.దుశర్ల యశ్వంతి,2.జూలకంటి పునీత్ రెడ్డి,3.తోట ఆనంద్ తీర్థ,4.కటికాల లావణ్య,5. రెడ్డిమల్ల వరుణ్ సందేశ్, 6.బయ్యం చందన,7. చెన్ను సింధు, 8.పెండ్యాల సాత్విక్,9.ఎలకల కార్తీక్, 10.బొడ్డు ముఖేష్,ఎస్సీ కేటగిరీలో, 11.రెడ్డిమల్ల హర్షిత.బిసీ కేటగిరిలో ఉత్తీర్ణత సాధించారు. వీరందరికీ ఇంటర్మీడియట్ చదువు పూర్తి వరకు సంవత్సరానికి రూ 12 వేల రూపాయలు స్కాలర్షిప్ అందనున్నది.ఈవిద్యా సంవత్సరంలో విద్యార్థులకు చదువులో శ్రద్ధ కనపరిచి, ఉపాధ్యాయులందర్నీ,భాగస్వాములు చేసేలాగా టైం టేబుల్ లో ప్రతి సబ్జెక్టు బోధనతోపాటు,ఎన్ ఎంఎంఎస్ లో మెలకువలు బోధిస్తూ సాధన చేసేలా కృషి చేశామని,దీంతోపాటు సిఆర్పి నర్సింగరావు దూర ప్రాంతాల నుంచి వచ్చి విద్యార్థులకు శిక్షణ ఇచ్చారని పిఈటి చెప్పారు. ఎన్ఎంఎంఎస్ టెస్ట్ కు మేడేపల్లి హైస్కూల్ నుండి 11 మంది విద్యార్థిని,విద్యార్థులు జిల్లాలో ఎంపిక కావటం విశేషం.మేడేపల్లి హైస్కూల్ నుండి నేషనల్ మినీ,మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపికైన విద్యార్థిని,విద్యార్థులు,ఉపాధ్యాయులను ఎంపీపీ సామినేని హరిప్రసాద్ తోపాటు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి నాగేశ్వరరావు, మేడేపల్లి సొసైటీ చైర్మన్ సామినేని వెంకటేశ్వరరావు,గ్రామ మాజీ సర్పంచ్ లు కొత్తపల్లి నాగలక్ష్మి,సామినేని రమేష్,పాఠశాల పీఈటి కృష్ణయ్య,గ్రామ పెద్దలు భాస్కరరావు,ఉపేందర్ లు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

వేణుగోపాల స్వామి ఆలయ పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా" మట్టా రాగమయి

సత్తుపల్లి,మే 23:(ప్రజా జ్యోతి) ఆర్. సి.:
పట్టణంలోని జవహర్ నగర్ లో గల రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి విగ్రహ పున ప్రతిష్ట శిలా ధ్వజము , బొడ్రాయి ప్రతిష్ట 40 రోజులు గడిచిన



సందర్భంగా గురువారం కాలనీవాసులతో కలిసి ఎమ్మెల్యే మట్టా రాగమయి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ భక్తులు కాంగ్రెస్ కార్యకర్తలు మహిళలు అధికంగా పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు.. ఏర్పాట్లు పూర్తి

ప్రిన్సిపాల్ ఎం. సింహాచలం.

కారేపల్లి, మే 23, ప్రజా జ్యోతి:

సింగరేణి మండల కేంద్రంలో నేటినుండి నిర్వహించనున్న అడ్వాన్సుడు ఇంటర్ ప్రథమ ద్వితీయ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం . సింహాచలం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ మోడల్ కళాశాలలో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లుఈ పరీక్షలకు మొత్తం 400 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు సింహాచలం తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాలలో కారేపల్లి, కామేపల్లి కస్తూరిబా గాంధీ కళాశాల విద్యార్థులు, మైనార్టీ , గాంధీనగర్ ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల, కామేపల్లి గవర్నమెంట్ జూనియర్ కళాశాలకు సంబంధించిన విద్యార్థి విద్యార్థులు ఈ సప్లమెంటరీ పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 9 గంటల నుండి, మధ్యాహ్నం 12 గంటల వరకు ఫస్ట్ ఇయర్, మధ్యాహ్నం 2:30 నుండి 5:30 గంటల వరకు ద్వితీయ సంవత్సరం పరీక్ష నిర్వహిస్తున్నట్లు , పరీక్షలకు ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన అనుమతి ఇస్తామని ఆయన పేర్కొన్నారు.

భవనం పైనుంచి పడి వ్యక్తి మృతి

సత్తుపల్లి, మే 23(ప్రజాజ్యోతి ఆర్ సి):
భవనం పై నుంచి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని తుంబూరు గ్రామంలో చోటుచేసుకుంది... పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం తుమ్మూరు గ్రామానికి చెందిన పిన్నబోయిన శ్రీనివాసరావు 52 తన ఇంటి రేకులు కురుస్తున్నాయి అని పైకి ఎక్కి సరిచేస్తుండగా ప్రమాద వశాత్తూ కాలు జారి పడిపోవటం తో తీవ్ర గాయాలు అయ్యాయి.వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి కి తరలిస్తుండగా మృతి చెందాడు.మృతుడికి భార్య సరస్వతి కుమార్తె కుమారుడు వున్నారు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



రసాయనాలు నింపుతుండగా.. అస్వస్థత కు గురై వ్యక్తి మృతి

చౌటుప్పల్ మే 23 (ప్రజా జ్యోతి)

పరిశ్రమలో రియాక్టర్ లో రసాయనాలు నింపుతుండ అస్వస్థతకు గురై ఒకరు మృతి చెందారు. మరొకరు తీవ్ర అస్వస్థకు గురైనారు.ఈ ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం రెవెన్యూ

పరిధిలో గల ఎస్పీ ల్యాబ్ లో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. ప్రకాశం ఎన్టీఆర్ జిల్లా కు చెందిన కే. నాగరాజు(35) సంవత్సరలు, గత నాలుగు యేళ్లుగా ఎస్పి ల్యాబ్ లో ప్రొడక్షన్ ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్నారు. విధుల్లో భాగంగా రాత్రి 8 గంటలకు రియాక్టర్ లో రసాయనాలు నింపుతుండగా నాగరాజు,లింగస్వామి ఇరువురు తీవ్ర అస్వస్థతకు గురైనారు. నాగరాజు స్పృహ కోల్పోయి కింద పడిపోయారు.విషయం తెలుసుకున్న తోటి కార్మికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ నాగరాజు మృతి చెందారు.లింగస్వామి హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని సమాచారం. మృతుని కుటుంబ సభ్యులు న్యాయం చేయాలని బంధువులు కంపెనీ ముందు ధర్నా చెప్పటారు. యాజమాన్యం స్పందించి రూ.75 లక్షల నష్టపరిహారం అందిస్తామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.పోస్టు మార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

పిడుగుపాటుకు ఆవు,దూడ పిల్ల మృతి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 23 (ప్రజా జ్యోతి):

గురువారం సాయంత్రం ఉరుములు మెరుపులతో పాటు భారీ ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో వ్యవసాయ పొలంలో కట్టేసిన

ఆవు దూడపిల్ల పిడుగుపాటుకు మృతి చెందిన సంఘటన నారాయణపేట జిల్లా మాగనూరు మండలం పరిధిలోని అమ్మపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. అమ్మపల్లి గ్రామానికి చెందిన చిన్న తిమ్మన్న అనే రైతు రోజు మాదిరిగా తన ఆవు దూడ పిల్లను వ్యవసాయ పొలంలో చెట్టు కింద కట్టివేసి ఇంటికి వచ్చాడు. గురువారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో ఉరుములు, మెరుపులు,ఈదురు గాలులతో కూడిన భారీ వర్షంలో చెట్టుపై పిడుగు పడింది. దీంతో చెట్టు కింద ఉన్న ఆవు, దూడపిల్ల మృతి చెందాయి. వాటి విలువ రూ. 80 వేలు ఉంటుందని ప్రభుత్వపరంగా సాయమందించి రైతులను ఆదుకోవాలని గ్రామ కాంగ్రెస్ నాయకులు కృష్ణ ప్రభుత్వాన్ని కోరారు.

అన్ని రకాల వరి ధాన్యానికి 500 బోనస్ ఇవ్వాలి

- అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి
- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్

చేవెళ్ల మే 23(ప్రజా జ్యోతి):

రైతులు పండించిన సన్న, దొడ్డు, మధ్యరకం అన్ని రకాల వరి ధాన్యాలకు బోనస్ ఇవ్వాలని బిఆర్ఎస్ చేవెళ్ల మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రజా జ్యోతి ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ... గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు వరి ధాన్యానికి క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే ఇచ్చిన మాటను విస్మరించిందని ఆరోపించారు. ఇప్పుడు కేవలం సన్న రకానికే బోనస్ ఇస్తానని రేవంత్ రెడ్డి చెప్పడం సరికాదని విమర్శించారు. కాంగ్రెస్ రైతు వ్యతిరేకంగా పాలన సాగిస్తుందని అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటివరకు అధికారం చేపట్టి ఆరు నెలలైనా అమలు చేయలేదని ఇప్పుడు ఆగస్టు 15 అని మరోసారి రైతులను మోసం చేస్తుందన్నారు. రైతుభరోసా కింద ఎన్నికల్లో చెప్పిన విధంగా ఎకరాకు రూ.15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఎంతో కృషి చేసిందని రైతులను కంటికి రెప్పగా కాపాడుకుందని పండించిన పంటను మద్దతు ధరకే కొనుగోలు చేసిందని గుర్తు చేశారు.సిఎం రేవంత్ రెడ్డి రైతుగా ఆలోచించి వరి ధాన్యం పండించిన ప్రతి రైతుకు క్వింటాలకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఛత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్‌లో భారీ ఎన్‌కౌంటర్

మొదటిపేజీ తరువాయి..

దంతెవాడ, బస్తర్ జిల్లాలకు చెందిన డీఆర్జీ, బస్తర్ ÷టైర్స్‌తో పాటు ఎస్టీఎఫ్ బృందాలపై కాల్పులు జరగడంతో ఎన్‌కౌంటర్ మొదలైంది. ఇప్పటికే ఏడుగురు నక్సల్స్ మరణించగా, 12 మంది నక్సలైట్లు గాయపడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే ఛాన్స్ ఉంది. నారాయణపూర్ బీజాపూర్ జిల్లా సరిహద్దుల్లో ఎ÷-లాటూన్ నంబర్ 16, ఇంద్రావతి ఏరియా కమిటీకి చెందిన నక్సలైట్లు సంచరిస్తున్నారనే సమాచారంతో భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ సమయంలోనే ఇరు వర్గాల మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు 100కు పైగా నక్సలైట్లు ఎన్‌కౌంటర్లలో మరణించారు. రెండు వారాల క్రితం బీజాపూర్ పిడియా గ్రామ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మరణించారు. అంతకుముందు ఏప్రిల్ 16న కాంకేర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏకంగా 29 మంది నక్సలైట్లు మరణించారు.

జాగ్రత్తగా పంటల వివరాలను నమోదు చేయాలి

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలి

అధికారులు బాధ్యత యుతంగా పని చేయాలి

పంటల భీమాపై అవగాహన సమావేశంలో జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్

పాల్గొన్న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యవసాయ ,ఉద్యాన శాఖ, ప్రణాళిక శాఖ అధికారులు, రైతులు,కె.వి.కె శాస్త్ర వేత్తలు

మహబూబ్ నగర్ మే 23 (ప్రజా జ్యోతి బ్యూరో)

అధికారులు జాగ్రత్తగా పంటల వివరాలను నమోదు చేసి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలని జిల్లా కలెక్టర్ గుగులోత్ రవి నాయక్ అన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంపై గురు వారం మహబూబ్ నగర్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం లో జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశం లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కు చెందిన జిల్లా ల వ్యవసాయ శాఖ ఏ.డి.లు, వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు, కె.వి.కె శాస్త్ర వేత్తలు, ముఖ్య ప్రణాళిక అధికారులు, రైతులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన ద్వారా రైతుల నియంత్రణ లో లేకుండా ప్రకృతి వైపరీత్యాలు వలన పంట నష్టం జరిగితే ఆర్థిక నష్టం జరగకుండా భీమా రైతులకు ప్రయోజనకరంగా రిస్క్ కవరేజీ కల్పిస్తుందని అన్నారు.ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం వానాకాలం సీజన్ నుండి తెలంగాణ ప్రభుత్వం అమలు చేయాలని నిర్ణయించిందని అన్నారు. 2015-2016 యాసంగి లో ప్రారంభమైన ఫసల్ భీమా యోజన లో తెలంగాణ రాష్ట్రం 2019-20 యాసంగి వరకు కొనసాగి కొన్ని కారణాల వలన 2020-21 లో వైదొలగిందని అన్నారు. వానాకాలం 2024 నుండి తెలంగాణా ప్రభుత్వం తిరిగి పి.ఎం. ఫసల్ భీమా యోజన లో చేరాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. క్షేత్ర స్థాయి లో అనుభవం ఉన్న అధికారులు, రైతులు,శాస్త్ర వేత్తలు తమ అనుభవాలు, సూచనలు అంద చేయాలని అన్నారు రాష్ట్ర స్థాయి లో వ్యవసాయ శాఖ,ప్రభుత్వం పీడ్ బ్యాక్ ఆధారంగా మరింత సమర్థంగా అమలుకు మార్గదర్శకాలు రూపొందిస్తుందని అన్నారు. పంట నష్టం గ్రామాల వారీగా పంటల వివరాలను వ్యవసాయ అధికారులు జాగ్రత్తగా నమోదు చేయాలని పేర్కొన్నారు. ఫసల్ బీమా యోజన పథకం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పంటలకు నష్టం జరిగినప్పుడు దీని ద్వారా పరిహారం అందుతుందని పేర్కొన్నారు. రైతులు భీమా చెల్లించే అవసరం లేదని, ప్రీమియాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే చెల్లిస్తాయని వివరించారు. అధికారులు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతులు ఆర్థిక అభివృద్ధి చెందేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ఫసల్ బీమా పథకంలో మార్గదర్శకాల మేరకు గ్రామం, మండలం యూనిట్ గా పరిగణిస్తారని చెప్పారు. పంట దిగుబడి ఆధారంగా, వాతావరణ పరిస్థితుల అనుగుణంగా బీమా నిర్ణయిస్తారని తెలిపారు.

వ్యవసాయ అధికారులు రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సూచనలు అంద చేయాలని అన్నారు.

మహబూబ్ నగర్ రైతు శిక్షణా కేంద్రం వ్యవసాయ అధికారి, మాస్టర్ ట్రైనర్ కృపాకర్ రెడ్డి ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. ఈ పథకం ప్రతి పంట వేసిన ప్రతి రైతుకు కవరేజీ ఉండే విధంగా నోటిఫై చేసిన పంటలు, ఏరియా కు వర్తింప చేయడం, రైతు ప్రీమియం ప్రభుత్వం చెల్లించడం,టెక్నాలజీ బేస్ ఆధారంగా అమలు చేయ నున్నట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి వచ్చిన పరిశీలకులు జె.డి. శైలజ పసల్ బీమా యోజన పథకం పై అవగాహన కార్యక్రమం రాష్ట్రం లో ఉమ్మడి జిల్లాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫసల్ భీమా యోజన పై సమర్థవంతంగా అమలుకు ఈ అవగాహన కార్యక్రమం లో అధికారులు, రైతులు,శాస్త్ర వేత్తలు నుండి సూచనలు, సలహాలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశం లో రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యాలయం ఏ.డి.శ్రీదేవి, మహబూబ్ నగర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఉమ్మడి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారులు, వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు, రైతులు, కె.వి.కె శాస్త్ర వేత్తలు పాల్గొన్నారు

న్యాయవ్యవస్థపై సంపూర్ణ పరిజ్ఞానం

నూతన నేరన్యాయ చట్టాలు దేశ అంతర్గత భద్రతలో గొప్ప మైలురాయి

నూతన చట్టాల మీద పోలీసు సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలి: సిపి తరుణ్ జోషి ఐపిఎస్

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

జూలై ఒకటవ తేదీ నుంచి భారత ప్రభుత్వ నూతన నేరన్యాయ చట్టాలు-2023 అమలులోకి రానున్న నేపథ్యంలో పలు కేసుల దర్యాప్తు మరియు విచారణలో పాటించవలసిన నూతన విధానాల మీద సిబ్బంది అందరికీ సంపూర్ణ పరిజ్ఞానం మరియు అవగహన కల్పించేందుకు మహేశ్వరం జోన్ పరిధిలోని లా అండ్ ఆర్డర్ విభాగం ఉన్నతాధికారులు మరియు అన్ని స్థాయిల సిబ్బందికి ఆర్.సి.ఐ కేంద్రంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రిటైర్డు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాములు నూతన చట్టాల మీద సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తరుణ్ జోషి ఐపీఎస్ మాట్లాడుతూ, జులై ఒకటవ తేదీ నుండి అమలులోకి రానున్న భారత ప్రభుత్వ నూతన నేరన్యాయ చట్టాలు-2023 ద్వారా మనదేశం అంతర్గత భద్రతలో నూతన అధ్యాయాన్ని ప్రారంభించనుందని పేర్కొన్నారు. మనదేశం స్వతంత్రదేశంగా మారిన తర్వాత కూడా వలసపాలన నాటి న్యాయచట్టాల ప్రకారమే నేరన్యాయ వ్యవస్థ మరియు శాంతి భద్రతల పరిరక్షణ వ్యవస్థ నిర్వహించడం జరుగుతోందని గుర్తు చేశారు. ఇన్నేళ్లలో భారత న్యాయ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొందని, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాల రూపకల్పన జరిగిందని పేర్కొన్నారు. ఇప్పుడు అమలులోకి రానున్న నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం మనదేశ శాంతిభద్రతల పరిరక్షణలో ఒక మైలురాయి అని తెలిపారు. అమలులోకి రానున్న నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు విధానాలు, విచారణ పద్ధతులలో మార్పు వస్తుందని, ప్రజలకి మరింత సమర్థవంతంగా సేవలు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. రాచకొండ పరిధిలోని అన్ని విభాగాల అధికారులు మరియు సిబ్బంది నూతన నేరన్యాయ చట్టాలలోని అంశాల మీద సంపూర్ణ అవగాహన పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం లకు సంబంధించిన పలు చట్టాల న్యాయశాస్త్ర గ్రంథాలను రాచకొండ కమిషనరేట్ పరిధిలోని అన్నీ పోలీస్ స్టేషన్లకు, డిసిపిలు, అదనపు డీసీపీలు, ఏసిపిలు మరియు ఇతర పోలీసు విభాగాలకు అందించడం జరిగిందని, ప్రతీ ఒక్కరూ పూర్తి శ్రద్ధతో నూతన అంశాలను నేర్చుకోవాలని

ఆదేశించారు. ఇంతకాలం పాటిస్తున్న పాత విధానాలలో నూతన చట్టాలకు విరుద్ధమైన వాటిని ఎట్టిపరిస్థితుల్లోనూ పాటించకూడదని, నూతన సెక్షన్ల ప్రకారం మాత్రమే వివిధ రకాల కేసులను నమోదు చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకూ అమలులో ఉన్న విధానాలను పూర్తిగా నూతన చట్టాలు పూర్తిగా మార్చడం లేదని, ప్రస్తుత సమాజాన్ని మరియు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేసుల నమోదు తీరు, శిక్షలు, విచారణ పద్ధతులను వేగవంతం చేయడానికి అవసరమైన మేరకు కొన్ని అంశాలను ఈ నూతన నేరన్యాయ చట్టాలలో మార్చడం జరిగిందని తెలిపారు. ప్రతీ స్టేషన్లోనూ సిబ్బందితో నూతన చట్టాలకు సంబంధించిన అంశాల మీద అంతర్గత శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ నూతన నేరన్యాయచట్టాల మీద జోన్ల వారీగా సమీక్షా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి, ఏసిపిలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

మహిళా పారిశుద్ధ్య కార్మికురాలిపై అత్యాచారం

పారిశుధ్య కార్మికురాలిపై కన్నేశాడు. తాను చెప్పినట్లు వినాలని ఆమెను బెదిరించాడు. అంతేకాదు విధి నిర్వహణలో ఇబ్బందులు పెట్టాడు. అధికారి వేధింపులు భరించలేక నరకయాతన అనుభవిస్తున్న కార్మికురాలు అతని చెరలో పడక తప్పలేదు. రోజు పనికి వచ్చిన ఆమెను ఓ గదిలోకి తీసుకెళ్లి లైంగికంగా వేధించాడు. అంతటితో ఆగకుండా ఈ తతంగమంతా తన ఫోన్‌లో రికార్డు చేసి.. అవి మళ్లీ మళ్లీ చూస్తూ నేత్రానందం పొందాడు. ఈ క్రమంలో కిషన్ లైంగిక వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తోటి కార్మికుల ఫోన్‌లో కూడా వీడియోలు ప్రత్యక్షమయ్యాయి. అవన్నీ చూసిన కార్మికులు ఏంటని ప్రశ్నించారు. దీంతో ఎవరికీ చెప్పొద్దంటూ ఒక్కొక్క కార్మికుడికి 10వేల చొప్పున దాదాపు 14 మందికి డబ్బులు ఇచ్చి కామాంధుడు కిషన్ వారి నోరు మూయించాడు. కూకట్‌పల్లి మహిళ ఐఏఎస్ అధికారిణి జోనల్ కమిషనర్ ఉన్న చోట ఈ దారుణం వెలుగు చూసింది. ఆమె పరిధిలో పని చేస్తున్న ఓ మహిళా పారిశుధ్య కార్మికురాలిపై ఇంత దారుణం జరుగుతున్న ఎలాంటి చర్యలు తీసుకోకపోవటం విడ్డురంగా ఉందని మహిళా కార్మికులు అంటున్నారు. మేయర్ గద్వాల విజయలక్ష్మి సీరియస్ అయ్యారు. తక్షణ చర్యలకు ఆదేశించారు. కిషన్‌ను సస్పెండ్ చేయడంతో పాటు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఓ మహిళా పారిశుద్ధ్య సిబ్బందిని లైంగికంగా వేధించిన ఘటన తీవ్ర కలకలం రేపింది. బాధిత మహిళకు సంబంధించిన వీడియోలు కూడా బయటకు వచ్చాయి. దాంతో బాధితురాలు మీడియా ముందుకు వచ్చి జరిగిన మొత్తం చెప్పింది. మహిళను వేధించిన ఫీల్డ్ ఆఫీసర్‌పై గ్రేటర్ అధికారులు చర్యలు తీసుకున్నారు. కిషన్‌ను సస్పెండ్ చేస్తున్నామని ప్రకటించారు. అలాగే గాజులరామారం ఘటనపై మేయర్ గద్వాల విజయలక్ష్మి స్పందించారు. మహిళ ఉద్యోగిని వేధించడాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. ఘటనపై పూర్తిస్థాయి నివేదిక అందజేయాలని జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్‌కు ఆదేశాలు జారీచేశారు. నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉండనున్నాయి. ఇప్పటికే కిషన్‌ను విధుల నుంచి తొలగించారు.

దళితులు, గిరిజనలు రిజర్వేషన్లు యుద్ధాతధం

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ప్రధాని నరేంద్రమోడీ రిజర్వేషన్లపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్, ఇండియా కూటమి నాయకులు దేశం కన్నా వారి ఓటుబ్యాంకు ముఖ్యమని, ఈ వ్యక్తులు తమ ఓటు బ్యాంకు కోసం దేశాన్ని విభజించారని, వారు ఇండియాను విభజించి రెండు ముస్లిం దేశాలను సృష్టించారని అన్నారు. కలకత్తా హైకోర్టు 2010 తర్వాత జారీ అయిన ఓబీసీ సర్టిఫికేట్లను రద్దు చేసింది. ఈ విషయంలో పశ్చిమ బెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మోడీ విరుచుకుపడ్డారు. పశ్చిమ బెంగాల్‌లో వారు రాత్రికి రాత్రే ముస్లింలకు, చొరబాటుదారులకు ఓబీసీ సర్టిఫికేట్లు జారీ చేశారు. గత 10-12 ఏళ్లలో ముస్లింలకు జారీ చేసిన అన్ని ఓబీసీ సర్టిఫికేట్లను హైకోర్టు రద్దు చేసింది. కలకత్తా హైకోర్టు నిర్ణయాన్ని సీఎం మమతా బెనర్జీ అంగీకరించడం లేదని, వారు ఓబీసీ రిజర్వేషన్లను ముస్లింలకు ఇవ్వాలని కోరుకుంటున్నారు. ఇది ఇండియా కూటమి మనస్తత్వం అని ప్రధాని మోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, టీఎంసీ, ఇతర ఇండియా కూటమికి చెందిన పార్టీలు వారి ఓటు బ్యాంకుకు మద్దతు ఇస్తున్నాయని, అయితే మోడీ జీవించి ఉన్నంత వరకు దళితులు, గిరిజనుల రిజర్వేషన్లను ఎవరూ లాక్కోలేరని మీకు భరోసా

ఇస్తున్నానని మోడీ అన్నారు. ఇది రాజకీయ ప్రసంగం కాదని, అణగారిన వారి హక్కులకు తాను ఇచ్చే హామీ అని అన్నారు. 2010 తర్వాత పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని ఓబీసీ సర్టిఫికేట్లను కలకత్తా హైకోర్టు బుధవారం రద్దు చేసింది. 1993 చట్టం ప్రకారం క్షఃఅల కొత్త జాబితాను సిద్ధం చేయాలని పశ్చిమ బెంగాల్ వెనుకబడిన తరగతుల కమిషన్‌ను కోర్టు ఆదేశించింది. దాదాపుగా 5 లక్షల ఓబీసీ సర్టిఫికేట్లు రద్దయ్యాయి. 2010 తర్వాత ఓబీసీ కోటా కింద ఉద్యోగాల్లో ఉన్నవారు, వాటిని పొందే పక్రియలో ఉన్న వారు కోటా నుంచి మినహాయింపబడరు. వారి ఉద్యోగాలపై ఎలాంటి ప్రభావం ఉండదు. కలకత్తా హైకోర్టు తీర్పు తర్వాత, ఈ తీర్పును అంగీకరించ బోమని సీఎం మమతా బెనర్జీ అన్నారు.

నైట్ విజన్‌తో ఎ-130ఏ విమానం విజయవంతంగా ల్యాండ్

న్యూఢిల్లీ,మే23: ఈస్టర్న్ సెక్టార్‌లోని అడ్వాన్స్‌డ్ ల్యాండింగ్ గ్రౌండ్‌లో నైట్ విజన్ గాగుల్స్‌ని ఉపయోగించి ఎ-130ఏ విమానాన్ని విజయవంతంగా ల్యాండ్ చేసి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ మరో మైలురాయిని సాధించింది. ఈ విజయాన్ని ఐఏఎఫ్ ఎక్స్‌లో ప్రకటించింది. ఇందుకు సంబంధించి రెండు వీడియోలను షేర్ చేసింది. వ్యూహాత్మక ఎయిర్‌లిఫ్ట్, ఎయిర్‌క్రాఫ్ట్ ఇండక్షన్‌తో భారత వైమానిక దళ సామర్థ్యాలు గణనీయమైన వృద్ధిని సాధించాయి. ఈ విమానాలు కోవిడ్-19 మహమ్మారి సమయంలో వ్యాక్సిన్‌ల సరఫరాలో, ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి రప్పించడంలో కీలకంగా వ్యవహరించాయి. ఎ-130ఏ అనేది రెండు పైలట్ ఫ్లైట్ స్టేషన్, షార్ట్ టేక్ ఆఫ్, ల్యాండింగ్ సామర్థ్యాలను కలిగి ఉన్న అత్యాధునిక విమానం. ఇది నైట్ విజన్ గాగుల్స్ ఇన్‌ఫ్రారెడ్ థర్మల్ ఇమేజరీని ఉపయోగించి అన్ని వాతావరణ పరిస్థితులను తట్టుకుని, పగలు రాత్రి కార్యకలాపాలకు వీలు కల్పిస్తూ పూర్తిగా సమీకృత డిజిటల్ ఏవియానిక్స్‌తో అమర్చి ఉంటుంది. వీటితోపాటు విమానంలో కలర్ మల్టీఫంక్షనల్ లిక్విడ్ క్రిస్టల్ డిస్‌ప్లేలు, హెడ్-అప్ డిస్‌ప్లేలు అధునాతన నావిగేషన్ సిస్టమ్‌లు, డ్యూయల్ ఇనర్షియల్ నావిగేషన్, ఉఖాలు ఉన్నాయి.

ఉత్తమ్‌పై ఆరోపణలు సత్యదూరం

మొదటిపేజీ తరువాయి..

తమ కెప్టెన్ సీఎం రేవంత్ రెడ్డి, రేవంత్ నేతృత్వంలో టీమ్ ప్రజల కోసం పనిచేస్తోందని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. ఐదేళ్లు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, అందులో సందేహాలకు తావులేదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమీ లేదని తేల్చి చెప్పారు. కొందరు కావాలనే ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. బీజేఎల్పీ నేత మహేశ్వర రెడ్డిపై జగ్గారెడ్డి విరుచుకుపడ్డారు. మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత ఉత్తమ్ కుమార్ రెడ్డిపై అనవసరంగా ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏమీ లేకున్నా.. ఆరోపణలు చేయడం కరెక్ట్ కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తమ్ కుమార్ తెల్లని కాగితం వంటి వారని, అనవసరంగా ఎందుకు ఇంకు చల్లుతారని ప్రశ్నించారు. బట్ట కాల్చి ఉత్తమ్ మీద వేయడం కరెక్ట్ కాదని మహేశ్వర రెడ్డికి సూచించారు. ఉత్తమ్‌ను ఇబ్బంది పెట్టడంలో మహేశ్వర రెడ్డికి ఒనగూరే ప్రయోజనం ఏంటో అర్థం కావడం లేదన్నారు. బీజేఎల్పీ నేత అయినప్పటికీ మహేశ్వర రెడ్డికి తగిన గుర్తింపు లభించలేదని జగ్గారెడ్డి విమర్శించారు. గుర్తింపు కోసమే ఉత్తమ్‌పై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఆయన చేసే ఆరోపణలకు సంబంధించి ఆధారాలు ఉంటే మీడియా ముందు పెట్టాలని సవాల్ విసిరారు. లేదంటే సైలెంట్‌గా ఉండాలని కోరారు. ధాన్యం కొనుగోలు విషయంలో తెలంగాణ ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుందని స్పష్టం చేశారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967